06-05Pg1exHMNWJQE:Layout 1 5/6/23 11:51 PM Page 1

JEE MAIN - 2023
ఆలిండియా టాప్ ర్యాంకులతో జెఈఈ చరిత్రను తిరగరాసిన నారాయణ
ఓపెన్ కేటగిరీలో టాప్ 10 లోపు 3 ర్యాంకులు నారాయణవే
2 5 6
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

JEE MAIN - 2023
వివిధ కేటగిరీలలో 5 ఫస్ట్ ర్యాంకులు నారాయణవే
1 1 1 1 1
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 95, పేజీలు : 10+6 వెల : 6.50

44 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE

# నారాయణ
విద్యాసంస్థలు - ఇండియా

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో

## ఆలిండియా టాప్ 10లో 3 ర్యాంకులతో, ఆలిండియా టాప్ 100లోపు 25 ర్యాంకులతో ప్రత్యర్థుల రికార్డులను బ్రేక్ చేసిన నారాయణ

1st Rank — P LOHIT ADHITYA SAI, HT No. 230310112476
1st Rank — SAI DURGA REDDYNANDIPATI, HT No. 230310273976
1st Rank — DHEERAVATH THANUJ, HT No. 230310378987
1st Rank — DESHANK PRATAP SINGH, HT No. 230310167803
1st Rank — MD SAHIL AKHTAR, HT No. 230310765433



| Rank | Name | HT No. |
|---|---|---|
| 2 | LOHIT ADITYA SAIP | 230310112476 |
| 2 | BAGADI SHASHANK | 230310333539 |
| 3 | SUJAY A | 230310210373 |
| 3 | BAGADI SHASHANK | 230310333539 |
| 5 | N.K.VISHWAAJITH | 230310366546 |
| 5 | KAUSHAL VIJAYVERGIYA | 230310233253 |
| 6 | SAI DURGA REDDY N | 230310273976 |
| 6 | MANYAK SONI | 230310210909 |
| 7 | RAJAT DAS | 230310126416 |
| 7 | SURAJ GURUNATH K | 230310296132 |
| 8 | S VENKATA ADITYA | 230310655506 |
| 9 | BAVURUPUDI RITWIK | 230310276153 |

## JEEలో నారాయణే అసలైన లీడర్ అనటానికి కొన్ని కారణాలు

All India Open Category

3 Top Ranks in Below 10

25 Top Ranks in Below 100

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో
తెలుగు రాష్ట్రాల్లో
టాప్ 6 ర్యాంకుల్లో 3 ర్యాంకులు వస్తే
2 నారాయణవే
66% నారాయణ ర్యాంకులే
ప్రత్యర్థులెవ్వరికీ ఇది లేదు

Narayana School Student
ALL INDIA 1st MARK FROM TELUGU STATES
1st Mark
300/300 Marks
P LOHIT ADHITYA SAI
APPL NO. 230310112476

JEE-MAIN 2023 లో
అన్ని కేటగిరీలలో
5 ఆలిండియా 1st ర్యాంకులు
నారాయణకు మాత్రమే స్వంతం
ఏ ఇతర విద్యాసంస్థ తెలుగు రాష్ట్రాల్లో ఇన్ని 1st ర్యాంకులు సాధించలేదు.
ప్రతి కేటగిరి విద్యార్థి మీద నారాయణ విద్యాసంస్థలు చూపించే వ్యక్తిగత శ్రద్ధకి ఇదే నిదర్శనం.

## ALL INDIA OPEN CATEGORY RANKS IN JEE-MAIN 2023

2nd Rank — P LOHIT ADHITYA SAI, HT No. 230310112476
5th Rank — KAUSHAL VIJAYVERGIYA, HT No. 230310233253 (N-PREP)
6th Rank — N SAI DURGA REDDY, HT No. 230310273976

| Rank | Name | APPL NO |
|---|---|---|
| 12 | DESHANK PRATAP SINGH | 230310167803 |
| 14 | SUJAY A | 230310210373 |
| 25 | M.L.N.MADHAV BHARDWAJ | 230310256940 |
| 26 | SOHAM DAS | 230310332864 |
| 30 | N.K.VISHWAAJITH | 230310366546 |
| 34 | MANYAK SONI | 230310210909 |
| 38 | ASTEEK NARAYAN | 230310176703 |
| 40 | C MIKHIL | 230310088534 |
| 45 | RIDAM JAIN | 230310159797 |
| 55 | S VENKATA ADITYA | 230310655506 |
| 57 | KUKKALA AASHRITHA REDDY | 230310281018 |
| 65 | BALAAJI REDDY NAGIREDDY | 230310107985 |
| 66 | BAVURUPUDI RITWIK | 230310276153 |
| 67 | V HEMANTH REDDY | 230310125263 |
| 69 | SWAYAM SARTHAK | 230310173186 |
| 71 | M VENKATA PRANAY | 230310180903 |
| 72 | V VENKATA SAI SURYA PRAKASH | 230310280808 |
| 73 | DOMA GOWTHAM REDDY | 230310088658 |
| 80 | B.SOMANATH VASANTH | 230310278801 |
| 82 | KARTIK GOYAL | 230310053030 |
| 85 | ACHINTYA MATHUR | 230310138499 |
| 100 | SUMEDHSS | 230310488287 |

అన్ని కేటగిరీలలో
ఆలిండియా టాప్ 10 లో 17 ర్యాంకులు
నారాయణకు మాత్రమే స్వంతం
ఏ ఇతర విద్యాసంస్థకి ఇన్ని ర్యాంకులు లేవు

Below 100
All Category Ranks
112

Below 1000
Open Category Ranks
158

Below 1000
All Category Ranks
675

మొత్తం దేశంలో
300/300 మార్కులు
సాధించిన 4 గురు విద్యార్థుల్లో
1 విద్యార్థి నారాయణ తెలుగు రాష్ట్రాల విద్యార్థే
25% ఫలితాలు నారాయణవే

druaya

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

06-05Pg2exHMNWJQE:Layout 1 5/6/23 11:56 PM Page 1




# NARAYANA BELOW 100 ALL CATEGORY RANKS




## ప్రత్యర్థులెవ్వరు సాధించలేని నారాయణ ఫలితాల వృద్ధిశాతం

**10 BELOW ALL CAT.**
2022: 10 → 2023: 17
70% Growth

**100 BELOW OPEN CAT.**
2022: 16 → 2023: 25
56% Growth

**100 BELOW ALL CAT.**
2022: 93 → 2023: 112
20% Growth

**1000 BELOW OPEN CAT.**
2022: 113 → 2023: 158
40% Growth

**1000 BELOW ALL CAT.**
2022: 579 → 2023: 675
17% Growth

**TOTAL QUALIFIED NARAYANA STUDENTS FOR JEE ADV. 2023**
**19129**

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

SRAMAYEVA JAYATHE

# నారాయణ విద్యాసంస్థలు - ఇండియా

06-05Pg3exHMNWJQE:Layout 1 5/6/23 12:38 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 95, పేజీలు : 10+6 వెల : 6.50


రెజ్లర్ల డిమాండ్ల పరిష్కారానికి హామీ

13లో

గర్భస్థ శిశువుకు మెదడులో అరుదైన శస్త్ర చికిత్స



ఎర్ర గంగిరెడ్డి

## వివేకా హత్యకేసు సిబిఐ కోర్టులో లొంగిపోయిన ఎర్ర గంగిరెడ్డి

**పులివెందుల, మే 5, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఏ1 నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి అలియాస్ తుమ్మల గంగిరెడ్డి శుక్రవారం హైదరాబాదులోని సీబీఐ కోర్టులో లొంగిపోయారు. ఏప్రిల్ 30వ తేదీన తెలంగాణ హైకోర్టు ఎర్రగంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు సీబీఐ కోర్టులో మే 5లోగా లొంగిపోవాలని, లేనిపక్షంలో సీబీఐ అధికారులు ఎర్రగంగిరెడ్డిని అరెస్టు చేసుకోవచ్చని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఎర్రగంగిరెడ్డి సీబీఐ కోర్టులో లొంగిపోయారు. వివేకా హత్యకేసులో ప్రధాన నిందితుడిగా, హత్యకు ప్లాన్ రూపకల్పనలో ఎర్ర గంగిరెడ్డి ప్రధానపాత్ర ఉన్నట్లు సీబీఐ అధికారులు గుర్తించారు. ఎర్ర గంగిరెడ్డి ఆదేశాల మేరకే దస్తగిరి, ఉమాశంకర్‌రెడ్డి, సునీల్‌కుమార్ యాదవ్‌లు హత్యచేశారని, ఈ హత్యవెనుక వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలు ఉన్నారని, వారి ఆదేశాలతోనే ఎర్రగంగిరెడ్డి ఈ ముగ్గురితో కలిసి హత్యకు పాల్పడినట్లు దస్తగిరి పలు మార్లు తన వాంగ్మూలంలో తెలిపారు. సీబీఐ అధికారులు కూడా ఎర్రగంగిరెడ్డికి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని తెలంగాణ ≫4



## అమరావతి పరిధిలో ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

### మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న రైతుల పిటిషన్ కొట్టివేత

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పేదల ఇళ్లస్థలాల పట్టాల పంపిణీకి ఏపీ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆర్-5 జోన్‌పై రైతుల పిటిషన్ ఏపీ హైకోర్టు తిరస్కరించింది. ఇళ్ళ స్థలాల పంపిణీ కోర్టు తీర్పుకు లోబడి ఉండాలన్నారు. రాష్ట్రంలో సీర్డీఏ పరిధిలోని ఏ ప్రాంతానికి చెందిన పేదలకైనా రాజధాని అమరావతిలో 1134 ఎకరాల్లో ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించింది. గుంటూరు(550,65 ఎకరాలు), ఎన్టీఆం (583.93)జిల్లా కలెక్టర్లకు భూబదలాయింపు నిమిత్తం సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతిని ఇస్తూ పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఈ ఏడాది మార్చి31 జీవో 45 జారీ చేసారు. ఆ జీవోను సవాలు చేస్తూ రాజధాని ప్రాంత రైతులు యు. శివయ్య, కె.రాజేశ్, బెజవాడ రమేశ్‌బాబు, ఆలూరి రాజేశ్ కుర్రా బ్రహ్మ, కట్టా రాజేంద్రనాథ్ హైకోర్టులో వేర్వేరుగా హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేసారు. ఆయా పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానం ఈ అంశంపై హైకోర్టు వాదన ప్రతివాదనలు విన్నది, విచారణ ముగించినట్లు ప్రకటించింది. తీర్పును రిజర్వ్ చేసినట్లు వెల్లడించింది. ఈ పిటిషన్ వ్యవహారంపై మధ్యంతరం ఉత్తర్వులు ఇవ్వాలన్న రైతులవాదనలను హైకోర్టు త్రోసిపుచ్చింది. దీనిపై సుప్రీంకోర్టు రైతులకీలక వ్యాఖ్యలు చేసింది. ≫4

# సంపూర్ణ అక్షరాస్యత కోసం.. 100% పట్టభద్రులు కావాలి

### వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బు జమ

### గత ఆరునెలల్లో 16,668 మందికి ఈరెండు పథకాలతో లబ్ధి: సీఎం జగన్



శుక్రవారం విజయవాడలో వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా ఖాతాలకు సంబంధించి భారీ నకలు చెక్కును ఆవిష్కరిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** చదువులను మరింతగా ప్రోత్సహించే దిశలోనే వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమాలను నిర్మాణాత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. కేవలం వందకు వందశాతం సాక్షరతే అనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచించడంలేదన్నారు. నూటికి నూరుశాతం పట్టభద్రులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అప్పుడే సంపూర్ణ అక్షరాశ్యతను సాధిస్తామన్నారు. కల్యాణమస్తు, షాదీతోఫా కార్యక్రమం ద్వారా లబ్దిలభించాలంటే వధువు, వరులు ఇద్దరు కచ్చితం 10వ తరగతిలో కనీస ఉత్తీర్ణతను సాధించాలన్నారు. బాల్య వివాహాలను నివారించడం, పిల్లలు చదువులను ప్రోత్సహించడం, పేద కుటుంబాలకు చెందిన చెల్లెమ్మల పెళ్ళిళ్ళకు అరడగా నిలుస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో ప్రతి చెల్లెమ్మ, ప్రతి తమ్ముడిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. శుక్రవారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి 2023 జనవరి- మార్చి త్రైమాసికం(మూడు నెలల్లో)లో వివాహం చేసుకున్న అర్హులైన 12,131 మంది లబ్దిదారులకు వైఎస్సార్ కల్యాణ మస్తు, వైఎస్సార్ షాదీతోఫా కింద రూ.87.32కోట్లు ఆర్థిక సాయాన్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని కంప్యూటర్ బటన్‌నొక్కి సీఎం జగన్ ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన భారీ మొత్తానికి సంబంధించిన నకలు చెక్కును సీఎం జగన్ ఆవిష్కరించారు. నేడు సీఎం జగన్ లబ్ధిదారులకు అందించిన సాయంతో కలిపి గడిచిన ఆరు నెలల వ్యవధిలో 'వైఎస్సార్ కల్యాణ మస్తు', 'వైఎస్సార్ షాదీతోఫా' కార్యక్రమం కింద 16, 668మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.125.50 కోట్లు జమ చేసినట్లు ఈ సందర్భంగా వివిధ జిల్లా కలెక్టరేట్‌లు, కన్వెన్షన్ సెంటర్‌ల్లో ఉన్న మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు. జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖ జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో నిర్వ హించిన వర్చువల్ సమావేశంలోసీఎం జగన్ తెలిపారు. పేద తల్లిదండ్రులకు తమ పిల్లలను చది వించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించే సామాజిక బాధ్యతను నిర్వహించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టీ. బీసీ, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు వైఎస్సార్ కల్యాణమస్తు కార్యక్రమంద్వారాను మైనార్టీ యువతులకు వైఎస్సార్ షాదీతోఫాను అందిస్తున్నామన్నారు. ≫4

## ఇక ఆర్టీసీలో బ్రేక్ జర్నీకి అవకాశం, మల్టీ టికెటింగ్ సదుపాయం కూడా..

4లో

ఏ బస్సు మారినా

ఏకకాలంలో రిజర్వేషన్

మొదటి దశలో 137 పట్టణాలలో అమలు

## దక్షిణ మధ్య రైల్వేలో 1,017 రూట్ కిలోమీటర్ల విద్యుదీకరణ

రికార్డు నెలకొల్పిన ద.మ.రైల్వే

# ఆరోగ్య సేవలు భేష్



శుక్రవారం అనంతపురంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

### ప్రజావైద్యంపై రాష్ట్రప్రజలకు పెరిగిన నమ్మకం

### ఇంకా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నాం

### నాడు- నేడు వైద్యం పథకానికి రూ.3,830 కోట్లు వ్యయం: రాష్ట్ర ఆరోగ్యమంత్రి విడదల రజిని

**అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ప్రజల్లో ప్రజా వైద్యంపై నమ్మకం గొప్పగా వుందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ మరియు వైద్య విద్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఎలాంటి వైద్యసేవలు అందుతున్నాయి, లంచాలు ఎవరైనా అడుగుతున్నారా, మందులు ఉచితంగా ఇస్తున్నారా, టెస్టులు బయట చేయించుకోవాలని సూచిస్తున్నారా అని ప్రభుత్వం తరుపున తామే ప్రశ్నలు అడుతున్నప్పుడు మెజార్టీ ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య మంత్రి విడదల రజిని శుక్రవారం అనంతపురం జిల్లాలో పర్యటించారు. మొదట ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ప్రజాప్రతినిధులను కలిసి నేరుగా సర్వజన ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించారు. ఆసు పత్రిలో పిల్లల విభాగం, గర్భిణీల విభాగంలో రోగులను ఆత్మీయంగా పలుకరిస్తూ వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఎంఒటి ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించారు. అటు నుండి సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజావైద్యం మెరుగు పరిచేందుకు ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిందన్నారు. గ్రామాల్లో వైద్యులు ఇం టింటికి వెళ్లి రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ చేపట్టే ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. 49 వేల మంది పైచిలుకు మంది వైద్యసిబ్బంది నియామకాలు చేపట్టడంపై ఇతర రాష్ట్రాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ప్రజావైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం జీరో వేకెన్సీ విధానాన్ని అవలంభిస్తోందన్నారు. 3820 కోట్ల ఖర్చుతో చేపట్టిన నాడు-నేడు వైద్యం పనులతో మౌళిక వసతులు ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించామన్నారు. వాటిలో ఐదు కాలేజీల్లో వచ్చే విద్యాసంవత్సరం ≫4

# పది రోజుల్లో టీచర్ల బదలీ ప్రక్రియ

### విద్యామంత్రి బొత్స



**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పది రోజుల్లో ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియ ప్రారంభిస్తామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలతో శుక్రవారం మంత్రి బొత్స సత్యనారాయణ సమావేశం అయ్యారు. కొత్త విద్యా సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చించారు. బదిలీలు, పదోన్నతులపై ప్రభుత్వ ఆలోచనను ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు వివరించామని తెలిపారు. ప్రభుత్వ ప్ర తి పాదనలు ఉపాధ్యాయ సంఘాలు ఆమోదించాయని బొత్స సత్యనారాయణ వెల్లడించారు. యాప్ వల్ల సమయం వృథా అవుతోందని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయన్నారు. దీని ద్వారా పని ఒత్తిడి తగ్గిస్తామని బొత్స తెలిపారు. టీచర్లను బోధనపైనే దృష్టి పెట్టాలని సూచించినట్లు చెప్పారు. డిజిటలైజేషన్ చేసేలా అన్ని జిల్లాల్లో బైజూస్ కంటెంట్ పెడుతున్నామని తెలిపారు. అందుకు కావాల్సిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలు మొదలైన 3 రోజుల్లోనే విద్యా కానుక అందిస్తామన్నారు. విద్యా కానుకను ఒకే కిట్‌గా చేసి స్కూల్ పాయింట్లకు పంపించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. పిల్లలకు మెరుగైన విద్య అందించడం కోసం ప్రభుత్వ కొత్త విధానాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ ఏడాది కేవలం 18రోజుల్లోనే పదో తరగతి ఫలితాలు విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ఎలాంటి లీకేజీ లేకుండాపారదర్శకంగా ఫలితాలు విడుదలచేయబోతున్నమన్నారు. ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు బదిలీలకు సంబంధించి పాత సర్వీసులనే పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి ≫4



## మంటల్లో మణిపూర్

### తీవ్ర రూపం దాల్చిన హింస

### బిజెపి ఎమ్మెల్యేపై మూకదాడి

### పలు ప్రాంతాల్లో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు

**ఇంఫాల్, మే 5:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఉంగ్జాగిన్‌వాల్టేపై ఆ రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో నిరసనకారులు దాడికి పాల్పడ్డారు. దాడిలో తీవ్రంగా గాయపడిన వాల్టేను ఇంఫాల్‌లోని రీజినల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌మెడికల్ సైన్సెస్(రిమ్స్)లో చేర్పించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గురువారం సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌తో మాట్లాడి ఇంటికి తిరిగి వెళ్తుండగా ఆయనపై ఓ మూకదాడికి పాల్పడింది. దాడిలో ఆయన డ్రైవర్ కూడా గాయపడ్డారు. ఆయన వ్యక్తిగత కార్యదర్శి దాడి నుంచి తప్పించుకున్నారు. బిజెపి గతప్రభుత్వంలో వాల్టే గిరిజన వ్యవహారాలశాఖ మంత్రిగా పని చేశారు. వాల్టే గిరిజన కుకీ తెగకు చెందినవారు. ఎస్‌టి హోదా కోసం డిమాండ్ చేస్తున్న మైతై వర్గానికి వ్యతిరేకంగా మణిపూర్‌లోని గిరిజన సంఘాలు బుధవారం నుంచి ఆందోళనలు చేపట్టాయి. పర్వత ప్రాంతంలోని 10 జిల్లాల్లో గిరిజన సంఘాలు ఆందోళనకు దిగాయి. దాంతో, మైతై వర్గానికీ, గిరిజనులకూ మధ్య పలు చోట్ల ఘర్షణలు తలెత్తాయి. ప్రార్థనా స్థలాలు, వాహనాలు, దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఘర్షణలను కట్టడి చేయడం కోసం సైనిక బలగాలను రంగంలోకి దించారు. పలుచోట్ల కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేశారు. ఆ రాష్ట్ర జనాభాలో మైతై వర్గానికి చెందినవారు 53 శాతం వరకూ ఉండగా, ఇప్పటికే ఎస్‌టి హోదా పొందిన వర్గాలు 40 శాతం వరకూ ఉన్నారు. దాంతో, మణిపూర్ సమాజం నిట్టనిలువునా చీలిపోయిన పరిస్థితి. ఈ హింసాత్మక ఘర్షణల్లో ఇప్పటికే పలువురుమరణించినట్లు తెలుస్తోంది. అయితే, మరణాల సంఖ్య ఎంత అనేది ≫4



చేతికొచ్చిన పంటతో మిర్చి రైతు

## గుంటూరు మిర్చిని ముంచిన అకాల వర్షం

### ధరలేక దిక్కుతోచని స్థితిలో రైతులు

### ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోలు

**కె.సురేష్‌బాబు/ గుంటూరు**

రాష్ట్రంలో పలు చోట్ల అకాల వర్షాలతో వాణిజ్య పంట రైతులు లబోదిబోమంటున్నారు. విస్తారంగా వర్షాలు కురవటంతో వాణిజ్యపంటల్లో ముఖ్యమైన ≫4

# రాపాకకు ఇసి తాఖీదు

### దొంగ ఓట్ల వ్యవహారంలో విచారణకు ఆదేశాలు

### వెంకటపతి రాజా ఫిర్యాదుపై స్పందించిన ఎన్నికల కమిషన్



**కోనసీమ బ్యూరో, మే 5, ప్రభాతవార్త:** రాజోలు శాసనసభ్యుడు రాపాక వరప్రసాదరావుకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఝలక్ ఇచ్చింది. గడిచిన మార్చి 24న సఃనేటిపల్లి మండలం అంతర్వేదిలో 2019 సార్వత్రిక ఎన్నికలలో తన గెలుపుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తలలోకి ఎక్కారు. అంతేకాకుండా ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో టిడిపికి ఓటు వేస్తే తనకి 10కోట్లు ఇస్తామని టిడిపి నుండిభారీ ఆఫర్ వచ్చిందని అయితే తాను తిరస్కరించానని గొప్పలకు ఒక ప్రముఖ నాయకుని మెప్పు కోసం ఉత్తమ కుమార ప్రగల్భాలు పలికారు. తనరాజకీయ ప్రస్థానం గ్రామసర్పంచ్‌గా తన సొంత గ్రామం చింతలమోరిలో ప్రారంభమైయిందని, అక్కడి నుండి ప్రతి ఎలక్షన్‌లో వేరే ప్రాంతం నుండి తనకు అనుకూలంగా ఉండే కొంతమంది వ్యక్తులు వచ్చితనకు ఓట్లేసే వారని చెప్పుకొచ్చారు. చింతలమోరిలో తన నివాసానికి సమీపంలో ఉండే పోలింగ్‌బూత్‌లో ఇతరపార్టీల అభ్యర్థులు ఎవరూ పోలింగ్ కేంద్రాల్లో ఉండరని ఒకవేళ ఉన్నా కూడా దొంగ ఓట్ల కోసం ఎవరు అభ్యంతరాలు పెట్టేవారు కాదని, ఆ ఓట్లే తనకు గెలుపునకు కారణం అయ్యేవని అన్నారు. 2019 ఎన్నికల్లో కూడా తన అనుచరులు ఇదేవిధంగా పాల్పడటంతో గెలిచినట్లు పేర్కొనడంతో ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై పలు ప్రసారమాధ్యమాలు విపరీతంగా చర్చలు నిర్వహించడం, వివాదాస్పద వ్యాఖ్యలు వ్యవహారం రోజుకో మలుపు తిరిగింది. దీంతో రాపాక అప్పట్లో కొన్నాళ్లు అజ్ఞాతంలో ఉన్నారు కూడా. మరోపక్క టిడిపి, జనసేన పార్టీలు రాపాక వరప్రసాదరావు శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం సఖినేటిపల్లి మండలం కేసవదాసు పాలెంకు చెందిన జనసైనికుడు యెనుమల వెంకటపతి రాజా ఈ మెయిల్ ద్వారా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనాకు అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు.

**రాపాక ఎన్నికపై విచారణ చేయండి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ శాసనసభ్యుడు రాపాక వరప్రసాద్ ఎన్నికపై విచారణ జరిపి నివేదిక పంపాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ ≫4

06-05Pg7exHMNWJQE:Layout 1 5/6/23 12:40 AM Page 1





శుక్రవారం మాజీ రాష్ట్రపతి జ్ఞాని జేల్ సింగ్ జయంతి సందర్భంగా ఒడిశాలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# ముంచిన అకాల వర్షం

మిర్చి సాగు రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. అకాల వర్షాలు ప్రధానంగా మిర్చి రైతులకు శరాఘాతంగా సంభవించాయి. నిండైన సాగుతో మిర్చిఅధికంగా పండినప్పటికీ చేతికొచ్చే సయయంలో విస్తారంగా వర్షాలు కురవటంతో సంబంధిత రైతులు ఒకింత నష్టపోయారు.బాగా ఎదిగిన మిర్చి తాలుకాయగా మారటంతో మార్కెట్ రేటు తీవ్రంగా క్షీణించింది..పంట కొనేందుకు వ్యాపారులు ఒకింత ముందుకురాని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా మిర్చిరైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, ఆరగాలం కష్టించి పండించిన మిర్చి అకాల వర్షాలకు పూర్తిగా తడిసిసోయింది. మిర్చికు సంబంధించి రాష్ట్రంలో పేరొన్నికగల గుంటూరు జిల్లాలో మిర్చి రైతులు ఇపుడు అల్లాడిపోతున్నారు.. మిర్చి కోత పూర్తయి పంటను ఆరబెట్టుకుంటున్న తరుణంలో అకాల వర్షంతో పరిస్థితి తలకిందులైంది. దీంతో జోరు వాన నుంచి చేతికొచ్చిన మిర్చిని సంరక్షించుకునే పనిలో రైతులు నిద్రాహారాలుకు దూరమై పంటను రక్షించుకునేందుకు ఒకింత శ్రమిస్తున్నారు.. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రధానంగా మిర్చిసాగు చేసే రైతులు అన్నింటా నష్టపోయారు.. ఒకవైపు కోసిన పంట వర్షాలకు దెబ్బతినటం, మరోవైపు కోత పూర్తిచేసుకుని కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి వర్షం పాలు కావటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.పండినపంట కోత పూర్తయ్యాక ఆరబెట్టిన మిర్చికి పట్టాలు కప్పినప్పటికీ చాలా మిర్చి బస్తాలు పూర్తిగా వర్షం కారణంగా తడిసిపోయాయి.. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి వర్షం పాలైంది.. దీంతో మిర్చిలో తేమశాతం ఎక్కువగా ఉండటంతో ఇపుడుఆరబెడుతున్నారు.. ఇదిలా ఉండగా గత అయిదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో పండిన మిర్చి ఆరబెట్టే దశలో ఉండికూడ బూజుపట్టింది.. పలు ప్రాంతాల్లో ఆరబెట్టిన మిర్చి కుళ్లిపోయింది.. అధికశాతం ఈఏడాది మిర్చి పంట తాలుకాయలుగా మారిపోయాయి.. కనీసం ఎకారానికి 5 నుంచి 6 క్వింటాళ్ల దాకా తారు కాయలుగా మారిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమిస్తే తమకు దక్కేది తారు కాయలేనా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా మార్కెట్ పరంగా చూస్తే తడిసిన మిర్చికు ధర తగ్గిపోయే ప్రమాదంఉంది.. గతంలో క్వింటా మార్చి రూ.20 వేలు ఉండగా, ఇపుడు పండిన పంట తడిసిపోవటంలో రూ.15 వేలకు దిగజారిపోయింది.. కాగా తాలుకాయలకు సంబంధించి గతంలో రూ.10 వేలు ఉండగా, ఇపుడు సగానికి సగం రూ.5వేలు మాత్రమే ఉంది.. దీనికి ప్రధాన కారణం అకాల వర్షంతో మిర్చి కాయలకు మచ్చ పడటమే అని అంటున్నారు. దీంతో ధర సగానికి పడిపోయిందని రైతులు లబోదిబోమంటున్నారు. అంతేకాదు ఇటీవల కురిసిన అకాల వర్షాలతో ముఖ్యంగా మిర్చి సాగుచేసిన కౌలు రైతులు ఒకింత తీవ్రంగా నష్టపోయారు. ఎకరానికి రూ.20 వేల చొప్పున కౌలుకు తీసుకున్న రైతులు తీవ్ర వర్షంతో పూర్తిగా దెబ్బతిన్నారని తెలుస్తోంది. ఇపుడున్న పరిస్థితుల్లో చేతికొచ్చిన పంటను కాపాడుకోవటం కౌలు రైతులకు శక్తికి మించిన భారంగా మారింది. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మిర్చి పంట సాగు చేసిన రైతులు, కౌలురైతుల ఆశలను ఈఏడాది మే నెలలో కురుస్తున్న వర్షాలు అడియాశలు చేసింది..దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట అయిన మిర్చిని సాగు చేసిన రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వమే తమ పంటను కొనుగోలుచేసి తమను ఆదుకోవాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# 100% పట్టభద్రులు కావాలి

వధూవరుల వివాహమైన 30 రోజుల లోపు తమ దగ్గర్లోని గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.మధ్య దళారుల ప్రమేయం లేకుండా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన వధువు వరులందరికి రూ.1,50,000 వరకు ఆర్థికసాయం అందుతుందన్నారు.వేరిఫికేషన్ పూర్తయిన తరువాత ప్రతి మూడు నెలల పరిధిలో వివాహాలు చేసుకున్న వారికి అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పేద యువతులకు పెళ్లికానుకలను ఇస్తానని చెప్పి మోసగించిందన్నారు.17,709 మంది లబ్ధిదారులకు ఇస్తామన్న మొత్తాలు రూ.68.66 కోట్లు ఇవ్వకుండా ఎగొట్టిందన్నారు.తమ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇస్తామన్న రెట్టింపు మొత్తాన్ని పేద వధూవరుల పెళ్ళికి ఇస్తామని,కార్యచరణను చేపట్టిందన్నారు. ఎస్సీ వర్గాలకు చెందిన వధువుకు పెళ్ళికి రూ.లక్ష, ఎస్సీ వర్గానికి చెందిన వధువు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు,ఎస్టీ వధువు పెళ్ళికి రూ.లక్ష,కులాంతర వివాహం చేసుకునే ఎస్టీ వధువుకు 1.20లక్షలు,బిసి వర్గాలకు చెందిన వధువుకు రూ.50వేలు,బీసీ వర్గానికి చెందిన యువతి కులాంతర వివాహం చేసుకుంటే రూ.75వేలు,మైనార్టీ వర్గాలకు చెందిన యువతి వివాహం చేసుకుంటే రూ.లక్ష,విభిన్న ప్రతివంతుల వర్గాల పరిధిలోని వధువుకు రూ.1.50లక్షలు,భవననిర్మాణ కార్మికవర్గాలకు చెందిన యువతి వివాహానికి రూ.20వేలు అందిస్తామని తెలిపారు.రాష్ట్రంలో విద్యావంతులైన కుటుంబాలు పూర్తిస్థాయిలో వృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఈ రెండు పథకాలు అందించడానికి 10వ తరగతి విద్యార్హతను తప్పని సరి చేసామన్నారు. చిన్నారులు పదో తరగతికి వచ్చే సరికి వారికి 15ఏళ్ళు వస్తాయన్నారు. మన ప్రభుత్వం 1వ తరగతి నుంచిఅమ్మఒడికింద అందిస్తున్న రూ.15000వేల సాయాన్ని ఇంటర్ వరకు వర్తింప చేసిందన్నారు. కల్యాణ మస్తు,షాదీతోఫాలలో వధువు 18ఏళ్ళు,వరునికి 21 ఏళ్ళ వయోపరిమితి ఉండటం, మన ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన ద్వారా ఏటా రూ.20వేలు వరకు ఆర్థికసాయం అందిస్తుండటంతో పాటు ప్రోత్సహకాలు కూడా ఉండటంతో వారు గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తారన్నారు. వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా"లకు సంబంధించిన సలహాలు.సూచనలను, ఫిర్యాదుల 1902టోల్ ఫ్రీ నెంబర్‌కు చేయవచ్చునన్నారు. వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమానికి వచ్చిన ఎంపిక చేసిన మైనార్టీ,ఇతర వర్గాలకు చెందిన లబ్దిదారుల అభిప్రాయాలను సీఎం జగన్ అడిగి తెలుసుకున్నారు.వారికి ఆశీస్సులు అందించారు. సీఎం జగన్ ఈ కార్యక్రమానికి మంత్రులు మేరుగ నాగార్జున గుమ్మనూరు జయరామ్, కెవి ఉషాశ్రీచరణ్, బీసీ వేల్ఫేర్ స్పెషల్ సీఎస్ జి.అనంతరాము, గ్రామ,వార్డు సచివాలయాల స్పెషల్ సీఎస్ అజయ్‌జోన్, మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ ఎఎండీ ఇంతియాజ్, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ కె.విజయ,గ్రామ,వార్డు సచివాలయాల డైరెక్టర్ లక్ష్మీషా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

అక్కడ పేదలకు ఎందుకు భూములు ఇవ్వకూడదని రైతులను ప్రశ్నించింది.హైకోర్టులో కేసు విచారణలో ఉండగా సుప్రీంకోర్టుకు రావడంపై ప్రశ్నించింది.ఈ నేపథ్యంలో రైతులు సుప్రీంకోర్టులో తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.ఈ పరిణామాలనడుమ హైకోర్టు ఆర్-5 జోన్ అంశంపై తీర్పును రిజర్వు చేసింది.నేడు తీర్పును ఇస్తామని తెలిపింది.అన్నట్లుగా హైకోర్టు చీఫ్‌జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తీర్పును వెలువరించారు.ఈ పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ మిశ్రా కొన్ని కీలక వ్యాఖ్యలు చేసారు.రాజధాని ఏ ఒక్కరికో,ఒక వర్గానికో పరిమితం కాదని వ్యాఖ్యానించారు.సీఆర్డీఏకి అప్పగించిన తరువాత రాజధాని భూములు ఆ పరిధిలో ఉంటాయన్నారు.ఇప్పుడు భూములు రైతులవి కావు.వాటి విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయిస్తున్నారు.ఈ భూముల్లో నిర్ణయాలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని నిరోధించలేమన్నారు.నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వవిధుల్లో భాగం అన్నారు.హైకోర్టు రైతుల పిటిషన్‌ను కొట్టివేయడంతో రాజధానిపరిధిలో పేదలకుప్రభుత్వం ఇళ్లస్థలాలు కేటాయించడానికి మార్గం సుగమమం అయ్యింది.

# రాపాకకు ఇసి తాఖీదు

మీనా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల అధికారికి ఈ మెయిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు లోతైన విచారణ జరిపి సమగ్ర నివేదిక పంపాలని మీనా ఆదేశించారు. ఇందుకు సంబంధించి వివరాల ప్రకారం రాజోలు ఎంఎల్ఎ గడిచిన మార్చి 24న అంతర్వేదిలో మాట్లాడుతూ తన ఎన్నికలో గెలుపొందడం కోసం పెద్దఎత్తున ఓట్ల వంచనను ప్రోత్సహించి, కొన్ని ఎన్నికల నేరాలకు పాల్పడినట్లు తానే అంగీకరించిన వీడియోను సఖినేటిపల్లికి చెందిన జనసేన నాయకులు యెనుమల వెంకటపతి రాజా ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ముఖేష్ కుమార్ మీనా స్పందించి, వారం రోజులు లోగా విచారణ చేసి నివేదిక పంపవలసిందిగా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఆదేశాలు జారీ చేశారు.



శుక్రవారం అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో రోగిని పరామర్శిస్తున్న మంత్రి విడదల రజని

# ఆరోగ్య సేవలు భేష్

నుండి అడ్మిషన్లు బోధన తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్నం కాలేజీల్లో అడ్మిషన్లకు అనుమతులు వచ్చాయని, రాజమండ్రి మెడికల్ కాలేజీకి సైతం అనుమతి దక్కుతుందని ఆశాబావం వ్యక్తం చేశారు. జిల్లాలో మెడికల్ కాలేజి విస్తరణ కోసం మంజూరు చేసిన 300కోట్ల విలువైన పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి ప్రత్యేక బడ్జెట్ కావాలి:అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి:** అనంతపురం సర్వజన ఆసుపత్రికి ఇతర జిల్లాల నుండి సైతం ప్రజలు రావడం వల్ల నిత్యం 1800 నుండి 2 వేల మంది ఒపి సేవలు వద్ద వుండే పరిస్థితి వుందని, రద్దీకి అనుగుణంగా సరస్వజన ఆసుపత్రి సామర ్థ్యం 550 పడకలకు, ఎంసిహెచ్ బ్లాక్ సామర ్థ్యం 600పడకలకు, ఎంసిసి సామర్థ్యం 200 పడకలకు పెంచాల్సి వుంది. క్యాజువాలిటీని సైతం 75 పడకలకు పెంచాలని, పడకల ఏర్పాటు చేసుకునేందుకు నూతన గదులు నిరి ్మంచుకోవాల్సి న అవసరం వుంది. మెడికల్ కాలేజీ విస్తరణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. కోవిడ్ సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల కంటే ప్రభుత్వాసుపత్రులపైనే జనాలు ఆధారపడ్డారు. ప్రభుత్వాసుపత్రులకు క్రమం తప్పకుండా రద్దీ పెరుగుతోంది. అందుకు తగ్గట్టు వసతులు పెంచాలి. ప్రభుత్వాసుపత్రిలో రోజు వారి ఖర్చులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

**వైద్యసేవలు మెరుగు పర్చడంలో ప్రభుత్వం నిమగ్నం: జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి:** కోవిడ్ తరువాత వైద్య సేవలు మెరుగుపరిచే కార్యక్రమంలో ప్రభుత ్వం నిమగ్నమైంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టం చేయడం జరిగింది. జిల్లాలోని ఇతర పట్టణాల్లో 30పడకల ఆసుపత్రులను 50 పడకలకు పెంచడం, 50పడకలను 100కు పెంచడం వల్ల రానున్న రోజుల్లో జిల్లా సర్వజన ఆసుపత్రిపై ఒత్తిడి తగ్గుతుందని అంచనా వేస్తున్నాం. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఉచిత, నాణ్యమైన వైద్యసేవలు గ్రామాల్లోనే అందుతున్నాయి. ఈ కార్యక్రమంలో జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపిఎంఎస్‌ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిఎం ఇ సత్యవరప్రసాద్, సూపరింటెండెంట్ రఘునందన్, డిఎంహెచ్ఓ వీరబ్బాయి, ఆర్డీఓ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# మంటల్లో మణిపూర్

ఇంకా వెల్లడి కాలేదు.

## రాష్ట్రపతి పాలనకు కాంగ్రెస్, ఆర్‌జెడి డిమాండ్

మణిపూర్‌లో శాంతి, భద్రతలను కాపాడటంలో అటు రాష్ట్రంలోనూ..ఇటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు విఫలమయ్యాయని కాంగ్రెస్ విమర్శించింది. ప్రధాని మోడీ కర్నాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనే బదులు మణిపూర్‌పై దృష్టి సారించాలని కాంగ్రెస్ సూచించింది.

హింసను అదుపు చేయడంలో విఫలమైనందుకు హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా ష్రినాటే ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

మరోవైపు మణిపూర్ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆర్‌జెడి రాజ్యసభ సభ్యుడు మనోజ్‌ఝూ..రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు లేఖ రాశారు. అక్కడ పరిస్థితి హింసాత్మకంగా మారినందున రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పలు జాతులతో కూడిన మణిపూర్‌లో నెలకొన్న సమస్యలు సంక్లిష్టమైనవని, వలస పాలనా కాలం నుంచే ఆ ప్రాంతంలో జాతుల మధ్య సమస్యలున్నాయని ఆయన లేఖలో గుర్తు చేశారు. తమకు ఎస్‌టి హోదా కల్పించాలన్న మైతై వర్గానికీ, ఇప్పటికే ఎస్‌టి హోదా పొందిన ఇతర వర్గాలకు మధ్య వివాదం ఇప్పటిది కాదని ఆయన లేఖలో పేర్కొన్నారు.

మైతై వర్గానికి ఎస్‌టి హోదా కల్పించే అంశాన్ని.. ఎస్‌టి హోదా పొందిన వర్గాలు గతంలోనే గట్టిగా వ్యతిరేకించాయని ఆయన తెలిపారు.

# బదలీ ప్రక్రియ

చెప్పారు. అవసరమైతే బదలీలకోడ్ తీసుకుని వస్తామన్నారు. పాత జీవోను యథాతథంగా అమలు చేస్తామన్నారు. 1752 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీని చేపడతామన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే భర్తీ ప్రక్రియను మొదలపెడతామన్నారు.

## సిబిఐ కోర్టులో లొంగిపోయిన ఎర్ర గంగిరెడ్డి

హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఇతను బయట ఉంటే సాక్షులను ప్రలోభ పెడుతున్నారని వాదించడంతో తెలంగాణ హైకోర్టు బెయిల్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శుక్రవారం సీబీఐ కోర్టులో లొంగిపోయిన ఎర్రగంగిరెడ్డిని చెంచల్‌గూడ జైలుకు తరలించారు. అంతేకాకుండా ఇతనిని విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ అధికారులు అఫిడవిట్ దాఖలు చేసినట్లు తెలిసింది. ఈ కేసులో ఇప్పటికే ప్రధాన నిందితులుగా ఉన్నవారందరు సీబీఐ అదుపులో ఉన్నట్లు అయింది. మరి కొంతమందిని త్వరలో అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### వారం - వర్జ్యం

6-5-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి

పాడ్యమి రా.09-50; విశాఖ 09-31

వర్జ్యం రా.01-27 ల 03-01

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** శారీరక, మానసిక ఒత్తిడి ఉంటుంది. గృహ సౌఖ్యం.

**వృషభం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ఉత్సాహంగా గడుపుతారు.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**కర్కాటకం:** గృహ సౌఖ్యం. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకోని ధన లాభం.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**కన్య:** గృహ రుణాలు తీరుస్తారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**తుల:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** మొండి బకాయిలు వసూలు. చిరు వ్యాపారులకు ఆర్థిక లాభం.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. అనుకున్న పనులు పూర్తి కాకపోవచ్చు.

**కుంభం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** ఇష్టమైన పనులు పూర్తి. వివాదాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పవార్ రాజీనామా ఉపసంహారణ

**ముంబయి, మే 5:** ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్‌పవార్ తన రాజీనామాను వెనక్కి తీసుకున్నారు. అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆ పార్టీలో జరిగిన అనూహ్య పరిణామాలతో ఆయన తన నిర్ణయాన్ని మార్చుకుంటున్నట్లు స్వయంగా వెల్లడించారు. పార్టీ కార్యకర్తల ప్రేమ, అభిమానం, నమ్మకం తనను కదలించాయని పవార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారి అభీష్టం మేరకే రాజీనామాను ఉపసంహరించుకుంటున్నానన్నారు. పార్టీ కార్యకర్తల సెంటిమెంట్‌ను తాను కాదలనలేనన్నారు.ఎన్నోయేళ్లుగా వాళ్ల తనతో ఉంటున్నారంటూ పవార్ ఒకింత భావోద్వేగంతో మాట్లాడారు. తనరాజీనామా అనంతరం కొన్ని పుకార్లు ప్రచారమయ్యాయని, వాటిలో నిజంలేదని పవార్ అన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు కొందరు బిజెపిలో చేరుతున్నారన్న ప్రచారంలో వాస్తవం లేదని పవార్ అన్నారు.మంగళవారం తన ఆత్మకథ రెండోభాగం పుస్తకం విడుదల సందర్భంగా ఎన్‌సిపి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు శరద్‌పవార్ ప్రకటించారు.ఆయన ప్రకటనపట్ల ఆ పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.

# గణనీయంగా తగ్గిన ఎపి విద్యుత్తు గ్రిడ్ డిమాండ్

## కొత్త రికార్డు నమోదు చేసిన విద్యుత్తు గ్రిడ్

**విజయవాడ,మే5,ప్రభాతవార్త ప్రతినిధి:** అనుహ్యాంగా ఈ వేసవిలో గత కొద్ది రోజులుగా ఏపీ విద్యుత్తు గ్రిడ్ డిమాండ్ తగ్గింది.దీంతో గ్రిడ్ కొత్త రికార్డును నమోదు చేసింది.ఇటీవల కురుస్తున్న వరుస వానల కారణంగా ఈ రికార్డును గ్రిడ్ సాధించినట్లు ఇంధనశాఖాధికారులు చెబుతున్నారు.ఏప్రిల్ నెల14న గ్రిడ్ గరిష్ట డిమాండ్ 12,494 మెగా వాట్లుగా నమోదైంది. గత ఏడాది ఏప్రిల్‌లో12,293 మెగా వాట్ల గరిష్ట డిమాండ్‌న్ దాటింది.ఈ నెల ఆరంభం నుంచి గ్రిడ్ డిమాండ్ 10 నుంచి 12వేల మెగావాట్లు మధ్య ఉంటుంద. విద్యుత్తు డిమాండ్లు సర్దుబాటుకు మార్కెట్లో కొనుగోళ్ళు అధికారులు చర్యలు తీసుకున్నారు,దీంతో పాటు జెన్‌కో,ఇతర ఉత్పత్తి సంస్థల నుంచి గరిష్ట స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తి జరిగ విధంగా చర్యలను అధికారులు తీసుకున్నారు.గత కొద్ది రోజులుగా వానలతో అంచనాలకు భిన్నంగా విద్యుత్తు డిమాండ్ పడిపోయింది.గ్రిడ్ డిమాండ్ 8,500లకు తగ్గింది.గ్రిడ్ కొత్త రికార్డు పమోదు చేసినట్లయింది.మే నెలలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం రివాజు,అందువలన ఈ నెలలో విద్యుత్తుకు తీవ్ర డిమాండ్ ఉంటుంది.అయితే తాజా పరిస్థితి వలన విద్యుత్తు డిమాండ్‌తగ్గడంతో ఉత్పత్తిని తగ్గించాల్సి ఉంది.అధికారులు చెప్పిన సమాచారాన్ని అనుసరించి విద్యుత్తు వినియోగం 188ఎంయూలకు తగ్గింది.డిమాండు అధికంగా ఉన్నప్పుడు గ్రిడ్ ఫ్రీకెన్సీ దెబ్బతినకుండా నిర్వహించడం స్టేట్‌లోడ్ డిస్పాచ్ సెంటర్(ఎస్‌ఎల్‌డీసీ)కు ఇబ్బందికరంగా ఉండేది.పునరుత్పాతక విద్యుత్తుసంస్థలకు ముందుగా షెడ్యూల్ నిర్ణయం జరిగేది.డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు జెన్‌కో థర్మల్, జలవిద్యుత్తు యూనిట్లు నుంచి గరిష్టంగా 107.942 ఎంయూల విద్యుత్తు ఉత్పత్తి చేయాలి.కేంద్ర విద్యుత్తు ఉత్పత్తి సంస్థల నుంచి రోజుకు సుమారు40 ఎంయూల విద్యుతును డిస్కంలు తీసుకున్నాయి. ఇప్పుడు వానలు కారణంగా డిమాండ్ తగ్గడంతో గ్రిడ్‌పై ఒత్తిడి చేసే పరిస్థితి లేదు. దీంతో జెన్‌కో థర్మల్ యూనిట్లునుంచి 10ఎంయూలు,కేంద్ర విద్యుత్తు ఉత్పత్తిసంస్థల నుంచి 25ఎంయూలు తగ్గించాల్సి ఉంటుంది.వాతావరణ మార్పులతో పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి సంస్థల నుంచి 40 ఎంయూలు తగ్గింది.

# ఆర్టీసీలో బ్రేక్ జర్నీకి అవకాశం,మల్టీ టికెటింగ్ సదుపాయం

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్‌ఆర్టీసీ ప్రయాణికుల కోసం పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తోంది.తాజా ప్రయాణికుల కోసం బ్రేక్ జర్నీ అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇందుకు కోసం మల్టీ టిక్కెటింగ్ సదుపాయాన్ని కల్పించింది.విమానాల్లో అందుబాటులో ఉండే ఈ సదుపాయాన్ని ఆర్టీసీ కుడా ప్రయాణకులకు కోసం తీసుకుని వచ్చింది.దీని వలన ఆర్టీసీ ప్రయాణికులకు నేరుగా తమ గమ్యానికి చేరడానికి ఆర్టీ బస్సు సర్వీసు లేనప్పుడు మార్గంలో మరో బస్ స్టేషన్‌లో ఆగి,అక్కడ నుంచి మరో బస్సులో వెళ్ళడానికి వీలు కలుగుతుంది.ప్రయాణీకుడు ప్రారంభం స్థానం నుంచి ఎక్కే బస్సుకు,అక్కడ నుంచి బ్రేక్ అయి తన గమ్యస్థానానికి ఎక్కే బస్సుకు ఏకకాలంలో ఆర్టీసీ రిజర్వేషన్ సదుపాయం కల్పిస్తుంది.తిరుపతి నుంచి భద్రచలానికి వెళ్ళేందుకు నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడే అవకాశాలున్నాయి,ఇక ముందు అలా కాకుండా తిరుపతి నుంచి విజయవాడ, అక్కడ నుంచి భద్రచలానికి ఒకేసారి రిజర్వేషన్ చేసుకోవచ్చు.అదే విధంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి చెన్నయి, బెంగుళూరు వంటి దూరప్రాంతాలకు కుడా బస్ రిజర్వేషన్ చేసుకునే వీలు కల్పించారు.ఇక బ్రేక్ జర్నీ సమయం కనీసం రెండు గంటల నుంచి గరిష్టంగా 22 గంటల వరకు ఉండవచ్చునని ఆర్టీసీ తెలిపింది.దీని వలన ప్రయాణికులకు ఇతరత్రామంచి వెసులుబాటు కలుగుతుందని ఆర్టీసీ అభిప్రాయపడింది.మొదటి దశలో రాష్ట్రంలోని 137 పట్టణాలు,నగరాల నుంచి ఈ మల్టీటికెటింగ్ సదుపాయాన్ని ఆర్టీసీ ప్రవేశపెట్టింది.క్రమంగా ఈ మల్టీ టిక్కెటింగ్ సదుపాయాన్ని ఇతర పట్టణాలకు,నగరాలకు విస్తరిస్తామని ఆర్టీసీ తెలిపింది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:05/05/23

| DAY - SINGAM SERIES Dr No:185 | DAY - KUIL SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.100000/- 987275 | 1st Prize Rs.100000/- 136523 |
| 2nd Prize Rs.7000/- 81262 | 2nd Prize Rs.7000/- 33993 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04655 07299 23719 36848 37834 | 05948 07060 13464 25557 31959 |
| 40406 42294 45670 46601 61507 | 47837 65203 87285 91550 97750 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0324 1486 1514 4098 4509 4513 5302 | 1808 1835 1940 2058 3296 3576 6278 |
| 6599 8241 8750 | 7052 7710 7796 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1407 1897 2408 2930 2961 4965 5660 | 0750 0804 1512 1531 2304 3456 4048 |
| 5934 7713 9003 | 4128 9135 9610 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0149 1707 3456 5352 6638 8532 9526 | 0352 1669 2963 4201 5897 7107 8519 |
| 0166 1729 3773 5383 6706 8655 9554 | 0397 2092 3253 4215 6104 7168 8690 |
| 0660 1751 3925 5513 6738 8725 9555 | 0435 2144 3391 4218 6257 7272 9162 |
| 0726 1894 3964 5643 6752 8758 9637 | 0447 2284 3475 4266 6299 7412 9283 |
| 0804 2014 3983 5832 7099 9099 9653 | 0513 2285 3483 4343 6417 7458 9343 |
| 0808 2031 4385 5884 7300 9116 9658 | 0661 2386 3495 4466 6451 7509 9535 |
| 0899 2101 4408 6023 7341 9122 9778 | 0919 2400 3529 4851 6582 7604 9644 |
| 1095 2359 4414 6033 7665 9155 9940 | 0951 2467 3637 4906 6658 7798 9748 |
| 1186 2509 4439 6194 7939 9325 9967 | 1007 2511 3741 4910 6697 7807 9785 |
| 1345 2584 4788 6258 7984 9359 9989 | 1288 2644 3746 4914 6805 7809 9890 |
| 1470 2615 4887 6301 8107 9370 | 1332 2678 3804 5018 6808 7839 |
| 1512 2884 4983 6363 8228 9406 | 1401 2794 3849 5134 6832 8155 |
| 1518 2972 5255 6364 8256 9465 | 1526 2851 4027 5803 6833 8268 |
| 1566 3330 5274 6397 8328 9489 | 1542 2881 4043 5839 6908 8277 |
| 1650 3377 5306 6524 8510 9519 | 1645 2882 4157 5889 7007 8359 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:05/05/23

| DAY - ROSA SERIES Dr No:185 | DAY - DEAR SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.100000/- 665251 | 1st Prize Rs.100000/- 783949 |
| 2nd Prize Rs.7000/- 58791 | 2nd Prize Rs.7000/- 99545 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19339 25199 39113 40558 44551 | 03437 09677 11564 14986 26066 |
| 54386 54590 57164 59808 61441 | 44904 48186 51571 59829 87200 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0402 0594 2167 2189 2502 2684 4398 | 1408 2267 3351 3477 3922 4897 6830 |
| 7197 9044 9221 | 8485 8696 9265 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0180 0295 0709 1078 1307 1567 2092 | 0212 1439 1466 2848 4003 5850 6032 |
| 2324 6222 7961 | 7748 8540 9427 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0201 1560 2729 4571 5998 7617 8541 | 0367 1596 2780 4358 6040 7958 9081 |
| 0231 1720 3071 4582 6137 7668 8799 | 0415 1603 2788 4518 6254 8029 9392 |
| 0442 1782 3388 4604 6342 7696 8882 | 0543 1748 2837 4567 6602 8162 9441 |
| 0509 1788 3480 4684 6408 7777 9076 | 0761 1752 2916 4739 6685 8403 9589 |
| 0516 1841 3639 4889 6466 7963 9100 | 0769 1827 2962 4772 6789 8481 9614 |
| 0783 1890 3708 5013 6530 8006 9370 | 0916 1961 3045 5078 6861 8529 9680 |
| 0791 1906 3723 5021 6819 8023 9515 | 0931 1990 3106 5104 6900 8539 9704 |
| 1094 1997 3767 5179 6870 8031 9668 | 1044 2070 3180 5164 6913 8603 9847 |
| 1193 2158 3851 5206 6892 8061 9680 | 1083 2138 3388 5292 7118 8678 9906 |
| 1297 2163 4012 5478 7079 8214 9951 | 1102 2159 3640 5393 7223 8701 9940 |
| 1324 2346 4143 5480 7150 8241 | 1144 2168 3828 5403 7324 8770 |
| 1342 2441 4160 5484 7191 8253 | 1162 2384 3834 5634 7407 8784 |
| 1351 2481 4184 5777 7287 8259 | 1178 2557 3907 5839 7620 8840 |
| 1418 2583 4268 5857 7428 8344 | 1270 2655 4031 5984 7865 8888 |
| 1473 2611 4492 5990 7455 8531 | 1310 2773 4127 5986 7868 8964 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:05/05/23

| DAY - THANGAM SERIES Dr No:185 | DAY - VAIRAM SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.100000/- 542964 | 1st Prize Rs.50000/- 257486 |
| 2nd Prize Rs.7000/- 74921 | 2nd Prize Rs.7000/- 92056 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19105 47067 52672 58656 62254 | 10132 18457 26775 30126 36930 |
| 78125 82009 83667 89077 93410 | 42270 46364 76308 88069 89361 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0719 2737 2887 3519 5426 6181 7044 | 0218 0565 1276 1403 2842 3162 6515 |
| 7624 8023 9816 | 8316 8858 9817 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1561 1720 2115 5097 6133 7272 7929 | 1015 3417 3530 5721 6205 6233 7023 |
| 8434 8968 9364 | 9540 9628 9905 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0148 1477 3634 5366 6314 7642 8879 | 0008 1622 2931 4303 6190 7590 8934 |
| 0158 1594 3682 5406 6430 7660 9058 | 0016 1717 3071 4304 6417 7707 8990 |
| 0262 1655 3829 5611 6551 7718 9098 | 0055 1787 3083 4341 6456 7931 9095 |
| 0317 1965 4082 5612 6701 7840 9304 | 0131 1790 3121 4578 6762 7991 9124 |
| 0597 2053 4213 5629 6742 7883 9362 | 0447 1804 3270 4698 6782 8041 9390 |
| 0656 2082 4344 5802 6761 7971 9438 | 0619 2160 3271 4785 6845 8210 9481 |
| 0744 2246 4407 5816 6812 8010 9525 | 0788 2177 3326 4822 6925 8393 9732 |
| 0785 2593 4498 5820 6863 8028 9858 | 0867 2253 3562 4837 6951 8435 9789 |
| 0887 2690 4512 5887 7095 8152 9910 | 0885 2295 3727 4875 7118 8444 9947 |
| 0899 2879 5065 5913 7266 8420 9984 | 1050 2332 3784 5340 7256 8456 9994 |
| 0906 3273 5073 6050 7317 8604 | 1096 2514 3844 5373 7306 8502 |
| 1281 3328 5153 6053 7330 8639 | 1101 2561 3858 5406 7446 8643 |
| 1338 3392 5167 6070 7483 8644 | 1215 2567 3968 5614 7502 8663 |
| 1344 3489 5183 6088 7555 8684 | 1232 2744 4082 5898 7505 8835 |
| 1457 3516 5313 6135 7568 8822 | 1553 2748 4286 6063 7522 8856 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:05/05/23

| DAY - NALLANERAM SERIES Dr No:185 | DAY - MANI SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.50000/- 815831 | 1st Prize Rs.50000/- 591985 |
| 2nd Prize Rs.7000/- 60063 | 2nd Prize Rs.7000/- 27283 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08875 34699 39019 41259 42284 | 02808 05192 15715 18903 22242 |
| 56071 71569 80544 85483 88429 | 22344 24994 62339 73973 92337 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1009 1537 1806 3544 4217 6684 6864 | 2463 2873 5015 5549 7785 7895 8174 |
| 8690 8820 9367 | 8293 8757 9556 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0137 0190 1768 3597 5176 5182 5508 | 0351 1658 2624 3628 5808 6175 6909 |
| 5551 6041 7633 | 7275 8510 9911 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0083 1063 2838 4493 5961 7321 8683 | 0426 1257 2957 4626 5541 7081 9463 |
| 0129 1156 3008 4558 5994 7347 8892 | 0495 1339 3105 4627 5610 7137 9491 |
| 0296 1234 3175 4591 6018 7551 9123 | 0520 1568 3132 4635 5683 7217 9617 |
| 0309 1256 3224 4931 6040 7639 9252 | 0910 1598 3166 4654 5730 7314 9673 |
| 0339 1367 3301 5067 6073 7679 9517 | 0919 1609 3362 4845 5822 7400 9683 |
| 0397 1407 3354 5165 6139 7724 9621 | 0981 1674 3671 4890 5907 7643 9694 |
| 0455 1450 3407 5178 6174 7829 9639 | 1055 1859 3748 4936 5954 7872 9714 |
| 0493 1469 3439 5304 6253 7952 9723 | 1093 1912 3832 5058 6268 8187 9718 |
| 0530 1555 3540 5323 6470 7968 9892 | 1104 2020 4029 5068 6330 8247 9761 |
| 0533 1698 3643 5615 6602 8005 9997 | 1123 2220 4082 5094 6404 8399 9893 |
| 0620 1797 3713 5627 6737 8033 | 1174 2286 4090 5141 6406 8732 |
| 0668 1906 3995 5725 6865 8149 | 1205 2376 4164 5325 6409 8847 |
| 0698 2018 4006 5750 6959 8258 | 1206 2442 4381 5337 6710 9345 |
| 0706 2037 4134 5816 7001 8414 | 1242 2450 4573 5379 6827 9425 |
| 0772 2234 4354 5889 7302 8614 | 1248 2815 4598 5499 6953 9426 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:05/05/23

| DAY - KUMARAN SERIES Dr No:185 | DAY - VISHNU SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.50000/- 934642 | 1st Prize Rs.50000/- 853692 |
| 2nd Prize Rs.7000/- 55124 | 2nd Prize Rs.7000/- 73332 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18286 36537 51459 51626 69410 | 02085 12732 35804 37861 66079 |
| 77046 79072 93057 96692 99455 | 86488 88662 90315 91904 99277 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0973 1532 2656 5898 6042 6768 8585 | 1068 1460 1732 5080 5802 8205 8736 |
| 8913 9242 9584 | 9063 9438 9641 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0073 5138 5876 6200 7059 8462 8494 | 0041 0918 1402 1484 2503 3986 4029 |
| 8509 9295 9703 | 7528 7607 9563 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0035 1315 2673 4098 6143 7813 9183 | 0025 1370 2961 5003 5919 7948 9069 |
| 0312 1406 2735 4154 6152 7916 9219 | 0101 1377 3118 5098 5941 8073 9107 |
| 0420 1470 2838 4290 6384 8080 9389 | 0153 1534 3243 5124 6324 8083 9162 |
| 0467 1488 2894 4336 6587 8093 9515 | 0223 1667 3265 5248 6447 8202 9319 |
| 0480 1539 2977 4384 6807 8185 9539 | 0250 1712 3687 5276 6554 8286 9557 |
| 0519 1679 3054 4590 6967 8210 9555 | 0269 1829 3731 5478 6583 8312 9691 |
| 0666 1898 3076 5017 7074 8419 9562 | 0346 2007 3796 5531 6614 8531 9837 |
| 0857 2013 3185 5125 7196 8586 9622 | 0355 2305 3797 5690 6801 8591 9922 |
| 0870 2076 3368 5201 7198 8686 9799 | 0417 2338 3818 5703 7160 8614 9974 |
| 0981 2459 3457 5204 7249 8769 9971 | 0503 2414 3965 5807 7530 8619 9991 |
| 1079 2472 3462 5248 7575 8875 | 0649 2523 4133 5817 7606 8678 |
| 1092 2474 3632 5546 7698 8974 | 0924 2656 4168 5848 7619 8739 |
| 1150 2493 3795 5667 7748 9089 | 1014 2711 4186 5859 7660 8794 |
| 1226 2524 3845 5806 7764 9115 | 1260 2780 4648 5861 7715 8802 |
| 1259 2625 4082 6045 7769 9151 | 1346 2853 4970 5891 7767 8853 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:05/05/23

| SWARNALAXMI SERIES Dr No:185 | DAY - LION SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.50000/- 625345 | 1st Prize Rs.50000/- 357252 |
| 2nd Prize Rs.7000/- 58100 | 2nd Prize Rs.7000/- 68135 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14300 25824 36125 36741 47243 | 13122 13796 35840 46345 46841 |
| 58539 69730 71971 82336 82906 | 57594 68468 79422 81316 92167 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0846 1730 5611 6270 6347 6857 7139 | 2056 2762 2784 4009 4157 4199 6924 |
| 8309 8419 9113 | 7493 9011 9968 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0196 0528 0986 2244 2933 5059 5098 | 0276 0856 1180 2187 3545 6267 7515 |
| 5134 6642 7816 | 7802 8786 9462 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0111 1827 2842 3682 5385 6813 8952 | 0063 1179 2105 3296 5714 7301 9101 |
| 0138 1862 2888 3918 5435 7181 9201 | 0118 1214 2264 3593 5777 7396 9268 |
| 0260 1926 2930 3986 5934 7344 9214 | 0153 1257 2308 3678 6020 7405 9366 |
| 0299 2094 3021 4013 6064 7347 9474 | 0168 1427 2413 3695 6036 7440 9387 |
| 0521 2227 3057 4373 6082 7351 9513 | 0233 1537 2577 3837 6091 7665 9451 |
| 0585 2248 3108 4387 6208 7361 9574 | 0268 1543 2666 4179 6337 7948 9468 |
| 0885 2317 3143 4523 6261 7375 9585 | 0392 1591 2917 4307 6400 7995 9586 |
| 0918 2330 3200 4548 6301 7602 9649 | 0481 1607 2923 4474 6574 8239 9740 |
| 0954 2377 3291 4574 6326 7652 9904 | 0533 1609 2959 4602 6656 8249 9829 |
| 0998 2418 3330 4623 6440 7775 9932 | 0833 1616 3056 4646 6916 8362 9838 |
| 1161 2427 3358 4658 6495 7837 | 0929 1629 3168 4879 6940 8367 |
| 1220 2431 3388 4663 6537 8153 | 0946 1729 3175 5103 7036 8375 |
| 1398 2568 3460 4735 6570 8191 | 1032 1882 3177 5316 7176 8686 |
| 1616 2610 3489 4791 6704 8397 | 1063 2069 3211 5467 7277 8746 |
| 1741 2658 3670 5280 6786 8819 | 1155 2073 3218 5525 7285 9073 |



## సింహాద్రినాథుని సేవలో మేయర్ దంపతులు

### ప్రత్యేక పూజలు చేయించిన అర్చకులు

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

సింహాద్రినాధుని సేవలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ దంపతులు తరించారు. ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనరసింహ స్వామిని శుక్రవారం వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా మేయర్ దంపతులు మిగతా 7లో

అభిమానించే స్థాయి నుంచి ఆరాధించే స్థాయికి ఎదిగిన

## మా దేవుడు సైరా విజయసాయిరెడ్డి

### ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు


7లో

## గోదుమలు దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిన భారత్

### ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

భారత్ ఆమెరికా నుంచి 1964–69 మధ్యకాలంలో పిఎస్–480 పేరుతో గోధుమలు సాయంగా పొందితే ఇప్పుడు ఆ దేశానికి బియం గోధుమలు ఎగుమతి చేస్తున్నామని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. దేశంలో ఆహార భద్రతకు ముప్పు వాటిల్లకుండా చూసేందుకు భారత్ ప్రభుత్వం గత ఏడాదివ గోధుమల ఎగుమతిపై నిషేధం విధించిందని చెప్పారు. ఇంకా, బియ్యం మిగతా 7లో



## విద్యుత్, రోడ్లు, నీటి సదుపాయాల గ్రామాలకు అనుసంధానంతో అభివృద్ధి

### : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు




7లో

## అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

-మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత

-పేరంటాలపాలెం గడప గడపలో మంత్రి గుడివాడ


7లో



## వైఎస్సార్ కళ్యాణమస్తు వైఎస్సార్ షాదీ తోఫా నిధులను విడుదల చేసిన సీఎం జగన్

### జిల్లాలో 383 మందికి రూ. 2.34 కోట్ల లబ్ది


7లో

## పేదలకు వరం.. వైఎస్సార్ కళ్యాణమస్తు... వైఎస్సార్ షాదీ తోఫా

### విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం ఎంతో గొప్ప పథకమని ఇది పేదలకు గొప్ప వరమని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. ఇది ఎంతోమంది సహాయంగా ఉంటుందని ఎవరికైతే ఆదాయం తక్కువగా ఉంటుందో వారందరూ ఈ పథకానికి అర్హులేనని ఆయన అన్నారు. నెలకు 10 నుంచి 12 వేల మధ్య ఆదాయం ఉన్న లబ్ధిదారులు ఈ పథకానికి అర్హులని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు ఎంతో పవిత్రమైన బుద్ధ పూర్ణిమ అని ప్రతీ ఒక్కరూ ఈ పూర్ణిమకు 5ని.లు సమయం కేటాయించి భగవంతుడు బుద్ధుడు చెప్పిన మాటలను గుర్తు చేసుకోవాలని వాటిని ఆచరించాలని ఆయన అన్నారు. ప్రతీ ఒక్కరిలోను భగవంతుడు ఉన్నాడని మానవత్వంతో మనిషి మెలగాలని ఈ జన్మ భగవంతుడు ఇచ్చిన వరమని ఆయన అన్నారు. బుద్ధిజంలో ముఖ్యంగా మానవులు దయ, సహనం, ధర్మం, న్యాయం తదితర గుణాలను పెంచుకోవాలని వాటిని కాపాడడానికి ప్రయత్నం చేయాలని ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని ఆయన అన్నారు. ఈ శుభ సందర్భంగా ప్రతీ ఒక్కరిని బుద్ధ పౌర్ణమి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగుల మధ్య అపార్థాల వలన గత రెండు రోజులుగా సీడ్స్ కంపెనీలో పనికి అంతరాయం





విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

స్పీడ్స్ కంపెనీ యాజమాన్యం, ఇండియా పార్టనర్ దొరైస్వామి ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించి వారి సందేహాలన్నింటిని నివృత్తి చేసి అపార్థాన్ని తొలగించారు. యాజమాన్యం వారి అపార్థాలను తొలగించారు. దీనిలో భాగంగా యాజమాన్యం ఫాక్యక్టరీని మూసివేసే ఆలోచన లేదని తెలిపింది. ఉద్యోగులు షెడ్యూల్ ప్రకారం రేపటి నుంచి పనిని కొనసాగించడానికి అంగీకరించి తమ ఇళ్లకు చేరుకున్నారు.


# తీగ లాగితే డొంక కదిలింది...!

**విశాఖ కిడ్నీ రాకెట్‌లో మరో ఇద్దరి అరెస్ట్ - వెలుగుచూసిన కళ్లు బైర్లు కమ్మే వాస్తవాలు- ఒక్కో కిడ్నీ రూ. 50 లక్షలకు విక్రయం... బాధితులకు చేరేది మాత్రం నాలుగు లక్షలు లోపే**

విశాఖ క్రైం- ప్రభాతవార్త

అమాయక ప్రజలే టార్గెట్‌గా రెచ్చిపోయిన విశాఖ కిడ్నీ రాకెట్ కేసులో తీగ లాగితే డొంక కదిలింది. ఈ కిడ్నీ రాకెట్ వ్యవహారంలో ప్రముఖ వైద్యుల ప్రమేయం ఉండడంతో సమాజం నివ్వెరపోతుంది. ఇంతకీ కళ్లు బైర్లు కమ్మే నిజాలు ఏంటంటే కిడ్నీ రాకెట్ ముఠా ఒక్కో కిడ్నీని రూ.50లక్షలకు విక్రయించి బాధితులకు మాత్రం నాలుగు లక్షలు లోపే ఇచ్చి చేతులు దులుపుకుంటారు. ఇవీ విశాఖ కిడ్నీ రాకెట్ కేసులో సంచలన వాస్తవాలు. ఈ కేసులో ఆసుపత్రి యజమాని పరమేశ్వరరావు సహా మరో ఆరుగురిని గతంలోనే అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.. ఇదిలా ఉండగా ఈ కేసులో మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో పెందుర్తి శ్రీ తిరుమల ఆసుపత్రిలో బాధితుడు వినయ్‌కుమార్‌కు కిడ్నీ తొలగింపు శస్త్ర చికిత్స చేసిన డా.రాజశేఖర్ పెరుమాళ్ల, కిడ్నీ మార్పిడి ప్రక్రియలో కీలకంగా వ్యవహరించిన మధ్యవర్తి వెంకటేష్‌లు ఉన్నారు.

**ఇద్దరు కీలక నిందితులు అరెస్ట్ ... ఎవరంటే...?**



విశాఖపట్నం జిల్లాలో కలకలం రేపిన కిడ్నీ రాకెట్ కేసులో తిరుమల నర్సింగ్ హోమ్ డా.పరమేశ్వరరావు, దళారులు కామరాజు, శ్రీను, శేఖర్, ఎలీనా, కొండమ్మ అనే వ్యక్తులను ఇప్పటికే చేయగా మరో ఇద్దరిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ నిందితుల్లో మొదటి వ్యక్తి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేసిన వైద్యులు డా.రాజశేఖర్ పెరుమాళ్ల, రెండవ వ్యక్తి దళారిగా వ్యవహరించిన వెంకటేశ్వరరావులు ఉన్నారు.

**ఒక్కో కిడ్నీ రూ.50 లక్షలకు విక్రయం...**

విశాఖ కిడ్నీ రాకెట్ కేసులో పోలీసులు ప్రాథమికంగా సేకరించిన వివరాలను తెలుసుకుంటుంటేనే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. బాధితుల నుంచి నాలుగైదు లక్షలకు కిడ్నీలు తీసుకుని... మార్కెట్లో మాత్రం రూ.50 లక్షలకు అమ్ముతున్నట్లు గుర్తించారు. అంతేకాదు... కిడ్నీ బాధితుడు వినయ్‌కుమార్ లాంటి వాళ్లు పదుల సంఖ్యలో ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

**కిడ్నీ రాకెట్‌లో ప్రముఖ డాక్టర్స్ వీళ్లే...**

కిడ్నీ రాకెట్ దందా వెనుక పాత్రధారులు, వారి ప్రొఫైల్‌తో విశాఖ పోలీసులకు దిమ్మ తిరుగుతోంది. మానవ అవయవాలతో గొప్ప గొప్ప డాక్టర్లు చేస్తున్న బిజినెస్ షాకిస్తోంది. ముఖ్యంగా డా.రాజశేఖర్ పెరుమాళ్ల ప్రొఫైల్ చూస్తే మైండ్ బ్లాక్ అవుతుంది. ఈయన... చెన్నైలోని ప్రఖ్యాత చేస్తున్న బిజినెస్ షాకిస్తోంది. ముఖ్యంగా... డా.రాజశేఖర్ పెరుమాళ్ల ప్రొఫైల్ చూస్తే మైండ్ బ్లాక్ అవుతోంది. ఈయన చెన్నైలోని ప్రఖ్యాత కావేరి హాస్పిటల్స్‌కి గ్రూప్ డైరెక్టర్ సీనియర్ కన్సల్టెంట్ కూడా హైదరాబాద్‌లోనూ పలు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్‌గా పని చేస్తున్నారు. విశాఖ ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పట్టా పొందిన రాజశేఖర్, దేశ విదేశాల్లోని వివిధ మెడికల్ యూనివర్సిటీలు, కాలేజీ నుంచి పీజీలు చేశారు. ప్రధానంగా సర్జరీలు, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో విశిష్ట అనుభవం కలిగి.. దేశంలోనే ప్రఖ్యాత వైద్యుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఆయన అపాయింట్‌మెంట్‌కే ఆరు నెలల సమయం పడుతుంటే.. ఎలాంటి డాక్టరో అర్థం చేసుకోవచ్చు. అలాంటి డాక్టర్ కిడ్నీ రాకెట్ ముఠాతో చేతులు కలిపారంటే పోలీసులే కాదు.... సమాజమూ నివ్వెరపోతుంది. అందుకే జీవితంలో చేసిన ఏకైక పొరపాటంటూ పోలీసుల విచారణలో కన్నీళ్లు పెట్టుకోవాల్సి వచ్చింది.




## శ్రీసత్యనారాయణస్వామి వారి దేవస్థానంలో మహా వైశాఖ పౌర్ణమి




7లో

## కళ్యాణ మస్తు షాదీ తోఫా కింద రూ. 1.91 కోట్లు జమ చేసిన సిఎం వైఎస్ జగన్




7లో

# సంప్రదాయంగా రెండో విడత గంధం సమర్పణ

### గంగపుత్రులతో కిటకిటలాడిన సింహాచలం



పెందుర్తి ప్రభాతవార్త

వైశాఖ పున్నమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామి వారికి పంచామృతాభిషేకం, స్నపన తీరుమంజనం శుక్రవారం ఆగమోక్తంగా జరిగింది. ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి వారిని దేవేరులను ఆస్థానమండపంలో అధిష్టింపజేసి విశ్వక్సేన ఆరాధన, పుణ్యహావచనం, పంచామృతాభిషేకాలును అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సంప్రదాయ పారాయణం, విశేష ఆరాధనలు, నివేదనలు, మంగళ నారాజనాలు సమర్పించారు. అంతకుముందు వరహానారసింహుడికి రెండోవిడత గంధం సమర్పణ వేశారు. సుప్రభాత సేవతో వైదికులు స్వామివారిని మేల్కొలిపి పంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి వైదికాధికారలు పూర్తి చేశారు. నాదస్వర మేళతాళాలు, వేదపండితులు మంత్రోచ్చారణలు నడుమ అర్చక పెద్దలు పోత్తి వస్త్రంతో కలిపి మూడుమణుగులు సుగంధభరిత శ్రీగంధాన్ని సమర్పణ చేశారు. దీంతో ఆరుమణుగులు చందనం మైపోతలో సింహాద్రినాధుని జ్యేష్ట పున్నమి వరకు భక్తులకు తన నిత్యరూపం దర్శనమివ్వనున్నారు. వైశాఖ శుద్ధ తదీయనాడు మూడు మణుగుల గంధాన్నిస్వామివారికి సమర్పించిన విషయం తెలిసిందే .ఆస్థానాచార్యులు ఇరగవరపు రమణాచార్యులు నేతృత్వంలో అర్చకుడు సీతారామచార్యులు ,సింహగిరి బృందం వైశాఖాభిషేకం, చందన సమర్పణ వైభవంగా జరిగాయి. చాలా సంవత్సరాలు తరువాత సింహాద్రినాధుడుకి సంప్రదాయ పాత్రలు వినియోగంచి అర్చకలు అభిషేకాన్ని జరిపించారు. శంఖధార,చక్రధార సహస్రధారాలతో అభిషేకం చేయడం విశేషం.

# సింహాద్రినాథునికి నిత్యాన్నదాన ప్రసాదం లక్ష విరాళం



సింహాచలం ప్రభాతవార్త

సింహాద్రినాధునికి నిత్యాన్నదాన ప్రసాదం నిమిత్తం రూ. 1,01,116/- లక్ష విరాళం అందజేసారు. సింహచలం ప్రాంతానికి చెందిన కాశిరెడ్డి .కాశీవిశ్వనాద్ దంపతులు ఒక లక్ష తమ కుటుంబ సభ్యులతో కలసి ఆలయ ఏఈవో నరసింహరాజు, సూపరిండుంట్ నరసింగరావు కి చెక్కును అందించారు. స్వామివారి ప్రత్యేక దర్శనం, వేదపండితులచే ఆశీర్వచనం చేయించి ప్రసాదాలను అందజేశారు. స్వామివారికి భక్తులు, దాతలు ఏమైనా వస్తువులు, ధన, చెక్కు, డి.డి. రూపేణా విరాళం ఇచ్చినా సంబంధిత అధికారివద్ద తగు రసీదు పొందాలని లేదంటే వారు ఇచ్చినా విరాళాలు స్వామివారికి చెందవు అని అధికారులు తెలిపారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్నదానం నిర్వహించటం జరుగుతుంది. దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్న 9491000635 నెంబర్‌కు సంప్రదించవచ్చు.

# 22సం.లు తరువాత కలిసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయత

రాజవొమ్మంగి, మే 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో1999-2000సం.లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు అదే పాఠశాల వేదికగా 22 సం.లు తరువాత శుక్రవారం కలుసుకున్నారు. విద్యార్థిదశలో నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆటపాటలతో సరదాగా గడిపారు. అప్పుడు తమకు విద్యాబోధన చేసిన గురువులు శర్మ, కుమార్, అప్పారావు, బాబూరావులను శాలువాలను కప్పి సత్కరించి వారి ఆశీస్సులను తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు కలుసుకోవడానికి కృషి చేసిన స్నేషితులు సత్తార్, గండేపల్లి రమేష్, బషీర్, దుర్గాప్రసాద్, సువర్ణలత, చింతలపూడి వెంకటరమణ, బ్రహ్మాజీలను అందరూ అభినందించారు. విందు అనంతరం తిరుగు ప్రయాణమయ్యారు.

# కళ్యాణమస్తు పథకానికి 10 మంది ఎంపిక : ఎంపిడిఓ కె.బాపన్నదొర

రాజవొమ్మంగి, మే 5, ప్రభాతవార్త

కళ్యాణమస్తు పథకానికి మండలంలో 10 మంది ఎంపిక అయ్యారని రాజవొమ్మంగి మండల అభివృద్ధి అధికారి కె.బాపన్నదొర శుక్రవారం ప్రకటన ద్వారా తెలిపారు. సచివాలయాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. అమీనాబాద్..1, జెడ్డంగి.3, దూసరపాము, వంచంగి, గడుఒకుర్తి, చెరుకుంపాలెం, రాజవొమ్మంగి.1 సచివాలయం, రాజవొమ్మంగి..2 సచివాలయాలకు ఒకొక్కరు వంతున పథకానికి ఎంపికయ్యారన్నారు.

# 7 నుండి జెడ్డంగిలో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

రాజవొమ్మంగి, మే 5, ప్రభాతవార్త

ఈనెల ఏడో తేదీ నుంచి అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వెనుక ప్రాంతంలో గ్రామపెద్దలు సహకారంతో శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కొంగర నాగు, బదిరెడ్డి శ్రీధర్, పోకల మల్లికాసులు తెలిపారు. మండలపరిధిలో వారు మాత్రమే పోటీలో పాల్గొనాలన్నారు. 6 తేదీ సాయంత్రానికి ఎంట్రీ ఫీజును చెల్లించాలన్నారు. ప్రధమ, ద్వితీయ స్థానాలను సాదించిన జట్లకు నగదు పురస్కారంతో బాటు ట్రోపీని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒకే గ్రామంలో రెండు జట్లు పాల్గొంటే ముందుగా తెలుపాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబరు 9441238062, 9014227664, 6301608289కు సంప్రదించాలన్నారు.

# అట్టహాసంగా వేంకటేశ్వరుని ధ్వజస్తంభం ప్రతిష్ఠ

### తరలివచ్చిన భక్తులు



నక్కపల్లి, మే 5, ప్రభాతవార్త



అట్టహాసంగా మండలంలోని దొంకాడ గ్రామంలో వెంకటేశ్వరుని ఆలయం వద్ద ధ్వజస్తంభం ప్రతిష్టా కార్యక్రమం గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వేద పండితులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రతిష్టించారు. ఈ ప్రతిష్టా కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు ప్రత్యేక పూజా కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, భార్య, నక్కపల్లి ఎంపీటీసీ వీసం దేవిలు ప్రథమ భాగంలో కూర్చొని భూమి పూజను నిర్వహించగా పురోహితులు హోమాలు నిర్వహించారు. చరిత్ర కలిగిన దొంకాడ వెంకటేశ్వరస్వామి ఆలయానికి గతంలో ఉన్న గజ స్తంభం స్థానంలో ఈ ధ్వజస్తంభంను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ధ్వజస్తంభం ప్రతిష్టా కార్యక్రమానికి చుట్టు ప్రక్కల గ్రామల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సర్పంచ్ చందిన కొండలరావుతో పాటు గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు ఉన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలన



### కూలీలకు పలు సూచనలు

నక్కపలి, మే 5, ప్రభాతవార్త

మండలంలోని జానకయ్యపేట గ్రామంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎండివో దెందుకూరి సీతారామరాజు శుక్రవారం పరిశీలన చేశారు.



ఉదయాన్నే ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లిన ఎండివో కూలీల జాబ్ కార్డులను క్షుణ్ణంగా పరిశీలించి జాబ్ కార్డు ఉన్న వారు ఉదయం 6గం.కే నిర్ణీత సమయానికి పని ప్రదేశంలో ఉండాలన్నారు. ఎపివో ఈశ్వరరావు కొలతల మేరకు జరుగుతున్న పని వివరాలను తెలియజేశారు. 272 పనిదినాలు తప్పని సరిగా వచ్చేటట్టు మేట్లు కృషి చేయాలని నిర్లక్ష్యంగా ఉండవద్దని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు పని ప్రదేశంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని ఉద్ధడపురంలో చెత్త నుంచి సంపద కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎండివో దెందుకూరి సీతారామరాజు పాండ్సే బ్యూటీఫికేషన్‌లో భాగంగా చెరువు అభివృద్ధిపై డిఎల్‌పివో మూర్తికి పలు వివరాలు తెలియజేశారు. అనంతరం సచివాలయ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. డిఎల్‌పిఒ ఎస్‌ఎస్‌ఎన్ మూర్తికి మండలంలోని జరుగుతున్న పలు సచివాలయాల అభివృద్ధిని వివరించారు. ఆయనతోపాటు ఇన్‌చార్జి ఇవోపిఆర్టీ మజ్జి శ్రీను, పంచాయితీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఉన్నారు.

# ప్రత్యేక స్పందనకు అధికారులు



నక్కపల్లి, మే 5, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల అవసరాల రీత్యా సమస్యల పరిష్కారానికి శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక స్పందన కార్యక్రమానికి తహశీల్దార్ నీరజ ఎండివో దెందుకూరి సీతారామరాజు, సర్వేయర్ మూర్తి, హౌసింగ్ ఎఇ రాజు, హెడ్‌కానిస్టేబుల్ వెంకట్రావు జూనియర్ అసిస్టెంట్ మూర్తిలు హాజరయ్యారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక స్పందన ద్వారా ఇప్పటి వరకు ఉన్న దరఖాస్తులు వాటిపై విచారణ చేపట్టారు. ఆర్ఇ శివ ఉన్నారు.

# 7న రాజేంద్రపాలెంలో ఉచిత కంటివైద్యశిబిరం

కొయ్యూరు, మే 5, ప్రభాతవార్త

ఈనెల 7న మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం రైతు భరోసాకేంద్రంలో కాకినాడ అంజు కంటిఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించనున్న ఈ ఉచిత కంటివైద్యశిబిరంలో అవసరంమేరకు ఉచితంగా కంటిఆపరేషన్లు చేయనున్నట్లు నిర్వాహకులు ఒకప్రకటనలో తెలిపారు. స్థానికనేతలు ఎంపిపి బడుగురమేష్‌బాబు, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివిప్రసాద్, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, రాష్ట్ర మైనార్టీసెల్ ప్రతినిధి ఎస్‌కెబిఖాన్ నేతృతత్వంలో నిర్వహించనున్న ఈ ఉచితకంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలని, మరిన్ని వివరాలకు రాష్ట్రమైనార్టీసెల్ ప్రతినిధి ఎస్‌కెబిఖాన్-9490811458, మేనేజర్ స్వామివందనం-9392140005, అలాగే సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సూర్యనారాయణ- 8639757707 సెల్‌నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# విద్య ఎంతప్రధానమో.. క్రీడలు అంతేముఖ్యం

### వాలీబాల్‌కిట్లు పంపిణీలో అల్లూరి యువగిరిజనసేవాసంఘం అధ్యక్షులు టి.మల్లేసు



కొయ్యూరు, మే 5, ప్రభాతవార్త

యువతకు విద్యాభ్యాసం ఎంతప్రధానమో, క్రీడలు అంతేముఖ్యమని అల్లూరియువగిరిజన సేవాసంఘం అధ్యక్షులు టి.మల్లేసు అన్నారు. మండలంలోని డౌనూరుపంచాయితీ, ముల్లమెట్ట గ్రామంలోని యువతకు కొంతమంది దాతల సహకారంతో అల్లూరి యువగిరిజన సేవాసంఘం ఆధ్వర్యంలో డౌనూరు హాస్టల్‌వార్డెన్ హరిదేవ్, సచివాయల వెల్ఫేర్‌అసిస్టెంటు గోవిందు చేతులమీదుగా వాలీబాల్‌కిట్లు అందజేసారు. ఈ సందర్భంగా సంఘఅధ్యక్షులు మల్లేసు మాట్లాడుతూ యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నతస్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అల్లూరి సేవాసంఘం ప్రతినిధులు చిరంజీవి, సన్నీ, అలాగే రొబ్బసింగి, ముల్లిమెట్ట గ్రామాలకు చెందిన యువత పాల్గొన్నారు.

# గిరిజన అర్చకులతోనే గిరిగ్రామాల్లో ఆధ్యాత్మికత

### అర్చకుల అన్నసమారాధనలో నేతలు ఎంవివి, అనిశెట్టి



కొయ్యూరు, మే 5, ప్రభాతవార్త

గిరిజనఅర్చకులతోనే నేడు ఏజన్సీలోని పలుగిరిజనగ్రామాల్లోసైతం ఆధ్యాత్మికత పెంపొందించ బడుతుందని టిడిపినేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, టిడిపినేత అనిశెట్టిచిరంజీవి అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండలంలోని కొయ్యూరు కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మండలంలోని గిరిజనఅర్చుకుల సమావేశం నిర్వహించారు. దీనికి ఆదివాసీ గిరిజన అర్చకులసంక్షేమసంఘం ఆర్గనైజర్ శ్రీ లోతాశివయ్య అధ్యక్షతవహించగా, విశ్వహిందూపరిషత్ మండల ధర్మరక్షకులు ఈరెమల్లిబాబు, గిరిజన అర్చకుల గౌరవఅధ్యక్షులు బండారుసోమరాజు తదితరులు హాజరై దూప,దీప,నైవేద్యసమర్పణకొరకు దాతలసాయంకోసం, అలాగే పూజారుల గౌరవవేతనంకోసం చర్చించారు. ఈ ఆధ్యాత్మికసమావేశానికి హాజరైన అర్చకులందరికీ టిడిపినేతలు ఎంవివిప్రసాద్, అనిశెట్టిచిరంజీవి, మేడిబోయినచిన్నా చక్కని అన్నసమారాధన ఏర్పాటుచేసారు.ఈ సందర్భంగా టిడిపినేతలు మాట్లాడుతూ-గ్రామాల్లో ఆధ్యాత్మికత పెరగడంవలనే యాధృచ్ఛికంగా గ్రామాల్లో అల్లర్లు, వివాదాలు తగ్గుముఖంపట్టాయని అన్నారు. కాగా తమకు అన్నసమారాధన అందించిన టిడిపినేతలకు అర్చకుల్బు ధన్యవాదాలు తెలిపారు.

# నల్లగొండ సమస్యలపై స్పందనలో 'గిడ్డి-ఈశ్వరి'



కొయ్యూరు, మే 5, ప్రభాతవార్త

శుక్రవారం పాడేరులో జరిగిన స్పందన కార్యక్రమంలో పాల్గొన్న మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి మండలంలోని నల్లగొండ పంచాయితీసమస్యలపై గళమెత్తారు. నల్లగొండ పంచాయితీలోని పలుగ్రామాల్లో గతకొన్నాళ్లుగా విద్యుత్, తాగునీరు, రోడ్లు సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని, వీటివలన పంచాయితీప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్పందనలో అధికారులకు మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి వివరించారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యేతోపాటు నల్లగొండ, రావణాపల్లి యూనిట్‌ఇన్‌ఛార్జి లోతాసింహాచలం, నల్లగొండ బూత్‌ఇన్‌ఛార్జి పాంగిభీమరాజు పాల్గొన్నారు.

# వ్యర్థ రహితంగా విశాఖను తీర్చిదిద్దాలి

### జివిఎంసి కమిషనర్ సిఎం. సాయికాంత్ వర్మ



గోపాలపట్నం, మే 5, ప్రభాతవార్త

వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి విశాఖను మరింత సుందరంగా తీర్చిదిద్దేలా సిబ్బందితో పాటు ప్రజలు కృషి చేయాలని జివిఎంసి కమీషనర్ సిఎం. సాయికాంత్ వర్మ సూచించారు. శుక్రవారం ఆయన 5వ జోన్ పరిధి 54 వార్డులో పర్యటించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం పరిసరాలలో రోడ్ల విభాగినిలో పడవేసి వున్న వ్యర్థాలను గుర్తించిన ఆయన శానిటరీ ఇన్స్పెక్టర్ త్రిమూర్తులను ప్రశ్నించారు. సదరు ప్రాంతాన్ని జిల్లా పరిశ్రమ కేంద్రం సిబ్బందే పర్యవేక్షిస్తున్నారని త్రిమూర్తులు తెలిపారు. దీనికి కమీషనరు స్పందిస్తూ వెంటనే వ్యర్థాలను తొలగించాలని, ఇక ముందు జిల్లా పరిశ్రమ కేంద్రం పూర్తి భాధ్యతాయుతంగా పరిశుభ్ర పనులు చేపట్టేలా వారితో మాట్లాడాలని ఎఎంఒహెచ్ రాజేష్‌ను ఆదేశించారు. యూనిఫారం లేకుండా విధులు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్‌పై కమీషనరు ఆగ్రహం వ్యక్తం చేసారు. అక్కడే వున్న పార్క్ మూసివేసి వుండడాన్ని గమనించిన ఆయన వాకర్స్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమీపంలోని టిఫిన్ బండి వద్ద వ్యర్థాలు వుండడాన్ని గమనించిన కమీషనరు చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**స్మార్ట్‌సిటీ పనులు పూర్తి చేయండి:**

జివిఎంసి ఆధ్వర్యంలో చేపడుతున్న స్మార్ట్‌సిటీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కమిషనరు ఆదేశించారు. సిరిపురం పరిసర ప్రాంతాలలో రహదారులు, ఫుట్‌పాత్‌లను పర్యవేక్షించారు. అనంతరం 20 వార్డులో పర్యటన చేపట్టిన కమీషనరు రహదారులపై వ్యర్థాలు వుండడాన్ని గమనించి క్లాప్ వాహనాలు వ్యర్థాలను సేకరిస్తున్నదీ లేనిది స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ వినయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, ఇంఛార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాకవరపాలెంలో శ్రీమద్విరాట్ వీరభ్రహ్మేంద్ర స్వామి ఆలయం ప్రారంభం



మాకవరపాలెం మే 5 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర గోవిందమ్మ సమేత నూతన అలయం అంగరం వైభవేపేతంగా ప్రారంభించి విగ్రహాలను ప్రతిష్టింప జేసారు. ఈమేరకు మండల కేంద్రం మాకవరపాలెం అర్‌టిసి కాంప్లేక్స్ వెనుకన అత్యంత సాంప్రదాయ పద్దతిలో అలయ నిర్మాణంతోపాటు వీరభ్రహేంద్ర గోవిందమ్మ దంపతుల విగ్రహాలు ప్రతిష్టా కార్యక్రమం కనున్నల విందుగా చేపట్టారు. నూతన మాకవరపాలె ం విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు చొరవతో ప్రారంభించి నూతన అలయానికి భక్తుల నుంచి సేకరించిన విరాళాలతో అలయం హైందవ సాంప్రదాయ పద్ధతిలో నిర్మాణం చేసారు. మే 3,4,5తేదిల్లో అలయ ప్రాంగణంలో ప్రత్యే పూజలు నిర్వహించి శుక్రవారం ఉదయం విగ్రహాలు ప్రతిష్టింప జేసారు.మూడు రోజులు పాటు నూతన అలయం వద్ద అనుభవజ్ఞులైన వేధ పండితులు పర్యవేక్షణలో లక్ష్మిగణపతి పూజ మూలమంత్ర హోమం మహారుద్రహోమం వంటి ప్రత్యేక పూలజు మూడురోజులపాటు నిర్వహించారు. చివరి రోజు శుక్రవారం భ్రహ్మంగారి అలయంలో నూతన విగ్రహాలు ప్రతిష్టించారు. దీనిలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నా ం అలయం వద్ద భారీ అన్నసమారాదన కార్యర్క్రమం నిర్వహించారు.సాయింత్రం ఏర్పాటుచేసిన పలు సాంసతిక కార్యక్రమాలు ప్రత్యేక అకర్షణగా నిలిచాయి.

# మాకవరపాలెం ప్రాథమిక పాఠశాలలో స్టేజ్‌కు శంకుస్థాపన



మాకవరపాలెం మే 5 ప్రభాతవార్త

పార్లమెంట్ సభ్యులు బి.సత్యవతి తన నిధులు నుంచి రూ,10లక్షలు స్టేజ్ నిర్మాణానికి వ ం జూ ర్ ు చే య ు డ ం సుభపరిణామని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అన్నారు. ఈమేరకు శుక్రవారం మాకవరపాలెం ప్రాధమిక పాఠశాల అవరణలో స్టేజ్ నిర్మాణానికి ఎంపిపి చేతుల మీదగా శంఖుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎంపిపి మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు బీశెట్టి సత్యవతి మాకవరపాలెం పాఠశాలలో స్టేజ్ మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు మాట్లాడుతూ పాఠశాలలో రూ,10 లక్షల వ్యవయంతో స్టేజ్ నిర్మాణం చేయడం వలన విద్యార్థుల్లో ఉన్న సాంస్కృత నైపుణ్యాలు వారి సామర్థ్యాలు ప్రదర్శించేందుకు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గౌతమీ కళాసమితి వ్యవస్థాపకులు పి.రంగరాజు కార్యదర్శి ఎం.శేషగిరిరావు స్థానిక ఎంపిటిసి సభ్యులు రుత్తల సర్వేశ్వరరావు వైసిపి సీనియర్ నాయకులు పెట్ల బద్రాచలం గొంతిన హరిబాబు జె.ఇ రమణాజీ పెద్దలు జిఆర్‌ఎస్‌ఎన్ రాజు(రఘుమాష్టారు) సత్యారావు మాష్టారావు అర్.నారాయణమూర్తి వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు సిద్ధమవుతున్న పాడేరు

### శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం

### ఆకర్షణీయంగా ఆలయానికి ప్రత్యేక రంగులు




పాడేరు,మే 5,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు ఈనెల 14,15,16తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నారు. అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయానికి ప్రత్యేక రంగులతో ఆకర్షణీయంగా ఆలయ కమిటీ చైర్‌పర్సన్ ,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహచలం నాయుడు పర్యవేక్షణలో పనులు వేగవంతంగా తయారుచేస్తున్నారు.అమ్మవారి ఆలయం అంతా బయట,లోపల వివిదరకాల రంగులతో ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారు.ఆలయ ం బయట అంతా రంగులు వేయడం పూర్తి చేసారు.అలాగే అమ్మవారి



గర్భగుడిలో మూలవిరాట్‌కు రంగులు వేయడం ప్రారంభించారు.ఈ రంగులు వేసే కార్యక్రమం ఈనెల 10వ తేదీలోగా పూర్తి చేసి శ్రీ మోదకొండమ్మ అమ్మవారి దర్శనం భక్తులకు కల్పించనున్నారు.అలాగే అమ్మవారి ఆలయం ప్రాంగణం కొత్తకొత్త టైల్స్‌వేసి అందంగా రూపుదిద్దుకుంటుంది. ప్రహరీగోడలకు రంగులు భక్తులు ఆకర్షించేలా వేస్తున్నారు.గుడి లోపల ఉన్న భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లు ను శుభ్రం చేసి ఆ ప్రదేశంలో పేయింటింగ్ చేస్తున్నారు.ఆలయంలో ఉన్న వివిద దేవతల విగ్రహాలకు పేయింటింగ్‌లు వేస్తున్నారు.అలాగే ఆలయానికి ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణీయంగా సోలార్ విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేసారు.అలాగే అమ్మవారికి భక్తులు తీసుకువచ్చే ఘటాలను పెట్టెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ఉత్సవాలు మూడు రోజులు పాటు అమ్మవారి ఆలయం



ప్రాంగణంలో భక్తులకు అన్నసమరాధన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ చేస్తుంది.అలాగే అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా ఆలయం ముందు భాగం ప్రత్యేకంగా పందిరిని ఏర్పాటు చేస్తున్నారు.అమ్మవారి ఉత్సవాలకు ఆలయాన్ని వివిద రకాల రంగులతో అందంగాతీర్చిదిద్దుతున్నారు.అలాగు అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా పేయింటింగ్ పనులు పూర్తి అయిన తర్వాత ఆలయాన్ని ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలంకరించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది అమ్మవారి ఆలయం అన్ని హంగులతో ధక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పేర్కొన్నారు. ఉత్సవాల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఆలయం ప్రాంగణం అంతా ప్రత్యేక సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని ఆలయం లోపల,బయట సిసి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని సింహాచలంనాయుడు తెలిపారు.

# టిడిపిలోనికి వలసల వరద

### వైసిపి మునిగిపోతున్న పడవ



అన్నవరం మే 5 ప్రభాతవార్త



రానున్న కాలంలో టిడిపిలోనికి వలసలవరద ప్రారంభమవుతుందని అయితే ఆనియోజకవర్గాల్లో నాయకుల సమ్మతి లేకుండా ఎవరినీ పార్టీలో చేర్పించుకోమని టిడిపి పొలిట్‌బ్యూరోసభ్యులు మాజీమంత్రి యనమలరామకృష్ణుడు చెప్పారు. శుక్రవారం తొండంగి మండలంలో జనసేనకు చెందిన పలువురు నాయకులు పార్టీ సీనియర్ నేత యనమలకృష్ణుడు ఆధ్వర్యంలో టిడిపిలోనికి చేరారు. వారందరికీ యనమలరామకృష్ణుడు కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి మునిగిపోతున్న పవడలాంటిదన్నారు. జగన్ నిరంకుశ విధానాలు ఆపార్టీ నాయకులకే రుచించడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వైసిపినాయకులు టిడిపిలోనికి రావడానికి ఆశగా ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జు ఎస్‌విఎస్‌ఎన్ వర్మ, తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామ్‌కృష్ణన్, పేకేటి హరికృష్ణ, చొక్కాఅప్పారావు, చొక్కామహంకాళి, మత్సకారసంఘం అధ్యక్షుడు కోడారమణ, నాయకులు భారీఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాన్ ఢీకొన్న సంఘటనలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పాయకరావుపేట, మే 5 ప్రభాతవార్త



పాయకరావుపేట మంగవరం జంక్షన్‌వద్ద ఎం వెంకటేశ్వర్లు (74)అనే వ్యక్తి రోడ్డుదాటుతుండగా అతివేగంతో వస్తున్న వ్యాన్‌ఢీకొని గాయాలుతగిలినట్లు పోలీసులు శుక్రవార ం తెలిపారు. రెండుకాళ్ళకు తీవ్రగాయాలైన వెంకటేశ్వర్లును ప్రధమచికిత్స నిమిత్తం తుని ప్రభుత్వవైద్యాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మెరుగైన వైద్యంకోసం కాకినాడ జిజిహెచ్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు మృతునికుమారుడు ఇచ్చిన పిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తుసాగిస్తున్నట్లు తెలియచేసారు.

# 9న పేట మండల సర్వసభ్య సమావేశం

పాయకరావుపేట రూరల్, మే 5 ప్రభాతవార్త

పాయకరావుపేట మండల సర్వసభ్యసమావేశం ఈనెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సాంభశివరావు శుక్రవారం తెలియజేశారు. మండలకాంప్లెక్సుప్రాంగణంలో ఉన్న శ్రీశక్తిభవనంలో ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్న సర్వసభ్యసమావేశానికి ప్రజాప్రతినిదులు అధికారులు హాజరుకానున్నట్లు సాంభశివరావు తెలియచేసారు.

# బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో కలిపే తీర్మాణాన్ని

### తక్షణమే రద్దు చేయాలి: ఒపిజిఆర్ అల్లూరి జిల్లా అధ్యక్షులు బిస్సాయి దామోధర్‌తిలక్

పాడేరు,మే 5,ప్రభాతవార్త

బోయవాల్మీకి,నకిలీ బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో కలిపే తీర్మాణం రద్దు చేయాలని గిరిజన హక్కుల పరిరక్షణ సంఘం (ఒపిజిఆర్) అల్లూరిసీతారామరాజు జిల్లా అధ్యక్షులు బిసాయి దామోధర్‌తిలక్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేసారు.అలాగే రద్దయిన జిఒ నెంబర్ 3ను తక్షణమే పునరుద్దరించాలని ,అల్లూరి జిల్లాలో ఖచ్చితంగా 1/70 చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.అలాగే అటవీ ఉత్పత్తులకు ఐటిడిఎ,జిసిసి గిరిజనుల నుంచి కొనుగోలు చేయాలని తిలక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఆదివాసీ ప్రాంతాల్లో స్వయం ప్రతిపత్తి కోసం ప్రజలు ఉద్యమించి గిరిజన హక్కులను రక్షించుకోవాలని బిస్సాయి దామోధర్‌తిలక్ పిలుపు నిచ్చారు.ఇదిలా ఉండగా కామ్రేడ్ మర్రి కామయ్య వర్ధంతి సందర్భంగా ఒపిజిఆర్ తరుపున ప్రత్యేక జోహార్లు తెలుపుతున్నామని గిరిజన హక్కులు,చట్టాలు అమలుకు గిరిజనులంతా ఐఖ్యంగా ఉద్యమించాలని ఒపిజిఆర్ అల్లూరి జిల్లా అధ్యక్షులు తిలక్ పిలుపు నిచ్చారు.

# సింహాద్రినాథుని సేవలో మేయర్ దంపతులు

5వ పేజీ తరువాయి

దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కప్పస్తంభాన్ని అలింగనం చేసుకున్నారు. దర్శనం అనంతరం వేద పండితులు స్వామివారి శేష వస్త్రాలతో మేయర్ దంపతుల్ని ఆశ్వీరిందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అభిమానించే స్థాయి నుంచి ఆరాధించే స్థాయికి ఎదిగిన మా దేవుడు సైరా విజయసాయిరెడ్డి -ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

అభిమానించే స్థాయి నుంచి ఆరాధించే స్థాయికి ఎదిగారని మా దేవుడు సైరా విజయసాయిరెడ్డి అని వైసీపీ శ్రేణులు అభివర్ణించారు. శుక్రవారం విశాఖపట్నంకు విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డికి విశాఖ రైల్వే స్టేషన్‌లో ఘన స్వాగతం పలికారు. ఆయన రాకతో విశాఖ రైల్వే స్టేషన్‌లో పూలవర్షంతో జన సముద్రం లాగా ఉప్పంగి పోయారు. విజయధ్వనులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ జాబ్ ఫెయిర్) దాగి శ్రీధరరెడ్డి, వైసీపీ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు గాజువాక సీనియర్ మహిళా నాయకురాలు రోజారాణి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# గోదుమలు దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిన భారత్

5వ పేజీ తరువాయి

ఎగుమతులపై షరతులతో కూడిన ఆకంక్షలు అమలుచేస్తోందని గుర్తు చేశారు. 2022 సెప్టెంబరులో బియ్యం నూకల ఎగుమతి చేస్తున్నామని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు దేశంలో ఆహార భద్రతకు ముప్పు వాటిల్లకుండా చూసేందుకు భారత ప్రభుత్వం గత ఏడాది గోధుమల ఎగుమతిపై నిషేధం విధించిందని చెప్పారు. ఇంకా బియ్యం ఎగుమతులపై షరతులతో కూడిన ఆకంక్షలు అమలుచేస్తోందని గుర్తు చేశారు. 2022 సెప్టెంబరులో బియ్యం నూకల ఎగుమతి పూర్తి నిషేధంతో పాటు కేంద్ర సర్కారు ఇతరరకాల తెల్ల బియ్యంపై 20శాతం ఎగుమతి పున్ను విధించిందని చెప్పారు. గత సంవత్సరం వరి పండించే రాష్ట్రాల్లో తగినంత వర్షపాతం లేకపోవడం ఇతర సమస్య లకారణంగా దేశంలో బియ్యం ధరలు పెరగకుండా నిరోధించడానికి కేంద్రం ఈ చర్యలు తీసుకుందన్నారు. ఈ ఏడాది బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని తొలగించే అవకాశం లేదని మొన్న ఫిబ్రవరిలో ప్రభుత్వ వర్గాలు తెలిపాయన్నారు. అలాగే 2023-2024 సంవత్సరంలో దేశంలో గోధుమల ఉత్పత్తి పెరుగుతుందనే అంచనాలు ఉన్నప్పటికి ఈ ధాన్యం గోధుమ ఉత్పత్తుల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఈ ఏడాది మార్కెటింగ్ సీజన్ గడిచే వరకూ ఇండియా తొలగించపోవచ్చని కూడా అమెరికా వ్యవసాయ సేవల విభాగం అంచనా వేసిందని చెప్పారు. ప్రపంచంలో అతిపెద్ద బియ్యం ఎగుమతి దేశం అయిన ఇండియా దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ చర్యలు తీసుకుంటోంది మన దేశం స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఆహారధాన్యాల తీవ్ర కొతర ఎదుర్కొందని చెప్పారు. అలాంటిది ఈ 76ఏళ్లలో గోధుమలు వరి బియ్యం తదితర ఆహారధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెంచగలగడమే గాక వరి గోధుమలను పెద్ద మొత్తాల్లో ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్దితికి నేడు చేరుకోవడం దేశం సాధించిన గొప్ప విజయామని కొనియాడారు రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బెంగాల్ ప్రజలకు సరఫరా చేయాల్సిన ఆహార ధాన్యతలను బ్రిటిష్ విన్ స్టన్ చర్చిల్ ఆదేశాల ప్రకారం తరలించడంతో 1943 బంగాల్ లో కరువు వచ్చి లక్షలాది జనం మరిణించారని గుర్తు చేశారు. దేశ విభజనతో ఇండియాలో ఆహారధాన్యాల కొరత తీవ్రం. 1947 ఆగస్టులో జరిగిన దేశవిభజనతో భారతదేశంలో తిండిగింజల కొరత తీవ్రమైంది. వరి విపరీతంగా పండే తూర్పు బెంగాల్ (నేటి బంగ్లాదేశ్) గోధుమల సాగు విస్తారంగా జరుగుతూ భారీ దిగుబడులకు పేరుగాంచిన పశ్చిమ పంజాబ్ ప్రాంతాలు పాకిస్తాన్ తో అంతర్భాగం కావడం వల్ల భారత్ లో ఆహార ధాన్యాల కొరత కనీవినీ రీతిలో పెరిగిందని చెప్పారు. అంతకు ముందు 1937లో ఇండియా నుంచి బర్మాను విడదీసి బ్రిటీష్ వారు దానికి స్వాతంత్ర్యం ఇవ్వడంతో దేశంలో పప్పుధాన్యాల కొరత వచ్చిందన్నారు. ఈసమస్య నెమ్మదిగా పరిష్కారమైంది. స్వతంత్ర భారతంలో తొలి ప్రధాని పండిత నెహ్రూ నేతృత్వంలోని కేంద్ర ప్రభుతత్వాలు దేశంలో ఆహార ధాన్యాల సాగును అభివృద్ధిచేసే కన్నా తిండి గింజలను దిగుమతి చేసుకోవాలనే తక్కువ ఖర్చుతో కూడిన పని అని భావించాయి మొదటి పదేళ్లకాలంలో పరిశ్రమల స్థాపనకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమని చెప్పారు. రెండో పంచవర్ష ప్రణాళికలో వ్యవమసాయానికి ప్రాముఖ్యం ఇవ్వాలని 1959లో ఢిల్లీ వచ్చిన అమెరికా వ్యవసాయ నిపుణుల బృందం నెహ్రూ సర్కారుకు సలహా ఇచ్చిందని చెప్పారు. ఆహారధాన్యాల సాగుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చినాగాని నెహ్రూ కాలం నుంచి 1970వరకూ ఇండియాలో తిండి గింజల దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి కొనసాగిందన్నారు. 1964-1969 మధ్యకాలంలో అంటే శాస్త్రి ఇందిరాగాంధీ పాలనలో అమెరికా నుంచి ఇండియాకు పీఎల్-480 అనే కింద నాసిరకం గోధుమలు ఉచితంగా రాయితీ ధరలపై సరఫరా అయ్యేవని చెప్పారు. అయితే తమిళనాడు చెందిన కేంద్రమంత్రి సి సుబ్రహ్మణ్యం చొరవతో రూపొందించి ప్రవేశపెట్టిన వ్యవసాయ రంగ సంస్కరణలు హరిత విప్లవం పేరుతో తక్కువ కాలంలోనే మంచి ఫలితాలు ఇచ్చాయని వెల్లడించారు. అధిక దిగుబడినిచ్చే గోధుమ (మెక్సికో రకం) వరి వంగడాలు విస్తారంగా రైతులకు అందుబాటులోకి రావడం దేశంలో తిండిగింజల ఉత్పత్తి బాగా పెరిగిందని చెప్పారు. దాంతో అమెరికా నుంచి ఆహారధాన్యాల సాయానికి భారత స్వస్తి పలికిందని గుర్తు చేశారు. పంజాబ్ పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గ్రీన్ రవల్యూషన్ పద్ధతులు సత్ఫలితాలనిచ్చాయన్నారు. దీంతో 1968రబీ సీజన్ లో దేశంలో అంతకు ముందు అత్యధికంగా పండిన పంట కన్నా 30శాతం ఎక్కువ ఆహారధాన్యాల దిగుబడి సాధించామని తెలిపారు. మధ్యలో అనావృష్టి పరిస్థితులు ఎదురైనా, ఈ ఏడన్నర దశాబ్దాల కాలంలో తిండి గింజలు ఎగుమతి చేసే దేశంగా ఇండియా ప్రపంచంలో పేరు సంపాదించుకుందని విజయసాయిరెడ్డి చెప్పారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాని మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న మంత్రి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం వెళ్లి లబ్దిదారులకు లబ్ధి పత్రాలను అందజేసి వారికి మంజూరైన పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను చూసి వాటి స్థానే కొత్త ఇళ్ల నిర్మాణం చేయాలని ఆయన సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వపరంగా మంజూరైన మొత్తాన్ని లబ్దిదారులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థులకు సదరం సర్టిఫికేట్స్ మంజూరులో ఎదురవుతున్న సమస్యలను పలువురు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో రామాలయం నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ ఆలయ నిర్మాణానికి ఇప్పటికే 10 లక్షలు మంజూరు చేశారు ఆలయ నిర్మాణం పనులు ప్రారంభించిన తర్వాత మరో పది లక్షల రూపాయలు కూడా ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు ఇదిలా వుండగా పేరంటాలపాలెంలోని ఎంపీపీ స్కూల్ ను నాడు-నేడు కింద అభివృద్ధి చేయాల్సి ఉండగా ఈ స్కూల్లో 25మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నందువలన ఈ పథకాన్ని అక్కడ అమలుచేయలేకపోతున్నారు. ఈ విషయాన్ని పాలకుల ఉపాధ్యాయులు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకురాగా దీనిపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అనంతరం అక్కడ ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు 11 లక్షల రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. ఆ తర్వాత రైతు భరోసా కేంద్రం ద్వారా 40 శాతం సబ్సిడీతో మంజూరైన పవర్ టిల్లర్ల దమ్ము యంత్రాలను ముగ్గురు రైతులకు మంత్రి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సమస్యల పరిష్కార విషయంలో అధికారులు ఏ మాత్రం అలసత్వం వహించకూడదని అభివృద్ధి పనులను పరుగులు పెట్టించాలని అధికారులను ఆదేశించారు. జగనన్న ఇళ్లకు పెద్దఎత్తున నిర్మించే విషయంలో లబ్ధిదారులకు అధికారులు సహకరించాలని సూచించారు. గత ప్రభుత్వంలో కన్నా తమ ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి మార్కు అభివృద్ధిని స్పష్టంగా కనిపించాలని అమర్నాథ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రులు ఎక్కడ తంతు పూర్తయిన తర్వాత ఎప్పుడైనా గ్రామాలలోకి వచ్చి ప్రజలకు కనిపించారా అని ఆయన ప్రశ్నించారు. వాళ్ల రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోగా ప్రజలకు చేరువుగా ఉన్న తమ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అయినా ప్రజలు వారిని విశ్వసించరని అమర్నాథ్ అన్నారు.పారదర్శక పాలన అందిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకొస్తారని మంత్రి అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం తుమ్మపాల గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ కలశ ప్రతిష్ఠ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు.

# ఐదు లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు

గొలుగొండ మే 5, ప్రభాతవార్త

ఐదు లీటర్ల నాటు సారాతో ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు కృష్ణాదేవిపేట ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. కొంగసింగి పెళ్ళీ రోడ్డులో ఎల్ఎల్ పురం శివారులో కొయ్యూరు మండలం రత్నంపేట గ్రామానికి చెందిన అరిమెల దేముడు వద్ద నుంచి ఐదు లీటర్ల నాటుసారాతో పట్టుబడ్డారు అన్నారు. సిబ్బందిని చూసి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా సిబ్బంది వెంటబడి పట్టుకొని అదుపులోకి తీసుకున్నామన్నారు. మద్యపరమైన సమస్యల్లో ఐదు లీటర్ల సారా నిల్వలు ఉన్నట్లు అనంతరం స్టేషన్‌కు తరలించామని అన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. హెచ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉదయం ఎండ-మధ్యాహ్నం వర్షం

గొలుగొండ మే 5, ప్రభాతవార్త

గత వారం రోజులుగా విభిన్నమైన వాతావరణంతో ఏండకాలం వర్షంతో కొనసాగుతూ వస్తుంది. ఉదయం తీవ్రమైన ఎండతో ప్రారంభమైన రోజు మధ్యాహ్నం అయ్యేసరికి వర్షం ఇ జల్లుతో ఉపశమనం కలిగిస్తుంది. ఇదే తీరుగా వారంగా ప్రజలకు ఎండాకాలంలో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా మెరక వ్యవసాయ కూరగాయలు సాగుచేసే రైతులు పూర్తిగా ఉపసమనం పొందుతున్నారు. కారణ పొలాలు సాగు చేస్తున్న రైతుల నిత్యం నీటితోటే ట్యాంకులతో తడుపుతూ వేసేవారు. ఈ వర్షాలతో ఆ పంటలకు మేలు చేస్తుందని చెప్తున్నారు. అలాగే జీడిమొటులకు గత నెలలో కురిసిన వాన వెనుకగా వచ్చిన పూతలు రైతులకు ఉపశమనం కలిగిలా చేసింది. ఇదివరకే ఒక్కసారి వచ్చే వేసవి పంట ఆదాయం ఈ ఏడాది కొంత లాభం ఉండని రైతులు చెబుతున్నారు. ఏండా కాలంలో కురిసే వర్షాలు తుఫాన్‌గా మారకుండా ఉంటే రైతులకు మరింత మెరుగైన సాగుకు చేయూతనిచ్చు ఇష్టమని చెప్పవచ్చు.

# కళ్యాణ మస్తు షాదీ తోఫా కింద రూ.1.91 కోట్లు జమ చేసిన సిఎం వైఎస్ జగన్

పాడేరు, మే 5, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కళ్యాణ మస్తు, షాదీ తోఫా కింద 193 మంది లబ్దిదారులకు రూ.1కోటి 91 లక్షల 35 వేలను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడిపల్లి క్యాంప్ సిఎం కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాకు జమ చేశారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిపై ఎస్ఆర్ కళ్యాణ మస్తు, షాదీ తోఫా ప్రత్యక్ష ప్రసారాన్ని శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్ మాట్లాడుతూ అరకు నియోజకవర్గంలో 81 మంది లబ్దిదారులకు, పాడేరు నియోజక వర్గంలో 48 మంది, రంప చోడవరం నియోజక వర్గంలో 64 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుంద న్నారు. జిల్లాలో వెనుకబడిన వర్గాలు 16 మంది, దివ్యాంగులు ఇద్దరు, ఎస్సీలు 16 మంది, షెడ్యూల్డు తెగలు 159 మందికి ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పేద కుటుంబాల చెల్లమ్మల వివాహాలకు వై ఎస్ఆర్ కళ్యాణ మస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా ఆర్థిక అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాల వివాహాలకు రూ.1 లక్ష, కులాంతర వివాహాలకు రూ.1.20వేలు, వెనుకబడిన వర్గాలకు రూ.50వేలు, కులాంతర వివాహాలకు రూ.75వేలు, మైనార్టీలకు రూ.1 లక్ష దివ్యాంగులకు రూ.1.50వేలను ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. అనంతరం లబ్దిదారులకు నమూన చెక్కును అందజేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్ధిక సహాయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి చైర్మన్ డా.శోభస్వాతిరాణి, డిఆర్డి పిడి వి. మురళి, పలువురు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్, రోడ్లు, నీటి సదుపాయాల గ్రామాలకు అనుసంధానంతో అభివృద్ధి

## డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల, మే 5, ప్రభాతవార్త

గ్రామాలకు అవసరమైన కనీస మౌళిక సదుపాయాలైన రహదారులు రవాణా సౌకర్యాలు మంచినీరు విద్యుత్తు వంటి సౌకర్యాలను అనుసంధానం చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం దేవరపల్లి మండలం కలిగొట్ల సచివాలయం పరిధిలోని బందారు పాలెం, దిబ్బగరువు, రాయపురెడ్డి వారి కల్లాలలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు పాల్గొని ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా గడపగడపలో ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను గ్రామ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్లాలలో నివాసం ఉంటున్న వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్, రోడ్డు, మంచి నీటి సదుపాయం వంటి మౌళిక సదుపాయాలు త్వరితగతిన ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.కల్లాల వెంబడి ఉన్న విద్యుత్ సమస్యను పూర్తి సర్వే చేసి 15 రోజులలో అవసరమైన చోట స్తంభాలను ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. పూర్తి స్థాయిలో కల్లలా వెంబడి సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసిన అధికారులు కల్లాలకు మంచి నీటి అవసరాల నిమిత్తం ఇంటింటికి కుళాయి ఏర్పాటుకు రూ.50 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. 10 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన రెండు వాటర్ ట్యాంకులను నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి కర్రి సత్యం ఎంపీడీవో సుబ్బాలక్ష్మి, గ్రామ సర్పంచ్ గొర్రెపోటు సుధారాణి సారథి వైసిపి మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సమక్షంలో వైసీపీలోకి చిక్కుడు సుధీర్



అరకులోయ, మే 5, ప్రభాతవార్త

మరి కామయ్య 64వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సమక్షంలో మాజీ మావోయిస్టు చిక్కుడు సుధీర్ అలియాస్ చిన్నారావు 156 కుటుంబాలతో వైసిపి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అలాగే అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. దీంతో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సమక్షంలో తామంతా వైసిపిలో చేరినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో తామంతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. కాగా వైసీపీలో చేరిన 156 కుటుంబాలకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

# వరల్డ్ హ్యాండ్ హైజిన్ డే సందర్భంగా అవగాహన శిబిరం

ఎస్.రాయవరం, మే 5, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వరల్డ్ హ్యాండ్ హైజిన్ డే పురస్కరించుకొని అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా.ఎన్.వాసంతి మాట్లాడుతూ చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల కలిగే లాభాలు, శుభ్రం చేసుకోక పోవడం వలన కలిగే నష్టాలు వివరించారు. చేతులు శుభ్రం చేసుకోకుండా ఆహారాన్ని తీసుకుంటే గోర్ల కింద ఉండే సూక్ష్మ క్రిములు ఆహార నాళం ద్వారా పొట్టలోకి ప్రవేశించి వాంతులు, విరోచనాలు, కామెర్లు, నులిపురుగుల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉన్నదని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఏదైనా తినడానికి ముందు హ్యాండ్ వాష్ తప్పనిసరిగా చేసుకొని పరిశుభ్రంగా చేతులు ఉంచుకోవాలని తద్వారా మాత్రమే మనం ఎటువంటి అనారోగ్యం బారిన పడకుండా అందరం ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆమె తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి తంటపరెడ్డి నాగేశ్వరరావు, పి.హెచ్.ఎన్. ఎం.రత్నసఖి, హెల్త్ అసిస్టెంట్, మలేరియా ఇన్‌చార్జి నోడల్ ఆఫీసర్ పి.ఎన్.వి.ఎస్ ప్రసాద్, ఇతర ఆసుపత్రి సిబ్బంది, గ్రామ సచివాలయ హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమంపై అధికారుల సమీక్ష



ఎస్.రాయవరం, మే 5, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమం పై అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తహశీల్దార్ శ్యామ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుదారుల సమస్యలను బట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయడం జరిగిందని,వారి యొక్క ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం ఆయా సంబంధిత అధికారులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా వీడియో సమావేశం ఏర్పాటు చేసి ఏదైనా సమస్య పరిష్కారం కానట్లయితే ఆ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వారి సలహాలు, సూచనలు మేరకు ఫిర్యాదు దారీకి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఒ. శ్రీరామచంద్రమూర్తి, ఈవోఆర్డీ సత్యనారాయణ, స్థానిక ఎస్ఐ ప్రసాదరావు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లిలో వంగవీటి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

నక్కపల్లి, మే 5, ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లిలో పేదల పెన్నిధి, కాపు ఉద్యమ నిర్మాత వంగవీటి మోహన్‌రావు విగ్రహ ఏర్పాటు విషయమై శుక్రవారం భూమి పూజను స్థానిక కాంప్లెక్స్ ఆవరణలో రంగ అభిమానులు, మిత్ర మండలి సభ్యులు నిర్వహించారు. కొద్ది రోజుల్లో నిర్మాణాన్ని పూర్తిచేసి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక కాపు నాయకులు కోసూరి శ్రీనివాసరావు, మీగడ సత్యనారాయణమూర్తి, అల్లాడ కొండబాబు, అడ్డూరి భూషణం, కర్రి వెంకట సత్యనారాయణ, కొప్పిశెట్టి వీరబాబు, అడ్డూరి లోవరాజు, దేవవరపు నూకరాజు, సతీష్, దేవవరపు లోవరాజు, అల్లాడ రాము, కొల్నాటి తాతాజీ, లంకా సత్తిబాబు (ఖలాసీ), కర్రి నానాజీ, ముద్దా త్రినాధరావు, కర్రి బాబూరావు, గణపతి, పూసర్ల రమణ, అడ్డూరి శ్రీను, తదితరులు ఉన్నారు.

# ఉచిత టైక్వాండో సమ్మర్ క్యాంప్‌కు అనూహ్య స్పందన

మాడుగుల, మే 5, ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండలం వడ్డాది హైస్కూల్లో అమ్మ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో శుక్రవారం ప్రారంభమైన తైక్వాం డో ఉచిత వేసవి శిక్షణ శిబిరానికి అనూహ్య స్పం దన లభించింది. మొత్తం 400 మంది విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపుకి రిజిస్ట్రేషన్ చేసుకో వడం పట్ల నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.అమ్మ హెల్పింగ్ హార్ట్స్ టీం ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ వరకు ఈ ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు.



# పివిటీజీ కూవీ కుటుంబాల ఆత్మీయతతో పోరు బిడ్డ మర్రి కామయ్య వర్ధంతి



## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, మే 5, ప్రభాతవార్త

అరకులోయ పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, పీవీటిజీ కూవీ కుటుంబాల ఆత్మీయతతో పోరు బిడ్డ మర్రి కామయ్య 64వ వర్ధంతి వేడుక ఘనంగా జరిపారు. దీనిలో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రధాన రహదారి మీదుగా వెయ్యి మంది (పివిటీజీ) కూవీలతో జోహార్ మర్రి కామయ్య నినాదంతో అరకు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఉన్న మర్రి కామయ్య విగ్రహము వరకు ర్యాలీగా వెళ్లి మర్రి కామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పద్మాపురం (వీ రిసార్ట్స్)లో అరకు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్, డుంబ్రిగుడ మండల వైసిపి నాయకుడు చిక్కుడు మల్లేష్, ముంచింగిపుట్టు మండల వైసిపి నాయకుడు వంతల కొండల రావు, (పీవీటీజీ) కూవీ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన మర్రి కామయ్య వర్ధంతి వేడుకలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత స్వాతంత్ర్య సమరంలో నిప్పురవ్వలై ఎగిసిపడుతున్న పోరుబాటలో నేలకొరిగిన ఎందరో ఆదివాసి అగ్ని కెరటాలు ఉన్నారని, ఆ వీర చరిత్రలో విస్మరించబడిన గిరిజన వీరయోధులెందరో భారత స్వతంత్రానంతరం కూడా పోరాటాలు కొనసాగించారని, ఆ చరిత్రలో ముఖ్యుడు మన ఆదివాసి గిరిజన పోరు బిడ్డ మర్రి కామయ్య అని అన్నారు. విశాఖ మన్యంలో సాగిన (తెల్ల దొరల) దాడిలో అమరుడైన అల్లూరి సీతారామరాజు తర్వాత రెండవ మన్యం వీరుడుగా ప్రసిద్ధికెక్కింది మర్రి కామయ్యేనన్నారు. వీరి పోరాటం చిరస్థాయిగా నిలిచిపోతుందని, కొండ తెగకు చెందిన మర్రి కామయ్య అప్పటి విశాఖపట్నం జిల్లా పాడేరు డివిజన్ హుకుంపేట మండలం గరుడపల్లి గ్రామం ఆదివాసి గిరిజన (పివిటిజి) కోదు కుటుంబంలో జన్మించారన్నారు. మర్రి కామయ్య మోతుబారి రైతు స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో కొనసాగిన ఉద్యమం లే మర్రి కామయ్యను మన్యం ప్రాంత ఉద్యమకారుడిగా మార్చాయని చెప్పారు. ఎన్ని కుయుక్తులు పన్నినా మర్రి కామయ్య అరెస్ట్ కాకపోవడం ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం పూర్తిగా జీర్ణించు కోలేకపోయిందన్నారు. అటవీ అధికారులు, పోలీసులు, అధికారులు, ముఠాదారులు అందరూ కలిసి 1940లో మర్రి కామయ్యను బంధించి జైలు పాలు చేశారని తెలిపారు. విడుదల అనంతరం గిరిజన ప్రజల సామాజిక వెనుకబాటులను చూసి మళ్లీ మర్రి కామయ్య ఉద్యమించరన్నారు. నాటి తెల్ల దొరల నుంచి పెత్తందారుల వరకు అటవీ సంపదను కొల్లగొట్టడాన్ని జమిందరీ వ్యవస్థను వ్యతిరేకిస్తూ అడవి పై అధికారం గిరిజనులకు చెందాలని, తిరిగి ఉద్యమించిన మన్యం యోధుడు మర్రి కామయ్య 1959 మే 5వ తేదీన నేలకొరిగరన్నారు. కాగా (పీవీటీజీ) కూవీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ పీవీటీజీ సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన వెయ్యిమంది (పీవీటీజీ) కూవీ ప్రజాని కానికి పెద్దలుకు ఎమ్మెల్యే దుశ్శాలువతో సన్మానించారు. ఇదిలా ఉండగా మర్రి కామయ్య వర్ధంతి సందర్భంగా 156 (పీవీటీజీ) కూవీ కుటుంబాలు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో వైసిపి పార్టీలోకి చేరారు. వారందరికీ ఎమ్మెల్యే వైసిపి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



# మాజీ ఎంపీపీ వినోద్‌రాజుకు మాతృవియోగం

ఎస్.రాయవరం, మే 5, ప్రభాతవార్త

రాష్ట్ర సర్పంచ్‌ల, ఎంపీపీల మాజీ అధ్యక్షులు, ఎస్.రాయవరం మాజీ ఎంపీపీ, టీడీపీ రాష్ట్ర నాయకులు వేజర్ల వినోద్‌రాజు తల్లి అరుణమ్మ (72) శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అరుణమ్మ స్వంత గ్రామమైన ఎస్.రాయవరం మండలం పెదగుమ్ములూరులో శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో మహా వైశాఖ పౌర్ణమి

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

విశాఖపట్నం సిటీ, కే.జీ.హెచ్. లోపల శ్రీ బావాజీ కొండ (సాండ్ హిల్ /ఇసుక కొండ)పై వెలసి ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో మహా వైశాఖ పౌర్ణమి సందర్భంగా తెల్లవారు జామున 3గం.ల నుండే భక్తులు బారులు తీరారు. ధ్వజస్తంబం చుట్టూ అయిదు మార్లు చొప్పున ప్రదక్షిణ ఆచరించి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు శాసనసభ్యులు గణబాబు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, తెలంగాణ రాష్ట్రం మత్కల్ శాసనసభ్యులు కుటుంబం కూడా ప్రదక్షిణ ఆచరించిన వారిలో ఉన్నారు. భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా దేవస్థానం నుండి ఏర్పా ట్లు చేశారు. ప్రధాన అర్చకులు పి.నరసింహాచార్యులు ఆధ్వర్యంలో వ్రతాలు నిర్వహించారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.

# వైఎస్సార్ కళ్యాణమస్తు వైఎస్సార్ షాదీ తోఫా నిధులను విడుదల చేసిన సీఎం జగన్

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొని వైఎస్సార్ కళాణమస్తు- వైఎస్సార్ షాదీ తోఫా రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వీడియా కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యేక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖ జిల్లాలో జిల్లా వ్యాప్తంగా రూ. 2,33,55,000 మొత్తాన్ని మోగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లిఖార్జున ప్రజాప్రతినిధులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున మాట్లాడుతూ వైఎస్సార్ కళ్యాణమస్తు వైఎస్సార్ షాదీ తోఫా రెండవ విడత నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 383 మంది జంటలకు రూ. 2.34 కోట్ల మేరకు లబ్ది జరుగిందన్నారు. 40 వేల రూపాయలు భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కులాంతర వివాహాలు చేసుకుంటున్న పిల్లలు కూడా గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ ప్రభుత్వం నగదు పెంచడం జరిగిందన్నారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే వారు 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. బాలికలకు 18 ఏళ్లు అబ్బాయిలకు 21 ఏళ్లు తప్పక నిండి ఉండాలన్నారు. అర్హులై ఉండి ఇంకా ఎవరికి అయినా లబ్ధి చేకూరకపోతే జూన్ నెలలో కాని డిసెంబర్‌లో కాని నమోదు చేసుకుంటే ఖచ్చితంగా అర్హులైన వారందరికి ఈ పథకం అందేలా చూస్తామన్నారు. ఈ పథకానికి సంబందించి ఏమైన సమస్యలు ఉంటే సంబంధిత సచివాలయంలో అధికారులకు తెలియజేసినట్లు అయితే వారు వెంటనే పరిస్కరిస్తారన్నారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ పిల్లల చదువు ఇంటికి వెలుగు ఇల్లాలి చదువు వంశానికే వెలుగు అనే మాటలు స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అన్నారు. అన్ని సామాజిక వర్గాల పేదల సంక్షేమమే రాష్ట్రప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అన్నారు. కుల మత వర్గ బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేద కుటుంబాలకు చెందిన బాలకలకు విద్యను అందించడానికి బాల్య వివాహాలను నిరోధించడానికి నిధులు సహాయపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసియంఎస్ చైర్‌పర్సన్ పల్లా చిన్నతల్లి, నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లా సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి గ్రామ వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జి పూర్ణిమదేవి మహిళ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ

ఆరిలోవ, మే 5, ప్రభాతవార్త




స్థానిక 10వ వార్డు ఇందిరానగర్‌లో ఉన్న ఆనంద మార్గ ఆశ్రమంలో సంస్థ వ్యవస్థాపకులు స్వర్గీయ ప్రభాత రంజన్ సర్కార్ (బాబా) 102వ జయంతి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వంద మందికి దుప్పట్లు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆనంద మార్గ ఆచార్య సౌమ్యానంద అవధూత, సీనియర్ సభ్యులు ఆర్టీసీ రిటైర్డ్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వై ఎ ఎన్‌రాజు, ఆర్.ఎ పాత్రో, వైఎన్ రాజు, చలం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్‌గా కిషోర్‌కుమార్

ఆరిలోవ, మే 5, ప్రభాతవార్త



విశాఖ కేంద్ర కారాగార సూపరింటెండెంట్‌గా ఎస్. కిషోర్‌కుమార్‌ను నియమించినట్లు జైల్ శాఖ ఉన్నధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన గతంలో విశాఖ సెంట్రల్ జైల్లో జైలర్‌గా విధులు నిర్వర్తించారు. విజయనగరం జిల్లా జైలు అధికారిగా పనిచేశారు. ప్రస్తుతం నెల్లూరు జైళ్ల శాఖ ట్రైనింగ్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా విశాఖ జైలు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించనున్నారు. ఇప్పటి వరకు జైల్ పర్యవేక్షణాధికారిగా బాధ్యతలు నిర్వహించిన ఎస్. రాహుల్ కు రాజమహేంద్రవరం కారాగార సూపరిండెంట్ గా అటాచ్‌మెంట్ చేస్తూ జైలు శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సుమారు ఐదు సంవత్సరాలు విశాఖ జైలు సూపరింటెండెంట్ ఎస్. రాహుల్ విధులు నిర్వర్తించారు.

## చోడవరం నియోజకవర్గంలో పెద్దఎత్తున ఆలయ నిర్మాణానికి ప్రతిపాదనలు : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, మే 5, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల నిర్మాణానికి అభివృద్ధికి కృషి జరుగుతుంది. దానిలో భాగంగా చోడవరం నియోజకవర్గంలో గల చోడవరం బుచ్చయ్య పేట రావికమతం రోలుగుంట మండలాల్లో మండలాల్లో ఆలయాలు నిర్మాణానికి వాటి అభివృద్ధికి చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఇప్పటికే ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. దానిలో భాగంగా చోడవరం మండలం 30 దేవాలయాలు నిర్మాణానికి ప్రతిపాదించగా వాటిలో 13 దేవాలయాలకు ఆమోద లభించిందని ఎంఎల్ఏ ధర్మశ్రీ తెలిపారు. అలాగే బుచ్చయ్యపేట మండలంలో 33 దేవాలయాలకు ప్రతిపాదనలు పంపించగా వాటిలో 11 దేవాలయాలకు ఆమోదం లభించిందని అన్నారు. ఇక రావికమతం మండలంలో 17 దేవాలయాలకు ప్రతిపాదనలు పంపించగా వాటిలో 7 దేవాలయాలకు ఆమోదం లభించిందని చెప్పారు. అలాగే రోలుగుంట మండలంలో 27 దేవాలయాలకు ప్రతి పాదనలు పంపించగా వాటిలో 19 దేవాలయాలకు ఆమోదం లభించిందని చెప్పారు.వీటిలో పలు దేవాలయాలు ఎస్సీ, బిసి, ఎస్టి కాలనీలలో నిర్మిస్తున్నామన్నారు.

## ఆర్ అండ్ బి కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలని సిపిఐ డిమాండ్

### చోడవరం ఫారెస్ట్ కార్యాలయం వద్ద రాస్తారోకో, నిరసన



చోడవరం, మే 5, ప్రభాతవార్త

బి.ఎన్.రోడ్డు వెంకన్నపాలెం నుండి నర్సీపట్నం వెళ్లే వరకు పూర్తిగా పెద్ద పెద్ద గోతులతో నిరంతరం ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. చాలా సందర్భాల్లో ఆర్ అండ్ బి అధికారులకు గాని, స్థానిక శాసనసభ్యుడు తెలియజేసిన కనీసం గోతులు పూడ్చే కార్యక్రమం కూడా చేయకపోవడం స్థానిక శాసనసభ్యుడు చేతకానితనమని తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేయాలని కనీసం కాంట్రాక్టర్‌పై నేటికీ చర్యలు చేపట్టకపోవడం దీనికి నిదర్శనంగా ఉందని వెంకన్నపాలెం నుండి చోడవరం వచ్చే మార్గమధ్యంలో రెండు బైకులు ఢీకొని ఇరువురు కూలీలు ఉండగా వాటిని గోతులు కూడా నిర్మించడంలో అధికారులు, స్థానిక శాసనసభ్యులు పట్టించుకునే పరిస్థితి లేదని చాలా సందర్భాల్లో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆర్ అండ్ బి అధికారులు గాని దానికి శాసనసభ్యులు గాని ఏటువంటి స్పందన లేకపోవడం ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని స్థానిక శాసనసభ్యుడు వెంటనే చర్యలు చేపట్టి రోడ్లు మరమ్మత్తులు చేయాలని కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టి కాంట్రాక్ట్ రద్దుపరిచి వేరే కాంట్రాక్టర్‌కు మంజూరు చేసేలాగా చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. స్థానిక శాసనసభ్యులు ఆర్ అండ్ బి అధికారుల మీద, రోడ్డు కాంట్రాక్టర్‌పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో స్థానిక ఎమ్మెల్యేని చోడవరం నియోజకవర్గంలోకి అడుగుపెట్టకుండా నిలుపుదల చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి మహేష్, పల్లం వెంకటరావు, దొడ్డి గణేష్, సూరిశెట్టి జగదీష్, గజ్జ కృష్ణ ఈశ్వరరావు, ప్రసాదు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతం కళాశాలలో 3డి ప్రింటింగ్ కార్యశాల



మాధవధార, మే 5, ప్రభాతవార్త

స్థానిక విజయనగరం పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో 3డి ప్రింటింగ్‌పై కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలకు సెంచూరియన్ విశ్వ విద్యాలయం, మెకానికల్ విభాగాధిపతి డా.ఎస్.వి. ఎస్.కె.దీపక్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 3డి ప్రింటర్ పనిచేసే విధానం, దాని ముఖ్యమైన డిజైనింగ్, సాఫ్ట్‌వేర్ గురించి ఏ విధంగా అధ్యయనం చేయాలని దానిని ఏ విధంగా ప్రింట్ చేయాలో వివరించారు. భవిష్యత్తులో 3డి ప్రింటర్‌కి ఉన్న ఆవశ్యకతను ఆ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా మెకానికల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం పూర్తి చేసుకున్నటువంటి విద్యార్థులు బహూకరించిన కొత్త 3డి ప్రింటర్‌ను డా.దీపక్ కుమార్, కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ సెంచూరియన్ యూనివర్సిటీతో మా కళాశాలకు ఎంతో కాలం నుండి విడదీని అనుబంధం ముడిపడి ఉందని, త్రీడీ ప్రింటింగ్‌పై కార్యశాల జరుగుతున్నందుకు ఆనందంగా ఉందని, అలాగే ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా.దీపక్‌కుమార్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ 3డి అనే పదం గురించి అర్థం వివరిస్తూ 3డి అంటే మూడు కొలతలు కలిగిన ఒక ఆకృతి మాత్రమే కాదని, దీనికి విశ్వంతో ఒక బంధం ముడిపడి ఉందని, ఈ త్రీడీ అనగా మూడు విషయాల సమ్మేళనం అని వివరిస్తూ మొదటిది పదార్థం దాని యొక్క మూడు స్థితులు, రెండోది ప్రదేశం దాని యొక్క మూడు కొలతలు, మూడోది కాలం దాని యొక్క మూడు రూపాలు అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం బుద్ధపౌర్ణమి రోజున జరుగుతున్నందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్. వెంకటలక్ష్మి మాట్లాడుతూ సీతం కళాశాల డిప్లమా విద్యార్థులు, సెంచూరియన్ యూనివర్సిటీలో జాబ్ ట్రైనింగ్ నిమిత్తం ఎలక్ట్రికల్ వాహనాలపై శిక్షణ తీసుకున్నారని, ఈ శిక్షణ డా.దీపక్ కుమార్, వారి సహాయకుల ఆధ్వర్యంలో జరిగినందుకు ఎంతో ఆనందమని గుర్తు చేసుకున్నారు. ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## శ్రీపైడిమాంబ కళానికేతన్ 25వ వార్షికోత్సవ ప్రత్యేకసంచిక ఆవిష్కరణ



మాధవధార, మే 5, ప్రభాతవార్త

స్థానిక సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ పైడి మాంబ కళానికేతన్ ఆధ్యాత్మిక సంస్థ రజతోత్సవ సంబరాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈసందర్భంగా జ్ఞానభేరి పత్రిక రజతోత్సవ సంచిక ఆవిష్కరణ సంపాదకులు ఆర్.సూర్య ప్రాత్రో చేతుల మీదుగా చేయబడినది. పైడితల్లి విజయనగర పురప్రజల ఇలవేల్పు ఈ ఉత్సవం సీతమ్ కళాశాల ప్రాంగణంలో జరుగుట ఎంతో శుభ ప్రదమని కళాశాల సంచాలకులు మజ్జి శశిభూషణరావు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ పేర్కొన్నారు. ఈ సంబరాలలో కళాశాల ప్రిన్సిపల్ డివి రామమూర్తి, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటలక్ష్మి, కళాశాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంబరం సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల లో జరుగుట పట్ల తమ హర్షం వ్యక్తం చేస్తూ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి, కళాశాల ఛైర్మన్ బొత్స సత్యనారాయణ తమ సందేశాలను పంపారు.

## ప్రైవేట్ ఆసుపత్రిని ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి




మాడుగుల, మే 5, ప్రభాతవార్త

రాజీవ్ నగర్ దువ్వాడలో ఏర్పాటు చేసిన డాక్టర్ మోహన్ ఆర్థో అండ్ స్పైన్ సెంటర్ విశాఖ (ఆసుపత్రిని) రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఎముకలు, కీళ్లకు సంబంధించిన ఈ ఆసుపత్రి అత్యాధునిక వైద్య సౌకర్యాలతో నిర్మించి అందరికీ అందు బాటులో ఉంచడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి వారిని సన్మానించారు. ఈ కార్య క్రమంలో పెందుర్తి శాసన సభ్యులు అదీప్ రాజ్, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, ఆసుపత్రి ఎండి డా.చొప్పా మోహన్, డా.సంతోష్ మేయర్ హరి వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాల కారణంగానే హత్య

### చింతపల్లి అదనపు ఎస్పి ప్రతాప్ శివకిశోర్



చింతపల్లి, మే 5, ప్రభాతవార్త

భూ తగాదాలు కారణంగా ఒక గిరిజనుడు ఓ గిరిజన వృద్ధురాలిని హతమార్చాడని స్థానిక ఎఎస్పి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. హత్య చేసిన నిందితుడుని శుక్రవారం చింతపల్లి పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు చూపించి సంఘటనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. జికె.వీధి మండలం, ధారకొండ పంచాయితీ, కొత్తూరు గ్రామం, రెండు రేవుల వీధికి చెందిన గడుతూరి నాగేశ్వరరావుకు ధారకొండ కాలనీకి చెందిన గడుతూరి వలసమ్మ(58)కు గత కొంత కాలంగా భూతగాధాలు ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని ఫిబ్రవరిలో పాడేరు సబ్ కలెక్టర్ వారికి ఆమె పిర్యాదు చేసిందన్నారు. గ్రామంలో గత నెల 29న, జరిగిన డి-నమూనా పట్టాల విషయమై గ్రామ సభ నిర్వహించగా తన భూమి సమస్యలను విఆర్వో దృష్టికి ఆమె తీసుకు వెళ్లిందన్నారు. నాగేశ్వరావు కుమార్తె ధారమల్లేశ్వరికి చెందిన పెన్షన్ సొమ్ము వలసమ్మ తమ్ముడు వాడుకున్నాడన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని నాగేశ్వరావు ఆమె మీద కక్ష పెంచుకొని ఎలాగైనా హతమార్చాలనుకు న్నాడన్నారు. గత నెల 30న వలసమ్మ ఒంటరిగా జీడి తోటలో పని చేస్తుండగా అది గమనించిన నాగేశ్వరరావు పదునైన కత్తితో ఆమెపై దాడి చేసాడన్నారు. అది గమనించిన ఆమె పరుగెత్తే ప్రయత్నం చేసినప్పటికీ ఆమెపై అతడు మెడ, దవడ, నుదురు, తలపైన విచక్షణారహితంగా నరికి హతమార్చా డన్నారు. అతడు హత్య చేయడాన్ని చూసిన కొంతమంది వ్యక్తులను చూసి హతుడు అడవిలోకి పారిపోయాడన్నారు. హత్య జరిగిన నాడే సీలేరు పోలీస్ స్టేషన్‌లో వలసమ్మ కుమారుడు రాజ్ కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 4న జికె వీధి సిఐ నేతృత్వంలో సీలేరు ఎస్ఐ, సిబ్బంది నిందితుడ్ని అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జికె వీధి సిఐ అశోక్ కుమార్, సీలేరు ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది అచ్చుతరావు, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన 2వ వార్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి



భీమునిపట్నం, మే 5, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డు రాజలింగం పేట గ్రామంలో గ్రామ దేవత శ్రీ దుర్గాలమ్మా తల్లి పండుగ మహోత్సవాలు సందర్భంగా రాజలింగంపేట యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో సుమారు 14 గ్రామాల నుండి 52 టీమ్స్ పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ ఫైనాన్స్‌లో 4వ ప్లేస్‌లో రాయపాలెం టీమ్ గెలిపోందగా 3వ ప్లేస్ అగ్రహారం టీమ్, 2వ ప్లేస్‌లో గొల్లలపాలెం టీమ్, 1వ ప్లేస్‌లో రాజలింగం పేట యూత్ టీమ్ గెలిపోందారు. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిధిగా 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి తనయుడు 2వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి విచ్చేశారు. ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన ప్రైస్ ట్రోపీలను శిల్లా వంశీ రెడ్డి చేతులు మీదుగా మొదటి విజేతగా గెలిచిన రాజలింగంపేట టీమ్‌కు ట్రోఫీతో పాటుగా రూ.15వేలు నగదు, 2వ విజేతగా గోల్లలపాలెం టీమ్‌కు బూర దుర్గరావు, రాజలింగం పేట గ్రామస్థులు పళ్ళ పైడయ్యా, (పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, నరసన్నపేట) చేతులు మీదుగా ట్రోఫీతో పాటుగా రూ.1000వేయి నగదు, 3వ విజేతగా గెలిచినవారికి కర్రీ బుజ్జి, బూర రామారావు చేతులు మీదుగా ట్రోఫీతో పాటుగా రూ.5వేలు బహుమతి, 4విజేతగా ఉన్నవారికి ట్రోఫీతో పాటుగా రూ.3వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బూర వెంకటప్పారావు, పెసలా రమేష్, పీతల రాజారావు, పెసల సురేష్, పెసల రాజు, బూర సురేష్, పీతల వెంకటేష్, బూర శైలు, బూర కళ్యాణ్, కర్రీ లోకేష్, కర్రీ తేజ, బూర జగదీష్, బూర సాయిరాం, పీతల వెంకటేష్ తదితర యువకులు పాల్గొన్నారు.

## పాండ్రంగి గ్రామంలో స్వర్గీయ గురుస్వామి ఆకెళ్ళ నరసింహమూర్తికి ఘన నివాళి



పద్మనాభం, మే 5,ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న పాండ్రంగి పంచాయితీలో ఇటీవల అకాల మరణం చెందినగురు స్వామి ఆకెళ్ళ నరసింహ మూర్తికి చిత్రపటానికి అయ్యప్ప భక్తులు ఘన నివాళిని అర్పించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి పక్క రాష్ట్రాల నుండి అయ్యప్ప మాల ధారణ కోసం ప్రతి సంవత్సరం స్వర్గీయ ఆకెళ్ళ నరసింహమూర్తి గురుస్వామి వద్దకు వచ్చే వారిని అటువంటి గురుస్వామి అకాల మరణం చెందడం అయ్యప్ప భక్తులకు తీరనిలోటుని సంతాప సభలో అయ్యప్ప భక్తులు తెలిపారు. ఈ సభలో పాండ్రంగి గ్రామ అయ్యప్ప పీఠం గురు స్వామిలు బూర్లి సత్యం, కొలగాని సూరిబాబు ఆధ్వర్యంలో స్వామి లందరు పాల్గొ న్నారు. పిఠాధిపతులు షిడం నారాయణప్పుడు, బొబ్బిలి సంతు, పిన్నింటి రామకృష్ణ, పిన్నింటి రమణ, మహంతి అప్పలనాయుడు, మహంతి శ్రీనివాస్‌రావు, అలుగోలు బ్రహ్మం మచ్చ రాము, అమూజూరి రామకృష్ణ మొదలుగు స్వాములు పాల్గొని ఆకెళ్ళ నరసింహమూర్తి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.



## 12న పద్మనాభం కుంతీ మాధవస్వామి ప్రధమ చందనోత్సవ కార్యక్రమం

పద్మనాభం, మే 5, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలంలో పద్మనాభం గ్రామంలో వెలిసిన శ్రీ కుంతీ మాధవ స్వామి ప్రధమ చందనోత్సవ కార్యక్రమం పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు ఆధ్వర్యంలో జరుగునని అనంత పద్మనాభ స్వామి భక్తమండలి దేవాలయ కార్యనిర్వహణ అధికారి తెలిపారు. ఈ ప్రధమ చందనోత్సవ కార్యక్రమం ఈ నెల 12న ఉదయం 5గం.కు జరుగునని కార్యక్రమానికి మాధవ స్వామి భక్తులందరూ విచ్చేసి కనులారా వీక్షించి స్వామి చల్లని ఆశీస్సులు పొందగలరని కోరారు.

## శేరీఖండంలో శ్రీ షిర్డీ సాయి ధ్యాన మందిరం వద్ద భారీ అన్న సంతర్పణ



పద్మనాభం, మే 5, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం శరీకాండం గ్రామపంచాయితీలో కొలువైన శ్రీ షిరిడి సాయినాధుని ఆలయ 13వ వార్షికోత్సవం ఆలయ ట్రస్ట్ చైర్మన్ సంగు శ్రీను ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా జరిగినది. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 6గం.ల నుండి విశేష పూజ కార్యక్రమాలు, పంచామృత అభిషేకం కాగడ హారతి, విభూది అభిషేకం జరిగాయి. అనంతరం పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అందరినీ అలరించాయి. మధ్యాహ్నం 12గం.ల నుండి ఆలయ ప్రాంగణం వద్ద భారీ అన్నసంతర్పణ కార్యక్రమం 2 వేల మందికి జరిగింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు శిరిడి సాయి భక్తులు తండోపతండాలుగా వచ్చి స్వామి తీర్థ ప్రసాదాలతో పాటు సాంస్కృతి కార్యక్రమాలను తిలకించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తమండలి అన్ని ఏర్పాట్లు చేశారు.

## 7న మే డే వారోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు



భీమునిపట్నం, మే 5, ప్రభాతవార్త

భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో మే డే వారోత్సవాల్లో భాగంగా సంస్కృత సంబరాలు 7తేదీ ఆదివారం అంబేద్కర్ జంక్షన్‌లో జరగనున్నాయి. సాయంకాలం నాలుగు గంటలకు ప్రదర్శన, అనంతరం కళా ప్రదర్శనలు ప్రజానాట్య మండల వారిచ్చే గురజాడ నాటిక, ఉత్తరాంధ్ర జానపద గాయకులు బొట్ట తౌడుచే జానపద గీతాలు, చిప్పాడ పంచాయితీ ఆశిపాలెం వారిచే శ్రీ సుత్తమ్మ తల్లి తప్పిట గుళ్ళు బృందం, నగరపాలెం వారిచే శ్రీరామ కోలాట బృందం, సిఐటియు వారిచే అభ్యుదయ గీతాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించబడును. కావున కార్మికులు ప్రజలు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని, భీమిలి సిఐటియు జోన్ అధ్యక్షులు ఆర్.ఎస్.ఎన్. మూర్తి, జోన్ కార్యదర్శి రవ నర్సింగ్‌రావు, జోన్ అధ్యక్షులు ఎస్.అప్పలనాయుడు తెలిపారు.

## స్వతంత్ర సమరయోధులను స్మరించుకోవడం మన బాధ్యత : ఓపిజిఎల్

హుకుంపేట, మే 5, ప్రభాతవార్త

స్వతంత్ర సమరయోధులను స్మరించుకోవడం ఆదివాసి బిడ్డలుగా మన బాధ్యత అని ఓపిజిఎల్ వ్యవస్థాపకులు చెండా ఏలియా కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధుడు మర్రి కామయ్య 64వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి బిడ్డగా స్వతంత్ర పోరాటంలో ముఠాదారి వ్యవస్థపై పోరాడి బ్రిటిష్ పాలకుల సైతం అల్లూరి వెంట పోరాడిన మర్రి కామయ్య వంటి వీరులు గిరిజన బిడ్డ కావడం ఆదివాసులకు ఎంతో ఆనందకరమన్నారు. హుకుంపేట మండలం గరుడపల్లిలో మర్రి కామయ్య జన్మస్థలం అయినప్పటికీ ఉద్యమకారుడైనప్పటికీ బుద్ధిగ అనుసరించి ప్రజలకు వ్యసనాలు నుండి దూరం కావాలని బోధించి ప్రభుత్వ ముఠాదారులపై తిరగబడేలా దళాని రూపొందించుకున్న బహు వ్యూహకర్త అని కొనియాడారు. ప్రజల గుండెల్లో చరగని ముద్ర వేసుకున్న మర్రి కామయ్య వంటి ఎందరో మహానుభావులు త్యాగబలంగా వచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రం భూమి నీరు అడవి మొదలగు ప్రకృతి సంపద మన కళ్ళముందు కాకుండా పోతుందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తు చేశారు. మర్రి కామయ్య త్యాగానికి గుర్తుగా మే 5న కామయ్యపేటలో గతారీలుగా వర్ధంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి గిరిజన జరుపుకోవాలని కోరారు. మాజీ ఉపాధ్యక్షులు బొర్గం అప్పారావు హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడు ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జండా కేశవరావు డీఎల్ఓ రాష్ట్ర అధ్యక్షులు రంజిత్ కుమార్ ఎస్.మాణిక్యం భీమారావు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు న్యాయం జరగాలంటే టిడిపి వెంట నడవాలి

### జిల్లా మత్స్యకార విభాగ అధ్యక్షులు గోసల

నక్కపల్లి, మే 5, ప్రభాతవార్త



తెలుగు దేశం పార్టీతోనే మత్స్య కారులకు న్యాయం జరుగు తుందని అనకాపల్లి జిల్లా మత్స్య కార విభాగపు అధ్యక్షుడు గోసల చినతాతారావు, పాయకరావు పేట టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బొందు కాశీ విశ్వనాథంలు సంయుక్తంగా మత్స్యకారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నక్కపల్లి నూకాలమ్మ గుడి ఆవరణలో జరిగిన మత్స్యకారుల ప్రతినిధుల సమావేశంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పెద్దఎత్తున చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గోసల చిన తాతారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మత్స్యకారులను చినచూపు చూస్తుందని, టిడిపిలోనే మత్స్యకారులకు మేలు జరుగుతుందన్నా రు. గ్రామ స్థాయిలో టిడిపిని బలోపేతం చేయాలని ప్రతి ఒకరిని కోరారు. తెలుగుదేశం పార్టీతోనే మత్స్యకారుల సంక్షేమం, రాజకీయ అభివృద్ధి ఉంటుందని వారు అన్నారు. మత్స్యకారులంతా ఐక్యత కలిగి, మాజీ ఎమ్మెల్యే అనిత గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో నక్కపల్లి తెలుగు యువత అధ్యక్షులు పిక్కి రాం బాబు, జిల్లా బిసిసెల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరిపిల్ల అప్పలరాజు, గరికిన సింహాద్రి, ఎం.పి.టి.సి మెరుగు నాగేశ్వరరావు, పి.సత్తియ్య, పెంటకోట ఎం.పి.టి. సి కె.లక్ష్మణ్, గంపల అప్పన్న, పీక్కి గంగరాజు, పిక్కి కోదండరావు, దేవుడు, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధుడు కామ్రేడ్ మర్రి కామయ్య వర్ధంతి



హుకుంపేట, మే 5, ప్రభాతవార్త

దండకారణ్య విమోచన సమితి (డిఎల్ఓ) ఆధ్వ ర్యంలో హుకుంపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓపిజిఆర్ వ్యవస్థాపకులు, డిఎల్ ఓ జాతీయ అధ్యక్షులు చెండా ఏలీయా, ఓపిజి ఆర్ మాజీ ప్రధాన కార్యదర్శి బొరగం అప్పారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చెండా కేశవ్‌రావు, డిఎల్ఓ రాష్ట్ర అధ్యక్షులు పి.రంజిత్ కుమార్, డిఈఓ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మాణిక్యం, డిఈఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిల్లో భీమరాజు, డిఎల్ఓ జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి భీమేశ్వర్ రావ్, డిఈఓ రాష్ట్ర ఫైనాన్స్ కార్యదర్శి ఎం.రాజబాబు, డిఎస్ఓ రాష్ట్ర ఇంచార్జ్ నన్ని జాన్ డిఎల్ఓ సభ్యులు కంబా భానుమూర్తి, అల్లంగి ప్రసాద్, జగ్గందొరా బొంజుబాబు, గొల్లోరి అర్జున్, వంతల బలరాం ఇతర విద్యార్థులు హాజరై కామ్రేడ్ మర్రి కామయ్య పూలదండలతో నివాళులర్పించారు.

## రహదారి భద్రతపై అవగాహన



కోటవురట్ల, మే 5, ప్రభాతవార్త

కోటవుట్ల మండలంలో వైఎస్సార్ క్రాంతి పదం డిఆర్‌డిఎ వారి ఆధ్వర్యంలో కే.వెంకటాపురం ఎండపల్లి పంచాయితీలలో స్థానిక డ్వాక్రా మహిళల సహకారంతో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కే.వెంకటాపురం, ఎండపల్లి పంచాయితీలో వీధి వీధి తిరిగి ప్రజలలో రహదారి భద్రతపై చైతన్య పరిచే కార్యక్రమానికి నాంది పలికారు. ఏపీఎం రమణకుమారి, సీసీ దేవతరెడ్డి, అప్పలకొండ, రామలక్ష్మి, లోవలక్ష్మి, మైలపల్లి ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నమ్మి అప్పలరాజు పుట్టినరోజు వేడుక



నక్కపల్లి, మే 5, ప్రభాతవార్త

భారతీయ యాదవ మహాసభ నియోజకవర్గ అధ్యక్షులు అల్లు తాసు ఆధ్వర్యంలో భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు నమ్మి అప్పలరాజు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా పలు కార్యక్రమంలో నిర్వహించారు. అభిమానులతో తరలివెల్లి శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా దుర్గాదేవి అమ్మవారు పార్వతీ పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ట





యలమంచిలి, మే 5, ప్రభాతవార్త

యలమంచిలి మండలంలోని పిఎన్ఆర్ పేట బయ్యవరం గ్రామాలలో దుర్గాదేవి అమ్మవారు పార్వతీ పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎన్ఆర్ పేట సర్పంచ్ దంపతులు గొన్నాబత్తుల శివ లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం అన్న సమరాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తుల పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదన్న స్వీకరించారు. అనంతరం రాష్ట్రస్థాయి గుర్రప్ప పందాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తిలకించేందుకు నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు భారీగా పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి గుర్రపు పందాలు పోటీల్లో ప్రథమ స్థానం రామన్న పాలానికి చెందిన విక్రమ్ గుర్రం ప్రథమ స్థానం గెలుపొందింది. ద్వితీయ స్థానంలో దేవరపల్లి గ్రామానికి చెందిన చెర్రీ గుర్రం గెలుపొందింది తృతీయ స్థానంలో దేవరపల్లి గ్రామానికి చెందిన సాయి గుర్రం గెలుపొందింది. ఈ గుర్రం పందెం పోటీల్లో సుమారు 13 గుర్రాలు పోటీల్లో పాల్గొన్నాయి. గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ గొన్న బత్తుల నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ గెంజి శ్రీను, శేఖర్ ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు రూరల్ ఎస్సై సన్నీబాబు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పార్వతీ పరమేశ్వరులు విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా అన్న సమారాధన

యలమంచిలి, మే 5 ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో పద్మరాజుపేట బయ్యవరం గ్రామంలో శ్రీ దుర్గాదేవి అమ్మవారు పార్వతీ పరమేశ్వరులు విగ్రహ ఆవిష్కరణలో యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయబాబు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాంద్రుకోట చిరంజీవి తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు గొన్నబత్తుల నాగేశ్వరరావు (శేషు) మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి రాజు క్లస్టర్ ఇన్‌చార్జ్ ఇత్తంశెట్టి సన్యాసినాయుడు మాజీ సర్పంచ్ జీ.శ్రీనివాసరావు, సత్తిబాబు, బాబురావు యూనిట్ ఇన్‌చార్జి రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న పాసు పుస్తకాల పంపిణీ



నర్సీపట్నం, మే 5, ప్రభాతవార్త

రోలుగుంట మండలం శివారు ఎంకే పట్నం పంచాయితీ పరిధిలో కొర్రుప్రోలు పెద్దపేట రెవెన్యూలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన రీ సర్వేలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు కొర్రుప్రోలు రెవెన్యూలో 162 పాసు పుస్తకాలు పెద్దపేట రెవిన్యూలో 122 పాసు పుస్తకాలు లబ్ధిదారులకు అందజేశారు. కొర్రుప్రోలు 50 పెద్దపేటలో 70 పాస్ పుస్తకాలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. త్వరలోనే పెండింగ్ ఉన్న పాస్ పుస్తకాలు లబ్ధిదారులకు అందేలా చేస్తానని వీఆర్వో రాజులమ్మ తెలిపారు. వీఆర్వో రాజులమ్మ సర్వేలు వాలంటరీ గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

## నాగబాబు పర్యటనను విజయవంతం చేయాలి

### జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరసూర్యచంద్ర



నర్సీపట్నం, మే 5, ప్రభాతవార్త

ఈ నెల 7న యలమంచిలి జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి వస్తున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు పర్యటనను విజయవంతం చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ 7న యలమంచిలి నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని నాగరాజు ప్రారంభించనున్నారన్నారు. ముందుగా అనకాపల్లి పార్టీ కార్యాలయం నుంచి నాగబాబు భారీ ర్యాలీతో హరిపురం గ్రామం చేరుకొని అక్కడ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం బహిరంగ సభలో మాట్లాడతారన్నారు. ఈ సభలో వైసిపి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో పాల్పడిన అవినీతిపై మాట్లాడటం జరుగుతుందన్నారు. కావున నర్సీపట్నం నియోజకవర్గంలోని నాయకులు, సైనికులు, వీర మహిళలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ పాల్గొన్నారు.

## సృజన వాణి ఆధ్వర్యంలో ఈనెల 7న పాలిసెట్ మాక్ టెస్ట్



మాడుగుల, మే 5, ప్రభాతవార్త

సృజనవాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల ఏడో తేదీన పాలి సెట్ మార్క్ టెస్ట్ నిర్వహించను న్నట్టు సంస్థ ప్రతినిధులు గ్యానీ, రామారావులు శుక్రవారం సాయం త్రం తెలిపారు. ప్రతి సంవత్సరం పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఈ సంస్థ విద్యార్థులకు సరైన కెరీర్ గైడెన్స్ ద్వారా జీవితంలో త్వరగా స్థిరపడతారన్న ఉద్దేశ్యంతో గత ఏడు సంవత్సరాలుగా నుండి పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ అందిస్తుంది. విశాఖపట్నం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గల అర్హులైన పదో తరగతి విద్యార్థులకు ఈ శిక్షణ అందిస్తున్నారు. దానిలో భాగంగా ఈ సంవత్సరం కూడా సృజనవాణి పాలిసెట్ కోచింగ్ గత నెల 17వ తేదీ నుంచి ఈనెల 8వ తేదీ వరకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈనెల 7వ తేదీన మోక్ టెస్ట్ నిర్వహిస్తుంది. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వబడును. విద్యార్థులు తమ పేరును గూగుల్ ఫారంలో ముందుగా నమోదు చేసుకో వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతంలో మాడుగుల మండలం వీరవిల్లి గ్రామం సృజనవాణి కార్యా లయంలో ఈ పాల్ సెట్ మార్క్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందించబడు నని చెప్పారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
శనివారం, 06 మే 2023

# ఆవుదూడను హతమార్చిన పులి

## భయాందోళనలో ప్రజలు



**శృంగవరపుకోట, మే 5 ప్రభాతవార్త :** గత ఏడాదిగా ఎస్.కోట మండలంలో పలు ప్రాంతాల్లో పులి సంచరించిన సంగతి అందరికీ తెలిసిందే .ఏడాది కాలంలో పెధఖండేపల్లి గ్రామ పరిదిలో గొర్రెల మందపై పులి దాడి చేసి రెండు గొర్రెలను హతమార్చింది. అలాగే బొడ్డవర గంటికొండ అటవీ రిజర్వు ఫారెస్ట్ పరిధిలో ఒక ఆవును హతమార్చింది. అదేవిధంగా తాటిపూడి పరిదిలో ముషిడిపల్లి ప్రాంతంలో ఒక ఆవుదూడను పులి హతమార్చింది. అదేవిధంగా శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని భర్తాపురం గ్రామంలో పులి దాడి ఘటనలో ఒక ఆవుదూడ మృతి చెందింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు కాంద్రేగుల సూరిబాబు తమ పొలంలోని కళ్లాలు వద్ద ఎప్పటిలాగే పశువులను కట్టి ఉంచి ఇంటికి వెళ్లి పోయాడు. అనంతరం శుక్రవారం ఉదయం సూరిబాబు తమ కళ్లాలు వద్దకు వెళ్ళి పశువులను మేతకు తోలుకెళ్ళేందుకు చూసేసరికి అందులో ఆవుదూడ కనిపించలేదు. దీంతో సూరిబాబు కళ్లాలు పరిసర ప్రాంతాల్లో ఆవుదూడ కోసం వెతుకుతుండగా ఒక చెరుకుతోటలో ఆవుదూడ కళేబరం కనిపించింది. ఆవుదూడ మెడకింద భాగం నుంచి మొత్తం పులి తినేసింది. ఈవిషయాన్ని సూరిబాబు గ్రామస్తులకు తెలియజేసి అనంతరం ఎస్.కోట అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఎస్.కోట అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి రవికుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడున్న పులి అడుగు జాడలను గుర్తించి పులి దాడిలో ఆవుదూడ మృతి చెందినట్లు నిర్ధారణకు వచ్చారు. ఈమేరకు మృతి చెందిన ఆవుదూడకు పశువైద్యాది కారి పోస్టుమార్టం పరీక్షలు నిర్వహించారు. ఈవిషయమై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని అలాగే సిబ్బందితో ఈ ప్రాంతంలో రెండు రోజుల పాటు పహర నిర్వహిస్తామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ రేంజ్ అధికారి రవికుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, కార్యదర్శి బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌కు ఎరువులు, విత్తనాలు అందించాలి



**పాచిపెంట, మే 5 ప్రభాతవార్త :** వచ్చే ఖరీఫ్ సీజనకు ఎరువులు విత్తనాలు పూర్తిస్థాయిలో రైతులు అందే విధంగా చర్యలు చేపట్టాలని మాతమూర్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎస్. సింహాచలం సలహా మండల సభ్యులు బోను ధనుంజయరావు వ్యవసాయ అధి కారికి కోరారు. మండలంలో మాతు మూరు రైతు భరోసా కేంద్రంలో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల మొదటి శుక్రవారం రైతుభరోసా కేంద్రాలలో జరుగుతున్న గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో భాగంగా మాతుమూరు భరోసా రైతు భరోసా కేంద్రంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు ధనంజయరావు మాట్లాడుతూ గత సంవత్సరాని కంటే భిన్నంగా మరింత జాగ్రత్తగా రైతులకు సహాయ సహకారాల అందాలని ఎట్టి పరిస్థితుల్లో ఎరువులు విత్తనాల కొరత రాకుండా చూడాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ ఈ ఏడు ఇప్పటికే యూరియా డిఎపి తెప్పించడం జరిగిందని గ్రామంలో చిరు ధాన్యాల విస్తరణకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామని రైతులు కేవలం రసాయన ఎరువుల మీద మాత్రమే ఆధారపడకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రకృతి సేద్యం వైపు మళ్ళాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాచిపెంట మండలానికి 1641 టన్నుల యూరియా 301 టన్ను డి ఏ పి 883 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు 363 టన్నుల పొటాష్ ఖరీఫ్ మరియు రబీ కి అవసరమని వెయ్యి టన్నుల యూరియా 170 డిఏపి 70 టన్నుల పొటాష్ 150 టన్నుల కాంప్లెక్స్ ఎరువులను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని అలాగే 80 క్వింటాళ్ల పచ్చి రొట్ట విత్తనాలు 750 క్వింటాళ్ల వరి విత్తనాలు 60 క్వింటాళ్ల చిరుధాన్యాలు సిద్ధం చేశామని ఎరువులకు విత్తనాలకు ఎలాంటి కొరత ఉండదని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులు

# పేద రైతులకు సహకరించడం లేదు




**వేపాడ, మే 5 ప్రభాతవార్త :** వెన్యూ అధికారులు నిబంధనల పేరుతో పేదలను వదిలి పెద్దలకు సహకరిస్తు న్నారని తద్వారా ప్రభుత్వ పథకాలు అందక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఈర్లీ సన్యాసి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్ర వారం వేపాడ మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ డి.సత్యవంతుడు అధ్యక్షతన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందు కూరి రఘురాజుల ఆధ్వర్యంలో వేపాడ మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సన్యాసి నాయుడు మాట్లాడుతూ నిబంధనలు లే అవుట్ యజమానులకు ఒక విధంగా పేదలకు వేరే విధంగా ఉంటాయా అంటూ నిలదీశారు. దశాబ్దాల తరబడి సాగు చేసుకుంటున్నా పేద రైతుల ఇనాం భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం లేదని అవే ఇనాం భూములు లేఔట్ యజమానుల చేతుల్లోకి వెళ్లేసరికి వారికి పట్టాదారు పాసుపుస్తకాలు వన్ బిలు రెవెన్యూ అధికారులు ఎలా ఇస్తున్నారని ఆయన నిలదీశారు. అందుకు ఎమ్మెల్సీ రఘురాజు స్పందిస్తూ ఈ సమస్య జిల్లా వ్యాప్తంగా ఉందని దీనిపై ఈ ప్రాంత రైతులు వస్తే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే వావిలపాడు సర్పంచ్ బీల రాజేశ్వరి మాట్లాడుతూ మండల సమావేశాల్లో సమస్యను చెప్పిన పరిష్కారం కాలేదని, రెవెన్యూ అధికారులు కావాలనే సమస్యను సృష్టించడం వలన పేద రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తద్వారా గ్రామంలో తాము తిరగలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. జలజీవన్ మిషన్లో భాగంగా మంజూరైన నిధులతో ఇంటింటికి కొలాయి వస్తుందని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని, అయితే అధికారుల పర్యవేక్షణ లోపమో, గుత్తేదారు నిర్లక్ష్యమో తెలియదని, 20 నుండి 30 శాతం పనులు పూర్తికాక ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదని చిన్నగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు ,వావిలపాడు సర్పంచ్ రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. జెజెఎం పనులు 2024 జూలై నాటికి పూర్తి చేసి ప్రతి ఇంటికి కొళాయి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఈ విషయంలో సభ్యులందరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ఎమ్మెల్యే కె శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ సమావేశంలో మండల కేంద్రమైన వేపాడ నుండి వ్యాపార కేంద్రాలైన విజయనగరం విశాఖపట్నం, చోడవరం నకు బస్ సర్వీసులు నడపాలని జిల్లా మంత్రి ఆదేశించిన ఎందుకు నడపలేదని ఆర్టీసీ అధికారి ఏఎస్ నారాయణను జడ్పిటిసి ఎస్.అప్పారావు నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి, ఎంపీడీవో పట్నాయక్ తహసిల్దార్ కృష్ణంరాజు పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

**పనులు పూర్తి చేయండి.. నిధులు మంజూరుకు నేనే హామీ :**

శృంగవరపుకోట నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయల నిధులు పెండింగ్లో ఉన్నాయని దీనిపై ఇటీవల సీఎం జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడిన అనంతరం మొదట విడతగా నిధులు మంజూరయ్యాయని, రెండో విడతలో పూర్తి బకాయిలు మంజూరు అవుతాయని సభ్యులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ఎమ్మెల్యే శ్రీనివాసరావు తెలిపారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన నిధులతో సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆ వెంటనే నిధులు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పక్కా గృహాలు లేని లబ్ధిదారులకు 10 నుండి 30 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఎక్కడైనా ఉంటే తాసిల్దారు ఎంపీడీవో ,హౌసింగ్ అధికారులు సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అనంతరం తనకు ప్రతిపాదనలు అందిస్తే నిరుపేదలందరికీ పక్కా గృహాలు మంజూరు అయ్యేవిధంగా కృషి చేయగలరని సూచించారు.

# ప్రైవేటు పాఠశాలలో ఉచిత ప్రవేశాలు



**శృంగవరపుకోట, మే 5 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రైవేటు పాఠ శాలలో ఉచిత ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకో వాలని మండల విద్యాశాఖాధికారి పి.సత్య నారాయణ తెలిపారు. మండలంలో అయిదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు ప్రైవేటు పాఠశాలలలో ఉచిత ప్రవేశాలకు అర్హులని తెలిపారు.ప్రభుత్వం రెండవసారి నోటిఫికేషన్ జారీ చేసిందని ఆన్‌లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు



**కురుపాం, మే 5 ప్రభాతవార్త :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రజల ముంగిటకే అందే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. శుక్రవారం నీల కంఠాపురం పంచాయతీ పరిధి లోని నేడు జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికెళ్లి పథకాలు వివరిస్తు గిరిజనుల సమస్యలు ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఆమెకు గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు. మండలాధ్యక్షురాలు శెట్టి పద్మావతి, జడ్పీటీసి గొర్లి సుజాత, వైస్ ఎంపీపీ బిద్దిక అన్నజీ, నీలకంఠాయ సర్పంచ్ మన్మధరావు, కురుపాం వైస్ సర్పంచ్ షేక్ అదిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తున్న నవజీవన్



**సాలూరు, మే 5 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్‌లో ఎందరో పేద విద్యార్థు లకు వసతి, విద్యను అందిస్తున్న తిరు పతి నవజీవన్ ట్రస్ట్ అధ్యక్షులు కె.శ్రీధర్ ఆచార్య ఆర్థిక సాయంతో పట్టణ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న గర్భిణీ స్త్రీలకు పౌష్టి కాహారం అందిస్తున్నామని ఆర్గనైజర్ సిహెచ్ చిన్నమ్మలు (శాంతి) తెలిపారు. అందులో భాగంగా మొదటి శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 80 మంది గర్భిణీ మహిళలకు ఇంకా రోగులకు పౌష్టికాహారమైన భోజన సదుపాయం డాక్టర్ శాంతి కుమారి చేతుల మీదుగా అందించారు. అంతేకాకుండా నవజీవన్ ద్వారా ఎందరికో సహాయం చేస్తూ పేద విద్యార్థులకు, పేదలకు ఇలా భోజన సదుపాయం కల్పించడంలో ఆర్గనైజర్ చిన్నమ్మలు సేవలను అభినందనీయమని డాక్టర్ శాంతి కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రి హెడ్ నర్స్ రత్నకుమారి, నవజీవన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలి



**బాడంగి, మే 5 ప్రభాతవార్త :** మండలంలోని తెంటువలసలో జరిగిన వ్యవసాయ సలహా మండలి సమా వేశంలో మండల వ్యవసాయధికారి పాల్గొని ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కి కావా ల్సిన ఎరువులు, విత్తనాలు ముందస్తుగా ఉంచేటట్లు ఏర్పట్లు చేయడం జరిగిందని కావాల్సిన రైతులు సిబ్బంది సంప్రదించా లని కోరారు. పీఎం కిసాన్ 14వ విడత లబ్ది పొందాలంటే రైతు తప్పనిసరిగా ఇకెవైసి ఈ నెల 15 వ తేదీ లోపు చేయించుకోవాలని కోరారు. నేలసారం పెంచేందుకు పచ్చిరొట్ట విత్తనాలతో పాటు నవదాన్య కిట్‌లను అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు పెద్దింటి రామారావు పెదపల్లి సర్పెంచ్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కళ్యాణమస్తు నిధులు విడుదల




**పార్వతీపురం, మే 5, ప్రభాతవార్త :** జిల్లాలో జనవరి నుండి మార్చి త్రైమాసానికి సంబంధించి 340 మంది దంపతులకు రెండుకోట్ల 28 లక్షల 30 వేల రూపాయలు వైఎస్సార్ కళ్యాణమస్తు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టరు కార్యాలయంనుండి అధికారులు, లబ్దిదారులు వర్చువల్‌గా హాజరైనారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మీటనొక్కి డబ్బులను నేరుగా లబ్దిదారుల ఖాతాలలోనికి జమచేసారు. పెండ్లిచేసుకొని నూతన జీవితాన్ని ప్రారంభించిన దంపతులకు జిల్లా కలెక్టరు నిశాంత్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పేద తల్లి దండ్రులు తమ పిల్లలను చదివించి, వారి వివాహాన్ని గౌరవప్రదంగా జరిపించే తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ ఎస్.సి, ఎస్.టి., బి.సి. మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు" ద్వారా, ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు 'వైఎస్సార్ షాదీ తోఫా' ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదన్నారు. కనీసం పదవతరగతి చదివి, వధువుకి 18 ఏళ్ళు, వరునికి 21 ఏళ్ల నిండి వివాహం చేస్తుకున్న వధూవరులు వివాహమైన 30 రోజుల లోపు తమ దగ్గర్లోని గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందవచ్చునని తెలిపారు. దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయ్యాక ఫిబ్రవరి, మే, ఆగస్టు, నవంబర్‌లలో ఆయా త్రైమాసి కాలకు సంబంధించిన అర్హులైన లబ్దిదారుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని, రాష్ట్రంలోని మహిళలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో కులాంతర వివాహాలు చేసుకున్న వధువులకు వారి ఖాతాలోను, అదే కులంలో వివాహాలు చేసుకున్న వధువులకు వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయం జమ చేస్తోందని జిల్లా కలెక్టరు తెలిపారు. పట్టణానికి చెందిన లబ్దిదారులు మాట్లాడుతూ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ ప్రేమ వివాహం చేసుకున్నామని ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం కొత్త జీవితాన్ని ఆరంభించిన తమకు ఎంతో ఉపయోగకరమని సంతోషం వ్యక్తం చేసారు. పేద కుటుంబాలలో వివాహాలకు ప్రభుత్వం కళ్యాణమస్తు పథకం ద్వారా అందిస్తున్న నిధులు తమ కుటుంబాలను చాలా ఆదుకుంటుందని, కుమార్తె వివాహం తమ తల్లిదండ్రులకు భారం కాకుండా ప్రభుత్వం ఆదుకుంటుదన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ అధికారి కిరణ్‌కుమార్, వెలుగు ఎపిడి సత్యంనాయుడు, సాంఘిక సంక్షేమ అధికారి మహమ్మద్ జియాఉద్దీన్, వధూవరులు, వధువుల తల్లులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్



**బొబ్బిలి, మే 5 ప్రభాతవార్త :** పట్టణంలో 5, 6 సచివాలయంలను శుక్రవారం అకస్మాత్తుగా మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణరావు తనిఖీ చేశారు. ముందుగా సచివాలయ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. వార్డ్ అడ్మిన్ సెక్రటరీ, హుమినిటే సెక్రె టరీ వారికి వార్డుల్లో వచ్చిన ఫిర్యాదుల మేరకు నిరంతరం వార్డులో తిరగాలని, శానిటేషన్ వారికి రాబోవు వర్షకాలం దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు.

## ఏపీ మోడల్ స్కూల్లో

# 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**మక్కువ, మే 5 ప్రభాతవార్త:** మండలంలో గల ములక్కాయవలస ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్లో 2023 2024 ఆరవ తరగతి ప్రవేశాలకు దర ఖాస్తులు ఆహ్వానం పలుకుతున్నట్టు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎన్ స్వర్ణలత తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల9 వ తారీకు నుండి25వ తారీకు వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకో వచ్చని ఆమె అన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 75 రూపాయలు బిసి ఓసి విద్యార్థులు 150 రూపాయలు ఆన్‌లైన్‌లో రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా అన్నారు. ప్రవేశానికి పరీక్ష కేంద్రం జూన్ 11వ తేదీన పరీక్షా కేంద్రం ఏపీ మోడల్ స్కూల్ మునక్కాయవలసలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఉంటుందని అన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగులకు అన్యాయం

## – టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు



**భోగాపురం, మే 5 ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాలు, ఉపాధి అవకాశాలు లేక యువతకు,నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు విమర్శించారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల యువకులు, తెలుగుయువత ప్రతినిధులు, టిఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు, పార్టీ యువనాయకులతో కలిసి శుక్రవారం భోగాపురంలో మద్యం మత్తు వద్దు – ఉద్యోగాలే ముద్దు అనే నినాదంతో పార్టీ కార్యాలయం నుంచి భారీర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఉద్యోగ నియామకాల కు సంబంధించి హామీ ఇచ్చిన జగన్ ఆ హామీలన్నింటిని తుంగలో తొక్కారని అన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, అలాగే మెగా డిఎస్సి నిర్వహిస్తామని చెప్పిన జగన్ ఆచరణలో అమలుచేయలేదని అన్నారు. రాష్ట్రంలో యువకులు ,నిరుద్యోగులు ఇప్పటికైనా వైసిపి పాలన ఆంతరంగాన్ని తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజక వర్గ అధ్యక్షుడు పిన్నింటి కిషోర్, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు కొత్తకోట బాలకృష్ణ, తెలుగు యువత పూసపాటిరేగ అధ్యక్షుడు ఆకిరి జగదీష్, భోగాపురం మండల అధ్యక్షుడు సరగడ తోగుల్ రెడ్డి, నెల్లిమర్ల అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు,నగరపంచాయితీ అధ్యక్షుడు బయిరెడ్డి కల్యాణ్, డెంకాడ అధ్యక్షుడు బొండ కిరణ్,పార్లమెంటు తెలుగుయువత అధికార ప్రతినిధి చందక ఆనందరావు దితరులు పాల్గొన్నారు.

# పాలీసెట్ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలి

## ఏర్పాట్లపై సమీక్షించిన డీఆర్వో ఎం.గణపతిరావు



**విజయనగరం, మే5 (ప్రభాత వార్త) :** ఈ నెల 10న జిల్లా వ్యాప్తంగా జరిగే పాలిసెట్ ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని, తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం తన ఛాంబర్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరీక్షను సజావుగా జరిపించాలని సూచించారు. వైద్యారోగ్య, ఆర్టీసీ, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఆయా కేంద్రాలకు సరిపడా ఆర్టీసీ బస్సులు నడపాలని, వైద్యపరమైన సదుపాయాలు సమకూర్చుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం పాలీసెట్–2023 ప్రవేశ పరీక్ష ఈ నెల 10వ తేదీ ఉదయం 11 నుంచి 1 గంటల వరకు 30 కేంద్రాల్లో జరుగుతుందని డీఆర్వో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9,342 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎలాంటి సాంకేతిక పరికరాలు తీసుకురావొద్దని, సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, పాలిసెట్2023 కోఆర్డినేటర్ జె.ఆశారాణి మాట్లాడుతూ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జె.ఆశారాణి, విద్యుత్, ఆర్టీసీ, పోలీసు, వైద్యారోగ్య శాఖ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్లు, ఇతర లైజెన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఎగ్జామినేషన్ సెక్షన్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీలపై సమన్వయ సమావేశం



**గరుగుబిల్లి, మే 5 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీలపై సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగిందని సామాజిక తనిఖీ స్టేట్ రీసోర్స్ పర్సన్ ఎం. తిరుపతిరావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్ర వారం సామాజిక తనిఖీలలో భాగంగా సర్పంచ్‌లు ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీలో గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు దాదాపు 11 కోట్ల 75 లక్షల రూపాయలు వ్యయంతో పనులను చేపట్టడం జరిగిందన్నారు. మొత్తం 519 పనులకు గాను ఈ మంజూరైన నిధులను వ్యయం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆయా గ్రామపంచాయతీలో ఈ వ్యయం చేసిన నిధులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండల ఉపాధిహామీ పథకం ఏపీవో టంకాల రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ సామాజిక తనిఖీ బృందం సభ్యులు ముందుగా గ్రామాల్లో చేపట్టిన పనులను పరిశీలించనున్నారు. ఈ పరిశీలన అనంతరం మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్.ఆర్.పి.ఎం. గోవిందరావు,సాంకేతిక సహాయకులు కొట్నాన నిర్మల, ఎస్.పద్మ,భూలక్ష్మి,ఉమ,క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ, గుండ్రెడ్డి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



**బొండపల్లి, మే 5 ప్రభాతవార్త :** యోగా శిక్షణను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి చల్లచల్లంనాయుడు కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన బొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన యోగా శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానో పాధ్యాయులు టి.సన్యాసిరాజు అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి చల్లచలంనాయుడు మాట్లాడుతూ ఉచితంగా నేర్పిస్తున్న యోగా శిక్షణను ప్రతి ఒక్కరూ తప్పక వినియోగించుకోవాలన్నారు. యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతోందని ఎంపిపి చల్ల స్పష్టం చేశారు. 45 రోజుల పాటు అందించే యోగా విజయవంతం కాగలదని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సర్పంచ్ కోల వెంకటరమణ,తల్లిదండ్రులు కమిటీ చైర్మన్ గెద్ద సత్యనారాయణ యోగా శిక్షకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణకు దాతలు సహాయం



**సంతకవిటి, మే 5 ప్రభాతవార్త :**
వేసవి క్రీడా శిక్షణకు దాతలు స్పోర్ట్స్ కిట్స్ వితరణ చేశారు. వాటితో పాటు మరో 10 రోజులకు సరిపడే న్యూట్రిన్ బిస్కెట్స్, శనగ ఉండలు, నువ్వుల ఉండలు, రాగి జావ అంబలి పిండి, సిరిపురం హైస్కూల్లో క్రీడల అభివృద్ధికి తమ వంతుగా సహాయము అందజేస్తామని గ్రామానికి చెందిన పలువురు దాతలు అన్నారు. స్వర్గీయ మందుల నాగేశ్వరరావు (సిరిపురం), వారి జ్ఞాపకార్థం స్కూల్ కి సుమారు 4000 రూపాయలు విలువ చేసే 4 షటిల్ బ్యాడ్మింటన్ రాకెట్స్, 1 షటిల్ నెట్, షటిల్ కాకులు దాత రామచంద్రరావు కుమార్తె రాఘవి చేతులమీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మందుల రామచంద్ర రావు, అదపాక. ప్రకాశరావు, అక్కలపోతు. శ్రీరాములు, నారాయణప్పడు, పాండ్రంకి శ్రీనివాసరావు, కామేశ్వర రావు, ఈసర్ల రాంప్రసాద్, రాంబాబు, మీసాల ఆనందరావు మాస్టర్ పాల్గొన్నారు.

## పల్లెల్లో ఉత్సవాలతో కొత్త శోభ

**గరివిడి, మే 5 ప్రభాతవార్త :**
పల్లెల్లో ఉత్సవాల సందడి మొదలైంది. వేసవి మాసాల్లో గ్రామదేవతల ఉత్సవాల నిర్వహించుకుని దేవదేవుని అనుగ్రహజ భక్తులు లోనవుతుంటారు. ఏప్రిల్, మే మాసాల్లో తమ తమ గ్రామాల్లో కొలువైన గ్రామదేవతల ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతీయేటా కాకపోయినా రెండు మూడేళ్ళల్లో ఒకసారి ఉత్సవాలు నిర్వహించుకుంటూ అమ్మవార్ల అనుగ్రహం పొందుతూనే పల్లెవాసులు ఈ ఏడాది కూడా ప్రతీ పల్లెల్లోనూ ఉత్సవాలు నిర్వహించుకుంటు ఉన్నారు. మండలంలోని పంచాయతీల్లో అత్యధికంగా ఉత్సవాలు కళ కనిపిస్తోంది. ఈ ఏడాదిమ ఏ మొదటి వారం నుంచి మాసాంతరంలోగా ఉత్సవాలు నిర్వహించు కుంటుండటంతో వేర్వేరు ప్రాంతాల్లో ఉండే భక్త జనులతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. ప్రధానంగా విద్యార్థులకు శెలవులు కావడం సొంత ఊళ్ళకు వస్తున్న తరుణంలో గ్రామ దేవతల ఉత్సవాల్లో ప్రజలు ఉత్సుకత చూపుతున్నారు.

## సాలూరు వాసికి మీడియా ప్రతిభ పురస్కార్ అవార్డు



**సాలూరు, మే 5 ప్రభాతవార్త :**
హైదరాబాద్‌లో మీడియా రంగంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న అత్యంత ప్రతిభ పరిష్కారం ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణం గొర్లెవీధికి చెందిన గొర్లె. చంద్రబోస్‌కి ఈ ప్రతిభ అవార్డు దక్కింది. హిబిజ్ టీవీ వారు ప్రతి సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా మీడియా రంగంలో వివిధ విభాగాల్లో అత్యంత ప్రతిభ కనపరిచిన వారికి అవార్డ్స్ ప్రధానం చేస్తూ ఉన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం సాలూరుకు చెందిన చంద్ర బోస్ టీవీ5 ఇంకా హిందూ ధర్మం ఛానల్స్ లో పనిచేస్తున్న అడ్వర్టైజ్మెంట్ విభాగం తరపున తెలంగాణ రాష్ట్రం హోంశాఖ మంత్రి మహమ్మద్ ఆలీ చేతుల మీదుగా అవార్డు ప్రధాన ఉత్సవం అందుకోవడం జరిగింది. ఈయన గత 15 సంవత్సరాల నుండి మీడియా అడ్వర్టైజ్మెంట్ విభాగంలో సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అవార్డు ప్రధానం చేసిన సహకరించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**శృంగవరపుకోట, మే 5 ప్రభాతవార్త :**
మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీలో గల ఏపీ మోడల్ స్కూల్,కాలేజీలో 6 వ తరగతి లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరకాస్తు చేసుకోవాలని ఎల్ కోట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె ధర్మకుమార్ తెలిపారు ఈ ప్రవేశాలకు సంబంధించి 9 మే నుంచి 25 మే సాయంత్రం వరకు ఆన్‌లైన్‌లో ఎస్‌సి, ఎస్‌టి లకు 75 రూపాయలు బిసి,ఒసి విద్యార్థులు 150 రూపాయలు పరీక్ష ఫీజుగా చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు జూన్ 11 ఎంట్రెన్స్ పరీక్ష, ఎల్ కోట మోడల్ స్కూల్‌లో నిర్వహించి మెరిట్ లిస్ట్ పెడతామన్నారు ఈ పరీక్ష జూన్ 11 ఉదయం 10 నుంచి 12 గంటలవరకు జరుగుతుందని అయన తెలిపారు. ఏ వైన డౌట్స్ ఉంటే స్కూల్‌కి వచ్చి తమని సంప్రదించవచ్చన్నారు ఆడపిల్లలకు హాస్టల్ సదుపాయం ఉందన్నారు. అన్ని సౌకర్యాలతో ఉత్తమ ఉపాధ్యాయులు ఇంగ్లీష్ మీడియంలో మంచి బోధన అందిస్తున్నారన్నారు. విద్యార్థులను క్రమశిక్షణగా ఉంచి ఉత్తమ ఫలితాలు సాదించేందుకు మోడల్ స్కూల్ టీం కృషి చేస్తుందన్నారు.

## గృహనిర్మాణ లబ్ధిదారులకు శుభవార్త

### – 265 మందికి మొదట విడతలో నగదు జమ



**వీరఘట్టం, మే 5 ప్రభాతవార్త :**
గృహనిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు శుభవార్త. వారి బ్యాంకు ఖాతాల్లోకి మొదట విడతగా 265 మందికి జమ అయినట్లు రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ భోగి లత మాణిక్యచంద్రశేఖర్ గురువారం విలేకర్లకు తెలిపారు. ప్రధాన మంత్రి అవాస్‌యోజన గ్రామీణ గృహనిర్మాణ పథకంలో భాగంగా జమ అవుతున్నట్లు ఆమె తెలిపారు. మొదట విడతలో 5వేల రూపాయలు, పునాదులు స్థాయిలో ఉన్న 92ఇళ్లకు 35 వేలు, రూఫ్ లెవల్‌లోఉన్న 21 ఇళ్లకు 35వేల రూపాయలు వంతున జమ అయినట్లు లత తెలిపారు.

## అల్లూరి వర్థంతి జరిపేందుకు కమిటీ నిర్ణయం



**విజయనగరం టౌన్, మే 5 ప్రభాతవార్త :**
మే 7 వ తేదీ ఆదివారం మన్యం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 99 వ వర్ధంతి సందర్భంగా స్థానిక దాసన్నపేట రైతు బజారు జంక్షన్‌లో ఉన్న అల్లూరి సీతారామ రాజు విగ్రహం దగ్గర వర్ధంతి సభ వైభవంగా జరుపుటకు కమిటీ నిర్ణయం తీసుకుని అని అందువల్ల 7వ తేదీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,నగర ప్రముఖుల సమక్షంలో జరిగే అల్లూరి వర్ధంతి సభలో ప్రజలు అందరూ కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని అధ్యక్ష కార్యదర్సులు ప్రసాదరాజు, సాగి శివాజీ రాజులు ఈ పత్రికా సమావేశం ద్వారా పిలుపునిచ్చారు. అల్లూరి విగ్రహ ప్రతిష్ట కోసం సుమారు 30 లక్షల రూపాయలు దాతలు, మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ఖర్చు చేయగలిగామని దాని ఆలనా పాలన ప్రస్తుతం ఫోర్ట్ సిటీ స్కూల్ చూసుకుంటుంది అని తెలిపారు. దాసన్నపేట రైతు బజార్ జంక్షన్‌ని అల్లూరి సీతారామరాజు జంక్షన్‌గా మార్పు చేయమని అధికారులని కోరటం అయ్యిందని తెలిపారు. ఈ సమావేశంలో జి రామరాజు, గాదం మురళి, సూర్యనారాయణ రాజు, అల్లూరి శివ వర్మ, బాలాజీ, జివిఎస్‌ఎన్ రాజు, చిట్టెల్లా రాంబాబు, కేఆర్‌కే రాజు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే శంబంగి



**తెర్లాం, మే 5 ప్రభాతవార్త :**
రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండల పరిధిలోని వి.చిన్నయ్యపేట పంచాయతీ ఆవాస గ్రామమైన చుక్కవలస గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే వైస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, జడ్పీటీసీ గర్బాపు లుర్థు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చెపేన సత్యనారాయణ, సర్పంచ్ చప్ప రాము, వైసీపీ నాయకులు మర్రాపు జగన్నాథం, గర్బాపు రామారావు, చప్ప ఈశ్వరరావు, ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ, డి.ఈ.అప్పారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మే 12 నాటికి సర్వే రాళ్ల పాతడం పూర్తి చేయాలి

### – జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి




**విజయనగరం, మే5 (ప్రభాత వార్త) :**
మే 12వ తేదీ నాటికి సర్వే రాళ్లను పాతించి, మొదటి విడత గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఆర్డీవోలు, మండల తహశీల్దార్లు, సర్వేయర్లతో శుక్రవారం సాయంత్రం కలెక్టరెట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూముల రీసర్వే, స్టోన్ ప్లాంటేషన్, గ్రౌండ్ ట్రుతింగ్, రికార్డుల నమోదుపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ మొదటి, రెండో దశల్లో ఇప్పటి వరకు, జిల్లా వ్యాప్తంగా సుమారు 60 శాతం సర్వే ప్రక్రియ పూర్తి కావస్తోందని చెప్పారు. రీసర్వేకు సంభందించి సర్వే రాళ్ళు, అవసరమైన పరికరాలు సిద్ధంగా ఉన్నాయని, అవసరమైన సర్వే సిబ్బంది, నిధులు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కావాల్సిన సర్వే రాళ్లు కూడా అయా మండలాల్లో సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఇంకో 80,000 రాళ్లను పాతాల్సి ఉందన్నారు. అవసరమైన కూలీలను సిద్ధం చేసుకొని రోజుకు కనీసం 10 వేల రాళ్లు పాతించాలని సూచించారు. జిల్లాకు అవసరమైన రోవర్లు కూడా ఇప్పటికే వచ్చాయని, కొన్ని మండలాలకు అదనంగా ఐదారు రోవర్లను ఇచ్చామన్నారు. అవసరమైన వారికి అదనంగా రోవర్లని సర్దుబాటు చేస్తామని చెప్పారు. వర్షాల వల్ల కొన్ని మండలాల్లో సర్వే రాళ్లను పాతడం ఆలస్యం అయిందని చెప్పారు. మరో 8 రోజుల్లో పని పూర్తి చేయాలని, మే 12 నాటికి అన్ని గ్రామాల్లో రాళ్ల పాతడం పూర్తి కావాలని ఆదేశించారు. విజయనగరం డివిజన్‌లో 9వ తేదీ నాటికి, చీపురుపల్లి డివిజన్‌లో 10వ తేదీ నాటికి, బొబ్బిలి డివిజన్‌లో 12వ తేదీ నాటికి పని పూర్తి చేయాలని చెప్పారు. వేగంతో పాటు అత్యంత ఖచ్చితంగా రీసర్వే ప్రక్రియ జరగాలని స్పష్టం చేశారు. సర్వేతో బాటు రెండు మూడు రోజుల్లో రికార్డుల నమోదు, గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ పరస్పరం సమన్వయంతో పని చేయాలని, ఈ ఆదివారం కూడా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పనిచేసి సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో ఎం.గణపతిరావు, కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ సూర్యనారాయణ, సర్వే ఎడి త్రివిక్రమరావు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## అపరాధ రుసుములను వెంటనే చెల్లించండి



**పార్వతీపురం, మే 5 ప్రభాతవార్త :**
వాహనాలపై పెండింగ్‌లో ఉన్నటువంటి చలానాలు తక్షణమే చెల్లించాలని దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సింహాచలం తెలిపారు. శుక్రవారం స్థానిక వైకేయం కాలనీ వద్ద వాహనాలను పరిశీలించి వాహనదారుల దగ్గర నుంచి పెండింగ్‌లో ఉన్నటువంటి చలానాలను ఆన్‌లైన్‌లో కట్టించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ సింహాచలం మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు, గతంలో పోలీస్‌శాఖ విధించినటువంటి చలానాలు పెండింగ్‌లో ఉన్నట్లయితే చలానాలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో నెలరోజుల పాటు ప్రత్యేక చలానా డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. చలానాలు చెల్లించని వారి వాహనాలను సీజ్ చేస్తావని తక్షణమే చెల్లించాలని తెలిపారు. అలాగే వాహందారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రాలను పోలీసు వారు అడిగినప్పుడు చూపించాలని లేనిపట్ల అపరాధ రుసుము విధించి ఆన్లైన్లో చెల్లించేటట్టు చర్యలు తీసుకొని పడుతుందని అన్నారు . అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించుట, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేనటువంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం రూరల్ ఎస్ఐ సింహాచలం, కానిస్టేబుల్ శ్రీను, జయరాం, శివ పాల్గొన్నారు.

## మహిళా సంఘ గ్రూపులకి కోళ్ల పంపిణీ



**సంతకవిటి, మే 5 ప్రభాతవార్త :**
మండలంలో శుక్రవారం జిల్లా వైస్ చైర్మన్ మోహన్‌రావు చేతుల మీదుగా మహిళా సంఘ గ్రూపులకి కోళ్ల పంపిణీ చేశారు. కోళ్ల పెంపకం ఆర్ధికంగా అభివృద్ధి చెందడానికి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీఎం, సీసీలు పొదుపు లీడర్లు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో మహిళా పార్కు ప్రారంభోత్సవం



**విజయనగరం టౌన్, మే 5 ప్రభాతవార్త :**
మహిళలంతా ఆస్వాదించేలా, పండగ వాతావరణంలో ఈనెల 8వ తేదీన రాష్ట్రంలోనే మొట్టమొదటి మహిళా పార్కును విజయ నగరంలో ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ, పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని వెల్లడించారు. శుక్రవారం తన నివాసం వద్ద జోనల్ ఇన్చార్జులు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదో తేదీ సాయంత్రం సుమారు 6 వేల మంది మహిళలతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. యావత్ ఆంధ్ర రాష్ట్రం మనవైపు చూసేలా కార్యక్రమాన్ని నిర్వహిద్దామని.. నాయకులు, కార్యకర్తలు కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రత్యేకంగా మహిళల కోసం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని గుర్తు చేశారు. ప్రధానంగా అక్కాచెల్లెమ్మలు మంచి నీటి కోసం పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు నియోజకవర్గ పరిధిలో రూ. కోట్లాది వ్యయంతో మంచినీటి పథకాలు నిర్మిస్తున్నామన్నారు. మహిళలు ఆనందంగా గడిపేందుకు, ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు మహిళా పార్కును నిర్మించామన్నారు. ఇందులో స్విమ్మింగ్ పూల్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఆడిటోరియం, ప్రొజెక్టర్, ఓపెన్ జిమ్, చిన్నపిల్లలకు ఆట పరికరాలు వంటివి ఏర్పాటు చేశామని వివరించారు. ఈ పార్కు ప్రారంభోత్సవాన్ని మనమంతా గర్వించేలా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జిలు, పార్టీ ముఖ్య నాయకులు కోలగట్ల కృష్ణారావు, సంగం రెడ్డి బంగారు నాయుడు, కౌశిక్, బొద్దాన అప్పారావు, రెడ్డి గురుమూర్తి, పలువురు కార్పొరేటర్లు మాట్లాడారు. ఆయా డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, యువజన అధ్యక్షులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగు పెంచండి : ఏవో ధనలక్ష్మి



**గజపతినగరం, మే 5 ప్రభాతవార్త :**
రైతులు చిరుధాన్యాల సాగు శాతాన్ని పెంచాలని స్థానిక వ్యవసాయ అధికారి ధనలక్ష్మి కోరారు. శుక్రవారం మండలంలోని పాత శ్రీరంగ రాజపురం, గజపతినగరం ఆర్.బి.కె స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిరు ధాన్యాలు ఉత్పత్తి పెంచే విధంగా రైతులు ఆలోచన చేయాలన్నారు. నవధాన్యాలు, పచ్చిరొట్ట విత్తనాలు ఆవశ్యకతను వివరించారు. మొక్క జొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం , అదే విధముగా ఎరువుల, విత్తన ప్రణాళికలకు సంబంధించి రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిడిజాల కామనాయుడు, విఆర్ఓ సింహాచలం, విఏఏ వినయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేసిన వ్యక్తి అరెస్టు



**పాచిపెంట, మే 5 ప్రభాతవార్త :**
మండలంలో గల పి.కొనవలస చెక్ పోస్ట్ వద్ద గురువారం సాయంత్రం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒడిస్సా నుండి సాలూరు వైపు వెళుతున్న రాయల్ ఇన్‌ఫీల్డ్ మోటార్ బైక్‌తో గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ మామిడి వెంకటరమణ తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం మాల్కనగిరికి రాష్ట్రం బలెమలకు చెందిన కూమా హంటెల్ వద్దనుండి 5:30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ముద్దాయిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో సచివాలయ లైన్‌మ్యాన్ మృతి

### చినబూరాడపేటలో ఘటన – స్వగ్రామం జరజాపుపేటలో విషాదం



**నెల్లిమర్ల, మే 5 ప్రభాతవార్త :**
విధి నిర్వహణలో ఓ జూనియర్ లైన్ మ్యాన్ ప్రాణాలు కోల్పోయాడు. రోజులాగానే విధులకు హాజరై విద్యుత్ స్థంభం ఎక్కి పనిచేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురవడంతో అపస్మారక స్థితికి చేరుకుని, స్థంభంపైనే వేలాడుతూ ఉండిపోయాడు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసి స్థంభంపై నుంచి అతన్ని దింపే ఏర్పాట్లు చేసి ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికి ప్రయోజనం లేకుండాపోయింది. ఆసుపత్రిలోనే కన్నుమూశాడు. ఈ విషాద సంఘటన నెల్లిమర్ల మండలం చినబూరాడపేట గ్రామంలో శుక్రవారం మద్యాహ్నం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధి లోని జరజాపుపేటకు చెందిన మద్దిల శివకిషోర్ (29) చిన బూరాడపేట సచివాలయ పరిధిలో జూనియర్ లైన్‌మ్యాన్‌గా చేస్తున్నాడు. విధుల్లో భాగంగా తన సీనియర్ లైన్ మ్యాన్ ఆదేశాల మేరకు విద్యుత్ స్తంభం ఎక్కి విధులు నిర్వర్తిస్తు న్నాడు. అయితే ఆ సమయంలో విద్యుత్ సరఫరా కావడంతో ఆయన అక్కడికక్కడే విద్యుత్ షాక్‌కు గురై అచేతనావస్థలో వేలాడి ఉండిపోయాడు. విషయం తెలుసుకున్న స్థానికులు కిందకి దించి ఆసుపత్రికి తరలించారు. అయితే స్థంభం ఎక్కినపుడు సరఫరా నిలిపివేస్తారు. ఆ సమయంలో ఆయనకు సహాయకారిగా ఎవరు విదుల్లో ఉన్నారు? సరఫరాను ఎవరు నియంత్రిం చారు. సంఘటనకు కారణాలేమిటి అనే విషయాలను విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తేటతెల్లం చేయాల్సి ఉంది. శివకిషోర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం సర్వజన ఆసుపత్రిలో ఉంచారు. నెల్లిమర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**జరజాపుపేటలో విషాదం :**
జూనియర్ లైన్ మ్యాన్ మద్దిల శివకిషోర్ అకాల మరణం చెందడంతో స్వగ్రామం జరజాపుపేటలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు. మృతుడు శివ అవివాహితుడు. ఇటీవలే తన చెల్లెలి వివాహాన్ని జరిపించారు. త్వరలో తనకు కూడా పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు ప్రయత్నాల్లో ఉన్నారు. ఇంతలో ఇలా జరగడంతో తల్లిదండ్రులు దిగ్భ్రాంతికి గురయ్యారు. తండ్రి నారాయణమూర్తి నెల్లిమర్ల జూట్‌మిల్లులో కార్మికుడిగా పనిచేస్తుండగా, తల్లి గృహిణి. ఒక్కగానొక్క కొడుకు శివకు ఉద్యోగం రావడంతో ఎంతో సంతోషించారు. ఉద్యోగంలో చేరి మూడేళ్ల కాలంలోనే ఇలా విధి వక్రీకరించడంతో వారు తట్టుకోలేకపోతున్నారు. శివకుమార్ మంచి వ్యక్తిగా ఇటు స్వగ్రామంలోనూ, అటు ఉద్యోగం చేస్తున్న చినబూరాడపేటలోనూ చెబుతున్నారు. విధుల్లో చురుకుగా ఉండేవాడని, రాత్రి పగలు తేడా లేకుండా అందరికీ అందుబాటులో ఉండేవాడని చినబూరాడపేట గ్రామ పెద్ద బెల్లాన రామారావు చెప్పారు. శివ మృతి చెందడం విచారకరమన్నారు.

## వైఎస్సార్ టియుసిలో చేరిన డీసీసీబీ ఎంప్లాయిస్ యూనియన్



**విజయనగరం కార్పొరేషన్, మే 5 ప్రభాతవార్త :**
జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సమక్షంలో విజయనగరం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు శుక్రవారం వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అనుబంధ సంస్థ (వైఎస్సార్ టియుసి)లో చేరారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అనుబంధ సంస్థ అయిన ఆంధ్ర ప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంక్స్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా సహకార కేంద్రబ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులను చేర్చుకుంటున్నారు. దీనిలో భాగంగా విజయనగరం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఎస్.సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బి.లక్ష్మణరావు, కోశాధికారిగా వి.జి.రవిశంకర్, సభ్యులుగా జి.చంద్ర మోహన్ నాయుడు, సి.హెచ్.రవికుమార్, బి.అచ్యుత్‌కుమార్, బి.సింహగిరి, ఎన్.సబిత కుమారి, ఎ.కమల ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.బాలాజీ ప్రసాద్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.వి.ఎస్.ఎస్.నాయుడు, రాష్ట్ర సెక్రటరీ జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### 7వ తేదీ నుంచి గదబవలసలో

## పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు

**గరివిడి, మే 5 ప్రభాతవార్త :**
మండలంలోని గదబవలస గ్రామంలో ఈ నెల ఏడు నుంచి పదోతేదీ వరకు పైడితల్లి అమ్మ వారి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 7న ఉజ్జిడితల్లి ఉత్సవం, 8న బండారు తల్లి సంబరం, 9న ఘటాలు పండుగ, 10న కనుమ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు, ప్రాదేశిక సభ్యులు యల్లంటి పోలీసునాయుడు తెలిపారు. ఉత్సవంలో భక్తులు పాల్గొనాలని వారు విన్నవించారు.

## సుందరాడలో బేబీనాయన ప్రత్యేక పూజలు



**తెర్లాం, మే 5 ప్రభాతవార్త :**
మండలం సుందరాడలో శుక్రవారం శ్రీ శ్రీ పెద్దపోలు తల్లి గుడి ప్రారంభ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి ఆర్.వి.ఎస్.కె కె రంగారావు (బేబీ నాయనా) విచ్చేశారు. పెద్దపోలు తల్లిఅమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలోతెర్లాం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు నర్సిపల్లి వెంకట నాయుడు, నర్సిపల్లి వెంకటేష్ గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ స్థలం పరిశీలించిన జేసీ



**కురుపాం, మే 5 : ప్రభాతవార్త :**
కురుపాంలో ఐటిడిఎ పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలంను జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ శుక్ర వారం పరిశీలించారు. కురుపాం రెవిన్యూ అధికారి, సిబ్బందితో సమీక్షించారు. బంక్ త్వరగా ఏర్పాటు చేయుటకు స్థలానికి సంబంధించిన అన్ని అనుమతులు వేగంగా క్లియర్ చేయాలని ఆయన ఆదేశించారు. పనులు త్వరగా పూర్తి చేయుటకు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే జియ్యమ్మవలస మండలం జోగిరాజు పేటలో సర్వే రాళ్ళు ఏర్పాటును తనిఖీ చేశారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో సర్వే రాళ్ళు ఏర్పాటు వెంటనే జరగాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి, తహసీల్దార్ రమేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి



**కురుపాం, మే 5 (ప్రభాతవార్త) :**
ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ కురుపాం నియోజకవర్గ ఇంచార్జ్ తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం కురుపాం లో మద్యం, మత్తు పదార్థాలు వెంటనే నిషేధించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌ని మత్తు ఆంధ్రప్రదేశ్‌గా వైస్ ప్రభుత్వం మార్చిందని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కొండయ్య, రాష్ట్ర మీడియా ప్రతినిధి సుకేశ్ పండా, మాజీ సర్పంచ్ కిమిడి రామరాజు, మాజీ కేంద్ర మంత్రి కిషోర్ చంద్రదేవ్ ప్రత్యేక సలహాదారుడు, భమిని పాటి వెంకట రమణమూర్తి(కన్నా) నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి జగన్ : ఆడారి

గోపాలపట్నం, మే 5, ప్రభాతవార్త



ఎన్నికల ముందు జారీ చేసిన మేనిఫెస్టోను పక్కాగా అమలు పరిచి మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్‌రెడ్డి అని ఏపిఎంఎస్ ఎంఐడిసి ఛైర్మెన్, పశ్చిమ నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నిరు. స్థానిక 479 సచివాలయ పరిదిలో ఆయన శుక్రవారం జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావుతో కలిసి గడప గడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయో లేదోనన్న విషయంపై ఆరా తీసారు. అలాగే స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు చేసారు. అవినీతి రహిత పాలనను అందించడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని, అందుకే సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు గునిశెట్టి శ్రీనివాసరావు, జి.ఎ.నాయుడు, నమ్మి శ్రీను, బురెడ్డి గోపి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అగనంపూడి, మే 5, ప్రభాతవార్త



జీవీఎంసీ 6వ జోన్ పరిధి అగనంపూడి ఎస్సీ కాలనీ బొర్రమాంబ ఉస్పర కాలనీలో 19.90లక్షల నిధులతో ఏర్పాటు చేయనున్న త్రాగునీటి పైపు లైన్ సదుపాయం నకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. 85వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఇళ్లపు వరలక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాలు 95శాతం అమలు చేయడమేకాకుండా చెప్పనివి కూడా అమలుచేస్తున్న గొప్ప నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. పేదల సొంతింటి కల సహకారం చేయడంలో భాగంగా దేశ చరిత్రలోనే తొలిసారిగా పేద అక్కచెల్లెమ్మల పేరిట 30లక్షల ఇల్లు కు పైగా ఇళ్లపట్టాలిచ్చి 22లక్షల ఇల్లు నిర్మాణం చేపట్టడంజరిగిందన్నారు. గ్రామ వార్డు సచివాలయాలు వాలంటీర్ల వ్యవస్థతో గపడ వద్దకే పాలన తేవడంతో పాటు కుల మత పార్టీలకతీతంగా సేవలు పథకాలు అందిస్తున్న తీరు చరిత్రలో నలిచిపోతుంది అన్నారు. 85వ వార్డు కార్పొరేటర్ వరలక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ వార్డు పరిధిలో సమస్యలను పరిస్కారమునకు గాను ఎమ్మెల్యే నాగిరెడ్డి అన్ని విధాల సహకారం అందజేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మిగిలిన కొన్ని పెండింగ్ సమస్యలను స్థానికలతో కలసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ వాటర్ స్కీం పథకం వలన కొండవాలు ప్రాంతంలో ఉన్న కాలనీలకు తాగునీటి సదుపాయం మెరుగవుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఇల్లపు ప్రసాద్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యలమంచిలి అప్పారావు, పార్టీ సీనియర్ నాయకులు నక్క రమణబాబు, ఇళ్లపు వాసు పెదరెడ్డి హరీష్, పిల్లా కొండలరావు, సేనాపతి పార్వతి, పిల్లా కొండలరావు, సత్యవేణి, పిల్లా సురేష్, బొబ్బరి అర్జునరావు నక్క నాయుడు, జీవీఎంసీ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త





పశ్చిమ నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం 7.30కి 92వ వార్డులో బెహరా భాస్కరరావు జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు ఆధ్వర్యంలో రామకృష్ణ నగర్ 02, సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. 61వ వార్డు జనతాకాలనీ నందు కార్పొరేటర్ కొణతాల సుధా జీవీఎల్ నరేష్, మాజీ కేంద్ర గోరె సంఘం అధ్యక్షులు ఆడారి అప్పారావు, ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి అమ్మవారి 20వ వార్షికోత్సవ మహోత్సవం నందు పాల్గొంటారు. అనంతరం ఐటీఆల డివి గవర్నర్‌రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు స్వర్గీయ పక్కి దివాకర్ పెద్దకర్మ కార్యక్ర మం నందు పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి భేటీ. అనకా పల్లి జిల్లా గ్రామీణ ప్రాంతంలో పర్యటించారు. వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు అనుబంధ సంఘాల సభ్యులు, రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు, సచివాలయం క్లస్టర్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మన్యుసూక్తహోమం

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



నగరంలో మెయిన్ రోడ్డు పూర్ణామార్కెట్ దరి శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం వైశాఖ పౌర్ణమినాడు ఉదయం 9గంటలకు మన్యుసూక్తహోమం ఘనంగా నిర్వహించారు. ఈపూజకు రుసుం రూ. 516/-లు సదరు హోమం ప్రతినెల పౌర్ణమి తిధినాడు జరుగునని ఈ పూజా ఫలితం నరఘోష, శత్రుఘోషా, ఋణబాధ నివారణ, గ్రహదోషశాంతి, కార్యసిద్ధికలుగునని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

## ఏయూ ఇంజనీరింగ్ (సెల్ఫ్ సపోర్ట్) ఫలితాలు విడుదల

ఏయూ, మే 5, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యా లయం ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ (సెల్ఫ్‌సపోర్ట్) కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన ఏయూ ఈఈటి 2023 ప్రవేశ పరీక్ష ఫలితాలను శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి విడుదల చేశారు. కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే పరీక్ష ఫలితాలను విడుదల చేశారు పరీక్షకు 3952 మంది దరఖాస్తు చేయగా 3542మంది పరీక్షకు హాజరయ్యారు రాష్ట్ర వ్యాప్తంగా మే 3న విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప నగరాలలో ఏర్పాటు చేసిన 9 పరీక్ష కేంద్రాలలో పరీక్షను నిర్వహించారు. ఫలితాలను ఏయూ ప్రవేశాల సంచాలకుల వెబ్‌సైట్ లో పొందుపరిచారు. మొత్తం 5విభాగాలలో 510సీట్లను భర్తీ చేస్తారు త్వరలో ప్రవేశాల తేదీలను ప్రకటిస్తారు. కార్య క్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి ఏ నాయుడు, సహాయ సంచాలకులు సివి నాయుడు, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

### రాంకర్లు వీరే....

ప్రవేశ పరీక్షలో విద్యార్థుల సాధించిన ర్యాంక్ ఆధారంగా కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను కొద్దిరోజుల్లో విడుదల చేస్తారు.ప్రవేశ పరీక్షలో కడలి తేజశ్వి (విశాఖ) మొదటి ర్యాంకును రెడ్డి జ్యోతి భాస్కర్ (శ్రీకాకుళం) రెండవ ర్యాంక్ దువ్వి నక్షత్ర మానస (గుంటూరు) మూడవ ర్యాంక్ జి కిషోర్ (విశాఖ) నాల్గవ ర్యాంక్ జీఎస్ చంద్రశేఖర్ (పశ్చిమ గోదావరి) ఐదవ ర్యాంకు లను సాధించారు.

## గీతం ఐఇఇఇ విద్యార్థి విభాగానికి అవార్డు

రుషికొండ, మే 5, ప్రభాతవార్త



ప్రముఖ వృత్తినిపుణుల సంస్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్(ఐఇఇఇ) వైజాగ్ బే సెక్షన్ ఇటీవల విశాఖలో నిర్వహించిన ఐఇఇఇ స్టూడెంట్ కాంగ్రెస్ 2023 లో గీతం విద్యార్థుల సాంకేతిక ప్రాజెక్టు ప్రధమ స్థానంలో నిలిచింది. రొయ్యిల చెరువులలో నీటి ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణంలో మత్స్యసంపద వృద్ధి చెందేలా లోరావాన్ కమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగిస్తూ గీతం విద్యార్థులు ఎమ్ వర్ధన్, బి సాంభ అనీష్, ఎస్ అభిజిత్ రూపొందించిన ప్రాజెక్టు ప్రథమస్థానంలో నిలిచిందని ఐఇఇఇ గీతం విద్యార్థి విభాగం కౌన్సిలర్ డాక్టర్ మహమ్మద్ చిష్టీ తెలిపారు. ఇసిఇ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి ఉదయ్‌కుమార్ పర్యవేక్షణలో విద్యార్థులు ఈ ప్రాజెక్టును రూపొందించారని వెల్లడించారు. లోగావాస్ టెక్నాలజీ వినియోగం వల్ల రొయ్యల చేపల చెఱువులు ఉండే గ్రామీణ ప్రాంతంలో ఏ విధమైన వైఫై నెట్వర్క్ లేకపోయినా 16కిలోమీటర్ల పరిధి నుంచి చెఱువులలోని నీటి నాణ్యతను పర్యవేక్షించ వచ్చునన్నారు. కాగా విద్యార్థులను శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్, అసిస్టెంట్ డీన్ డాక్టర్ ఎల్ ఎల్ రాజేశ్వరరావు, ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జె బి సెవెంట్ లైన్ అభినందించారు.

## అగ్రి-ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినే బెస్ట్ ఆగ్రోలైఫ్

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



భారతదేశంలోన ప్రముఖ అగ్రోకెమికల్స్ కంపనీ బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ మొదటిసారిగా ఆచార్య ఎం జి రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ బాపట్లలో కలిసి వ్యవసాయ విద్యార్థి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను ఏపీలో ప్రాంతంలో ప్రారంభించింది. వ్యవసాయి గ్రాడ్యుయేట్లకు ఉత్పత్తి పరిజ్ఞానం అందించడం ఈకార్యక్రమం లక్ష్యం. డా.దగ్గుబాటి విజయ్‌సాయిరామ్ కుమార్, ప్రొఫెసర్ ఎంటమాలజీ, ఇన్‌చార్జి ప్లేస్‌మెంట్ సెల్ సారా నర్సయ్య బిజినెస్ యూనిట్ హెడ్ హైదరాబాద్ ఇంటర్న్లు సేల్స్ టీమ్స్‌ను ఉద్దేశించి భవిష్యత్ వ్యవసాయ పోకడల గురించి వెల్లడించారు ఈసమావేశాన్ని బెస్ట్ ఆగ్రోలైఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ బృందం నిర్వహించింది ఈ కార్యక్రమం జీప్ ప్రాచారంతో ప్రారంభమైంది. దీనిలో అగ్రిఇంటర్న్లు తమ నైపుణ్యాలు మరియు విజ్ఞానాన్ని ప్రదర్శించడానికి అవకాశం కల్పించారు.

## ఆంధ్రరాష్ట్ర సాంస్కృతిక విభాగం డైరెక్టర్‌గా దూళి రఘు

ఆరిలోవ, మే 5, ప్రభాతవార్త



ఆంధ్రరాష్ట్ర సాంస్కృతిక విభాగం డైరెక్టర్‌గా దూళి రఘును నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆంధ్రరాష్ట్ర సాంస్కృతిక విభాగం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంతటి బాధ్యత అప్పగించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, తి.తి.దే చైర్మన్ సుబ్బారెడ్డికి, మంత్రివర్యులకు, ఎంపిలకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఇతర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అధిష్టానం అప్పగించిన బాధ్యతను జిల్లాలో వైఎస్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

పెదగంట్యాడ, ఉక్కునగరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-05-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312, 8500297996


## శ్రీ ధైర్యలక్ష్మి అమ్మవారి దేవాలయం 12వ వార్షికోత్సవాలు

### ముఖ్యఅతిధిగా టీడీపీ బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర ఇన్‌చార్జి మల్ల సురేంద్ర

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణం 81వ డివిజన్లో పార్క్ సెంటర్ సమీపంలో శ్రీ ధైర్యలక్ష్మి అమ్మవారు దేవాలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర ఇంచార్జి మల్ల సురేంద్ర ని సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు రుణాలను సద్వినియోగపరచుకోవాలి

### -జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, మే 5, ప్రభాతవార్త



జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ మంజూరు చేసిన రుణాలను సద్వినియోగం చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులకు చెప్పారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఆయన మాట్లాడుతూ వారికీ అనుభవమున్న రంగంలో వ్యాపారానికి పెట్టుబడిగా పెట్టి అభివృద్ధి చెందాలన్నారు. ఉన్న వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడం కొత్తగా వ్యాపారం ప్రారంబించేందుకు తక్కువ వడ్డీకి ఇవ్వడం జరిగిందని రుణం సక్రమంగా తిరిగి చెల్లించవలసి ఉంటుందన్నారు. సహాయ సంచాలకులు జివిబి జగదీష్ మాట్లాడుతూ ఎన్ఎఫ్‌డిసి జిల్లాకు రూ.కోటి కేటాయించారని ఇప్పటివరకు లోను మంజూరైన వారు 21మంది విభిన్న ప్రతిభావంతులకు రూ. 59లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట కలెక్టర్ ఎం జాహ్నవి, విభిన్న ప్రతిభావంతులైన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన సమస్యల పరిష్కారానికి ప్రతి ముఖాముఖి


అనకాపల్లి, మే 5, ప్రభాతవార్త



స్పందన కార్యక్రమం ద్వారా మరింతగా ప్రజలకు చేరువ అయ్యి వారి సమస్యలను పరిస్కారం చేసే దిశగా జిల్లా కలెక్టర్, ఎస్‌పి, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం ఉదయం 11గంటలకు జిల్లా మొత్తం పెండింగ్ ఉన్న స్పందన పిటిషన్‌ల యొక్క పిటిషనరల్‌లో మండల తాహాసిల్‌దార్ కార్యాలయాల వద్ద వెబ్ఎక్స్/వీడియో కన్ఫారెన్స్ ద్వారా ఫిర్యాదుల ను సంతృప్తి కరం గా పరిష్కారం చేయటకు తీసుకున్న చర్యలను జిల్లా స్థాయి లో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నాఉ. డివిజనల్ స్థాయిలో ఆర్‌డిఓ్స డిఎస్‌పిలు ఒకే వేదికపై మండల స్థాయిలో ఎమ్మార్వోస్ అందరూలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కారం చేసే దిశగా నూతన కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రారంబించారు. దీని వలన ప్రతి దరఖాస్తు దారుడి సమస్యను మరింత గుణాత్మకముగా పరిష్కరించే అవకాశం ఖచ్చితంగా ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన ఈకార్యక్రమంలో సుమారు 137మంది స్పందన పిటిషనర్‌లు ఆర్‌డిఓ అనకాపల్లి ఆర్‌డిఓ నర్సీపట్నం కార్యాలయాల వద్ద తహాసిల్‌దార్ కార్యాలయాల వద్ద హాజరుయ్యారు. ఇప్పటి వరకు ప్రతి శుక్రవారం ఉదయం 11గంటలకు ఈకార్యక్రమం అమలుచేసి సమస్యలు పూర్తి పరిస్కారం దిశగా కృషి చేయబడును అని జిల్లా కలెక్టర్ తెలిపి ఉన్నారు.

## శ్రీ లలితాదేవి వార్షికోత్సవంలో పాల్గొన్న బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, మే 5, ప్రభాతవార్త



శ్రీ లలితా పంచాయతన దేవాలయం పార్క్ సెంటర్ నిదానం దొడ్డి 12వ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీష్‌రావు ఆలయ ధర్మకర్తల ఆహ్వానం మేరకు అమ్మవారి దర్శనమునకు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి అనంతరం నాగ జగదీష్ ను చదరం వెంకటరావు శాలువా తో సత్కరించి శ్రీ లలితా దేవి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు ఈ కార్యక్రమాన్ని పట్టణ సంతల చిల్లర వర్తక సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించడం హర్షించ విషయం అని అమ్మవారి పేరుతో అన్నప్రసాదాన్ని భక్తులకు అందించడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేగుల సత్యనారాయణ, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బుద్ద కుమార్, బుద్ధ సత్యనారాయణ ఆడారి త్రినాధ్ బొడ్డేడ రాము, కర్రీ ఓం శివ మల్ల జగన్నాధరావు దాడి నాగేశ్వరరావు, బుద్ధ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ విజేతలకు హెచ్‌సీజీలో సన్మానం

### ఉచితంగా ఆరు నెలలు మెమోగ్రామ్ పరీక్షలు

ఆరిలోవ, మే 5, ప్రభాతవార్త



ప్రాణాంతకరమైనటువంటి క్యాన్సర్ వ్యాధి ఎదుర్కొని ఆరోగ్యంగా జీవిస్తున్న క్యాన్సర్ వ్యాధి విజేతలకు ఆరిలోవ హెల్త్ సిటీలో ప్రాంగణంలో ఉన్న హెచ్‌సీజీ ఆసుపత్రి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమన్యం తమ ఆసుపత్రిలో 40ఏళ్ళు పైబడిన మహిళలకు ఉచితంగా మెమోగ్రామ్ క్యాన్సర్ పరీక్షను ఆరు నెలలు పాటు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ సన్మాన ఉత్సవంలో విశాఖ నార్త్ ఎసిపి చుక్క శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సాధారణ వ్యాధుల కంటే క్యాన్సర్ వ్యాధి చాలా భిన్నమైనదని దీని నుండి బయటి పడాలంటే వైద్యంతో పాటు రోగికి ఆత్మస్థైర్యం కావాలన్నారు. హెచ్‌సిజి లో రోగులతో వైద్య బృందం స్నేహపూర్వకంగా మమేకమై ఆత్మస్థైర్యాన్ని అందిస్తున్నట్లు ఇక్కడ వైద్యం పొందిన క్యాన్సర్ విజేతలు పేక్కొనడం చాలా గొప్ప విషయమన్నారు. అనకాపల్లి డి.ఎస్.పి మల్లా మహేష్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇనెస్ట్మెంట్ స్పెషల్ సెక్రటరీ టి ఎస్ ఎన్ మూర్తి, ఆసుపత్రి మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్లు సాంకేత్, విజయ ఆదిత్య ఈ కార్యక్రమంలో పాల్గొని క్యాన్సర్ విజేతలకు మెమెంటో, పుష్పగుచ్ఛాలు ఇచ్చి సన్మానించారు.

## బ్రైడ్స్ ఆఫ్ ఇండియా -2023 వెడ్డింగ్ థీమ్ సాంగ్

ఆరిలోవ, మే 5, ప్రభాతవార్త

బంగారు వజ్రాభరణాల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అత్యంత ప్రజాదరణ పొందిన తమ బ్రైడ్స్ ఆఫ్ ఇండియా ప్రచారం 10వ ఎడిషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా ప్రముఖ బ్రాండ్ అంబాసిడర్లు అలియా భట్ అనిత్ కపూర్లతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వధువులతో షో ది వే అనే పేరుతో ఒక ప్రత్యేక థీమ్ సాంగును చిత్రీకరించారు. ఈ బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 2023 థీమ్ సాంగ్ 3 నిమిషాల చక్కని వీడియోగా చిత్రీకరించబడింద న్నారు. ఈ పాటను ప్రముఖ స్క్రిప్ట్ రైటర్ గీత రచయిత జూహీ చతుర్వేది రాయగా, నిష్ణాతులైన సంగీత దర్శకుడు కింగుక్ చక్రవర్తి స్వరపరిచారు.


## బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ద్వారకా నగర్ బ్రాంచ్, డోర్ నెం.48-8-19, పవన్ టవర్స్, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530016.

### వేలం ద్వారా వాహనం అమ్మకం

దిగువ తెలిపిన ఋణగ్రహీత ఋణం చెల్లించుటలో విఫలమైనందున, హైపొథికేషన్ అగ్రిమెంట్ ప్రకారం లభించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ తెలిపిన హైపొథికేటెడ్ చరాస్థి(వాహనం)ను బ్యాంకు సీజ్ చేయడమైనది మరియు సదరు చరాస్తిని **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమి వున్నదో అక్కడ అలానే పద్ధతి"** పై వేలం వేయబడును.

**వేలం తేది : 25-05-2023**

| ఋణగ్రహీత/హామీదారు పేరు మరియు చిరునామా | బకాయి మొత్తం తేది.31-12-2020 నాటికి | హైపొథికేటెడ్ చరాస్తులు / మెషినరీ తయారీ - మోడల్ మొ॥లగు యొక్క నిల్వల వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ధరావత్తు (రూ.లలో) |
|---|---|---|---|---|
| ఋణగ్రహీత: శ్రీ కూరందాసు ఎన్.వి.ఎస్.వై.జి. మోహన్ బాబు | రూ.4,95,327/- + ఇంకా విధించని వడ్డీ రూ.1,09,022/- మరియు ఇతర ఖర్చులు. | MAHINDRA KUV100 K6+ MFAL; Colour : White, Fuel : Diesel, Model: 2016, Vehicle Registration No : AP31DJ0126 | రూ. 4,98,000/- + జిఎస్‌టి వర్తించును. | రూ. 49,800/- |

**వేలం ప్రదేశం:** బ్యాంక్ ఆఫ్ బరోడా, ద్వారకా నగర్ బ్రాంచ్, విశాఖపట్నం. **వేలం తేది:25-05-2023, సమయం: మ॥2.00 గం॥ల నుండి.** ఆసక్తి గల కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును **యార్డు : మధురవాడ, విశాఖపట్నం (ఫోన్.9394123457).** వద్ద **తేది:11-05-2023 ఉ॥11.00 గం॥ల నుండి సా॥04.00 గం॥ల** మధ్య తనిఖీ చేసుకోవచ్చు. పూర్తి చేసిన టెండరు ఫారంలను **తేది: 23-05-2023 మ॥02.00 గం॥ల** లోపు దాఖలు చేయవలెను. **బ్యాంక్ ఆఫ్ బరోడా, ద్వారకా నగర్ బ్రాంచ్, విశాఖపట్నం** వారి పేరున **ద్వారకా నగర్, విశాఖపట్నం** నందు డిడి తీయగలరు. పూర్తి వివరములతో కూడిన టెండరు ఫారం మరియు అమ్మకం నోటీసు బ్యాంకు వెబ్‌సైట్ : **www.bankofbaroda.co.in** నందు అప్‌లోడ్ చేయబడింది మరియు బ్రాంచ్ నందు లభించును. రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. **మరిన్ని వివరముల కొరకు శ్రీ ఎ. శివ ప్రసాద్, మొబైల్ నెం.: 9701924015 మరియు బ్రాంచ్ హెడ్ : మొబైల్ నెం.: 8688401485** నందు సంప్రదించగలరు.

తేది : 05-05-2023,
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ బరోడా



## రికవరీ అధికారి వారి కార్యాలయము-2
## డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
## ఆర్థిక సేవల యొక్క విభాగము
## ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము

31-31-21, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.
ఫోన్ నెం : 0891-2957045 ఇ-మెయిల్ : ro2.drtvpatnam@gmail.com

సత్యమేవ జయతే

**అమ్మకం ప్రకటన-కమ్-ఇ-వేలం అమ్మకం ప్రకటన**

(ఆదాయము పన్ను శాఖ చట్టం, 1961 యొక్క రెండవ షెడ్యూలు నందలి రూల్ 52(2) చూడండి)

**R.P.No.50 of 2008 in O.A. No.52 of 2006**

విశాఖపట్నం, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ వారి గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి గారిచే బ్యాంక్‌లకు చెల్లించవలసిన బకాయిలు మరియు ఆర్థిక సంస్థలు చట్టం, 1993 నందలి సెక్షన్ 19 యొక్క సబ్-సెక్షన్(22) క్రింద, **హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (HUDCO) విజయవాడ వర్సెస్ శ్రీ జన్మహంతి వెంకట లక్ష్మి బ్రహ్మ సుదర్శనం & ఇతరులకు** మధ్యన గల **O.A.No.52/2006** ద్వారా **తేది.05.02.2008 న** రికవరీ సర్టిఫికేట్ జారీ చేయబడినది మరియు సదరు ఆదేశములు అమలు చేయుటకు పంపడమైనది.

2. ఈ దిగువ వివరముగా చెప్పబడిన సర్టిఫికేట్ ఋణగ్రహీతల నుండి **R.P.No.50/2008** నందు ఆదేశముల ప్రకారం **రూ.16,07,223.71 పై (అక్షరాల పదహారు లక్షల ఏడు వేల రెండు వందల ఇరవై మూడు రూపాయల డెబ్బై ఒక్క పైసలు మాత్రమే)** తిరిగి వసూలు చేసుకొనుటకు ప్రారంభించిన చర్యలు ప్రకారం రికవరీ సర్టిఫికేట్ నందు వివరముగా చెప్పబడిన వడ్డీ, కాస్ట్స్, మొ॥వి కూడా వసూలు చేయబడును.
   (సిడి1) **శ్రీ జన్మహంతి వెంకట లక్ష్మి బ్రహ్మ సుదర్శనం, తండ్రి. లేటు శ్రీ హరి వెంకటేశ్వర రావు,** ఫ్లాట్ నెం.10 హరిహరపురం, వనస్థలిపురం, హైదరాబాద్.
   (సిడి2) **శ్రీ జి. రామారావు,** డి.నెం.13-1-24/1, అలిత్ సత్యం కాంపౌండ్, న్యూ ఎస్‌డిబి కాలనీ, హైదరాబాద్.
3. అమ్మకం కొరకు నిర్ణయించిన తేది నాటికి **రూ.89,93,388/- (తేది.31.05.2022 వరకు మాత్రమే వడ్డీ లెక్కించబడినది) (తేది.01.05.2006 నుండి 31.05.2022 వరకు రూ.16,07,223.71 పై నెలవారీ వడ్డీ @ 12.25% p.a)** + భవిష్య వడ్డీ, కాస్ట్స్ మరియు ఖర్చులతో కలిపి చెల్లించవలెనని ఇందుమూలముగా తెలియచేయబడినది.
4. కావున ఇందుమూలముగా ఈ దిగువ సంతకందారుడు రికవరీ సర్టిఫికేట్ ప్రకారం ఈ దిగువ వివరముగా చెప్పిన ఋణగ్రహీతల యొక్క షెడ్యూలు ఆస్తులను సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ **https://www.tenderwizard.com/HUDCO EAUCTION** ద్వారా **"ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం"** జరుపగలమని ఆదేశించినారు. ఈ దిగువ చెప్పిన ప్రతి ఐటమ్ / షెడ్యూల్ ఆస్తికి ఎదురుగా వేలం తేదీలు, బిడ్ ప్రతులు సమర్పించు చివరి తేదీ, రిజర్వు ధర, ధరావత్తు జమ, బిడ్ పెంపుదల మొత్తము మరియు వేలం సమయం వివరములు చెప్పబడినవి.

**బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది.09.06.2023 (సా॥ 4.00 గం॥ల వరకు) ఇ-వేలం తేది.13.06.2023**

| షెడ్యూల్ / ఫ్లాట్ నెం (లు) | చ॥గ॥లు యొక్క విస్తీర్ణం | రిజర్వు ధర రూ.లలో | జమచేయవలసిన ధరావత్తు రూ.లలో | బిడ్ పెంపుదల మొత్తం రూ.లలో | ఇ-వేలం సమయం* |
|---|---|---|---|---|---|
| షెడ్యూల్-ఏ (దయచేసి వివరాల కొరకు దిగువ చెప్పబడిన షెడ్యూల్‌ను చూడండి) | విశాఖపట్నం యొక్క మున్సిపల్ కార్పొరేషన్ వారి పరిధిలోని. వాల్తేరు వార్డు యొక్క టి.ఎస్.నెం.62, బ్లాక్ నెం.6 ప్రకారం బాలాజీ నగర్ వద్ద ఉన్న శ్రీ కృష్ణాంజలి టవర్స్ నందు నాల్గవ అంతస్తులోని 1390 చ॥అ॥లు విస్తీర్ణంతో ఉన్న ఫ్లాట్ నెం.టిఎఫ్-04. | రూ.49,50,000/- | రూ.4,95,000/- | రూ.50,000/- | ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు |

* వేలం సమయం - అపరిమిత 5 ని॥లు ప్రతిసారి పొడిగింపు, అనగా వేలం ముగియుటకు ముందుగా ఆమోదించిన బిడ్ ఉన్నచో ఇ-వేలం సమయం ప్రతీసారి 5 ని॥లు పొడిగించబడును.

5. సర్వీస్ ప్రొవైడరు యొక్క వెబ్‌సైట్ **https://www.tenderwizard.com/HUDCO EAUCTION** ద్వారా **"ఆన్‌లైన్ ఇ-వేలం"** నందు పాల్గొనవలసినదిగా కొనుగోలుదారులను ఆహ్వానించుచున్నారు. సర్వీస్ ప్రొవైడర్ యొక్క చిరునామా వివరములు : **మెస్సర్స్ ఐటిఐ లి., (టెండర్ విజర్డ్) సంప్రదించు వ్యక్తి : శ్రీ సి.హెచ్. ప్రవీణ్ కుమార్, ఫోన్ నెం.7893432454, ఇ-మెయిల్ ఐడి : kc@etenderwizard.com.**
6. కాగోరు కొనుగోలుదారులు / బిడ్డర్లు తమ బిడ్ ప్రతులను సమర్పించుటకు మరియు ఇ-వేలం ద్వారా అమ్మకం విధానములు, ఆన్‌లైన్ నమోదు, యూజర్ ఐ.డి, పాస్‌వర్డ్, ఆన్‌లైన్ శిక్షణ పద్ధతులు లేదా ఏ సహాయము కొరకు సర్వీస్ ప్రొవైడరును సంప్రదించవలసి ఉంటుంది. మా వెబ్‌సైట్ **https://www.tenderwizard.com/HUDCO EAUCTION** దర్శించటం ద్వారా ఇ-వేలం అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలిసికొనవలసినదిగా సలహా ఇవ్వడమైనది.
7. ఆసక్తి గల కాగోరు కొనుగోలుదారులు తమ ధరావత్తు మొత్తము RTGS/NEFT/నిధులు బదిలీ **ఖాతా సంఖ్య 069010200013192, ఖాతా పేరు : యాక్సిస్ బ్యాంక్ కలెక్షన్ ఖాతా. బ్యాంక్ & బ్రాంచి : యాక్సిస్ బ్యాంక్ బెంజ్ సర్కిల్ బ్రాంచి, విజయవాడ, IFSC Code UTIB0000069** వారి ఖాతాతో జమచేయవలెను మరియు ఆన్‌లైన్ బిడ్ ప్రతులు సంబంధిత వివరములు అనగా ధరావత్తు జమచేసిన ధృవీకరణ, పాన్‌కార్డ్, చిరునామా & గుర్తింపు ధృవీకరణలతో పై టేబుల్ నందు చెప్పబడిన చివరి తేదీన కానీ లేదా ముందుగా సమర్పించవలెను మరియు బిడ్ ప్రతులు పూర్తిగా నింపబడి పై డాక్యుమెంట్లు స్వీయ ధృవీకరణలతో పాటుగా రిజిష్టర్ పోస్ట్ / స్పీడ్ పోస్ట్ / కొరియర్ ద్వారా ఈ దిగువ సంతకందారునకు **తేది.12.06.2023 సాయంత్రం 4.00 గం॥లలోగా** లేదా ముందుగా చేరునట్లుగా పంపవలెను. తపాలా ఆలస్యములు అంగీకరించబడవు. ప్రతీ ఆస్తికి ఎదురుగా గల ఐటమ్ నెం నందు చెప్పబడిన ధరావత్తు సొమ్ము జమచేసిన ధృవీకరణతో పాటుగా విడివిడిగా బిడ్ ప్రతులను సమర్పించవలెను. ప్రతీ ఆస్తికి ఎదురుగా గల ఐటమ్ నెం నందు చెప్పబడిన ధరావత్తు సొమ్ము జమచేసిన ధృవీకరణతో పాటుగా విడివిడిగా బిడ్ ప్రతులను సమర్పించవలెను.
8. ఆసక్తి గల కాగోరు కొనుగోలుదారులు పూర్తి నియమములు, నిబంధనలు, సందేహములు, సహాయము, షెడ్యూల్ ఆస్తులు తనిఖీ, ఆస్తి దస్తావేజులు మరియు ప్రస్తుత తాజా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్స్ తనిఖీ చేసికొనుటకు దయచేసి **శ్రీ ఎస్. ఎమ్. శ్రీనివాస్, (జాయింట్ జనరల్ మేనేజర్ (Law)), (మొబైల్ నెం.9449810982) (ల్యాండ్ లైన్ నెం.0866-2493306), ఇ-మెయిల్ : vro@hudco.org** సంప్రదించవలసినదిగా కోరడమైనది. వేలంనకు ఉంచిన ఆస్తి తనిఖీ చేసికొని తమంతట తామే సంతృప్తి చెందినట్లుగా భావించడమైనది. **బ్యాంక్ యొక్క ప్రధాన అధికారి ఆస్తి బదిలీ మరియు సంబంధిత హక్కు దస్తావేజులు విజేత బిడ్డరు పేరుపై బదిలీ చేయుదురు. ఈ దిగువ సంతకందారునిచే అమ్మకం ధృవీకరించబడును.**

**ఆస్తి యొక్క పూర్తి వివరములు**

**షెడ్యూల్ - 'ఏ'**

విశాఖపట్నం సబ్-రిజిష్ట్రేషన్ జిల్లా మరియు విశాఖపట్నం యొక్క మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వాల్తేరు వార్డు యొక్క టి.ఎస్.నెం.62, బ్లాక్ నెం.6 ప్రకారం బాలాజీ నగర్ వద్ద ఉన్న శ్రీ కృష్ణాంజలి టవర్స్ యొక్క నాల్గవ అంతస్తులోని 1390 చ॥అ॥లు విస్తీర్ణం నందు ఫ్లాట్ నెం.టిఎఫ్-4 తో ఉన్న మొత్తం విస్తీర్ణం 1212.75 చ॥గ॥లులోని 30 చ॥గ॥లు లేదా 25.083 చ॥మీ॥లు అవిభాజ్యమైన మరియు నిర్ధిష్టపరచని వాటాతో కలదు. **హద్దులు : తూర్పు** : సర్వే నెం.62లోని 20 అ॥ల వెడల్పులో ఉన్న ఖాళీ స్థలం,రోడ్డు ప్రయోజనం కొరకు రియల్ ఎస్టేట్ వదిలివేయబడినది, **దక్షిణం** : సర్వే నెం.63 - కరకచెట్టు రోడ్డు (ప్రస్తుతం పెదవాల్తేరు నుండి సిరిపురం జంక్షన్ వరకు రోడ్డు వయా ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆఫీస్), **పడమర** : ఖాళీ స్థలం మరియు ప్రస్తుతం ఉన్న ఇంటి డోర్ నెం.8-1-4, **ఉత్తరం** : బొబ్బిలిశెట్టి కామరాజు నుండి ఆంధ్ర జమీందారు కొనుగోలు చేసిన సర్వే నెం.62 లో భాగమైన ఖాళీ స్థలం. (ప్రస్తుతం డోర్ నెం.9-42-9/1 తో ఉన్న ఇల్లు మరియు శ్రీమతిఎ. రాజేశ్వరి గారికి చెందిన స్థలం. **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.టిఎఫ్-4 యొక్క హద్దులు : తూర్పు** : ఫ్లాట్ నెం.టిఎఫ్-3, **దక్షిణం** : 80 అ॥ల రోడ్డుకు ఎదురుగా ఖాళీ స్థలం, **పడమర** : ఖాళీ స్థలం, **ఉత్తరం** : లిఫ్ట్.

**(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.21 ఏప్రిల్, 2023 న జారీచేయబడినది)**

(బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు
రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

## స్పందన అర్జీదారులతో ముఖాముఖి



నర్సీపట్నం, మే 5, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం శుక్రవారం అర్జీదారులతో ముఖాముఖి కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హెచ్ఐవి.జయరాం అధ్యక్షతన నేరుగా పెండింగ్లో ఉన్న సమస్యల అర్జీదారులతో మాట్లాడి అక్కడికక్కడే అధికారులతో సమస్యలు పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. టౌన్ సిఐ నమ్మి గణేష్, రెవెన్యూ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో రెండు స్వర్ణ పతకాలు



నర్సీపట్నం, మే 5, ప్రభాతవార్త

సీనియర్ రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాక్సింగ్ టోర్నమెంట్లో నర్సీపట్నం క్రీడాకారులు రెండు స్వర్ణ పతకాలు సాధించారు. ఈ టోర్నమెంట్ ముగ్గురు సీనియర్ ఉమెన్ బాక్సర్లు పాల్గొనగా అందులో కోలుకుల కృష్ణవేణి ఎ (60కేజీ), బొంతు మౌనిక (80కేజీల విభాగంలో ఫైనల్‌కి చేరి అందులో విజయంతో పాటు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ పోటీలు తిరుపతిలో ఈ నెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరిగాయని, ఇవి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహిస్తున్నారని శాప్ కోచ్ అబ్బు తెలిపారు. వీరికి శాప్ అధికారులు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు అభినందించి పతకాలు అందజేశారు.

## ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సందర్శించిన డి.ఎస్.పి ప్రవీణ్ కుమార్



నర్సీపట్నం, మే 5, ప్రభాతవార్త

నర్సీపట్నం టౌన్ స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరుగుతున్న సంజూస్ అకాడమీ వారి ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను డీఎస్పీ ప్రవీణ్ కుమార్ సందర్శించారు. విద్యార్థులు చేసిన బాక్సింగ్ విన్యాసాలను తిలకించి మురిసిపోయారు. వారి చేతుల మీదుగా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు శరీర దృఢత్వాన్ని పెంచడమే కాకుండా ఉద్యోగాలు పొందేందుకు ఆటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నర్సీపట్నం టౌన్‌గా పనిచేస్తున్న గణేష్ ఈ స్పోర్ట్స్ కోటాలోనే ఉద్యోగాన్ని సంపాదించారని, ఈ క్రీడల వల్ల ఎంతో ఉపయోగం ఉందని, ఉద్యోగాలు రిక్రూట్‌మెంట్‌లో కానీ, ఉన్నత చదువులు చదివినప్పుడు కానీ, ఈ క్రీడల వల్ల శరీర ఆరోగ్యానికి, దృఢత్వానికి, జ్ఞాపక శక్తికి, శరీర దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నింజాస్ అకాడమీ చైర్మన్ నెలగా నారాయణరావు, కార్యదర్శి వి.బుగున్నాడం, డైరెక్టర్స్ బోళం 6వ, కోచ్ శేఖర్, కోచ్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు సి.హెచ్.సిలో పూర్తి స్థాయి వైద్య సిబ్బందిని నియమించాలి

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



ముంచంగిపుట్టు, మే 5, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ముంచంగిపుట్టు ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది నియమించాలని సిహెచ్‌సి అయిందని కనీసం గైనిక్ కూడా నియమించలేని దుస్థితి నెలకొందని అదే విధంగా హెచ్ఎన్‌సిలో కూడా కనీస సిబ్బంది లేరని ఇది చాలా దుర్మార్గమని గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హయాంలో పి.హెచ్.సి ఉన్న ఆసుపత్రిని సి.హెచ్.సిగా మార్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని సి.హెచ్.సిలో సిబ్బంది పెరగవలసిన అవసరం ఉందని ఇదే విషయమై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి విన్నవించడం జరిగిందన్నారు. ఆసుపత్రుల మీద ప్రభుత్వ అధికారుల దృష్టి సారించాలని ఆసుపత్రుల లో పూర్తి స్థాయి వైద్య సిబ్బంది నియమించాలని ఎక్కడికి వెళ్లిన ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పూర్తి స్థాయిలో మెడికల్ సిబ్బంది లేదని చిన్నపిల్లలకు సంబంధించిన సిబ్బంది ఉండాలని గతంలో తెలుగుదేశం హయాంలో ఏటువంటి సమస్య లేకుండా ఉండేదని కనీసం వైసీపీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఏకాదామిక్ సీజన్ కావడం వల్ల వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల జనరల్ సెక్రెటరీ కొంతేం జగ్గరాయ్, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రెటరీ పాంగి శాస్త్రిబాబు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, జోలుపుట్టు మాజీ సర్పంచ్ రామస్వామి, టీడీపీ నాయకులు నిలకంఠపాత్రో, బ్రైసో, కిల్లో లైకోన్, కోటో కామరాజు, పెల్లమల చిరంజీవి, రామదాసు, సుబ్రహ్మణ్యం, మధు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఖచ్చితంగా దోమల నివారణ పిచికారీ చేయించుకోవాలి



ముంచంగిపుట్టు, మే 5, ప్రభాతవార్త

గ్రామాల్లో దోమల నివారణ పిచికారీ ఖచ్చితంగా చేయించుకోవాలని వైస్ ఎంపీపీ ఎస్.భాగ్యవతి అన్నారు. మండలంలో గల వనుగుమ్మ పంచాయితీ కేంద్రంలో మొదట విడత మలేరియా దోమల నివారణ మందు పిచికారీని శుక్రవారం వైద్య శాఖ అధికారులు చేయించారు. పిచికారీని వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీడీవో రమేష్‌లు పర్యవేక్షించారు. దగ్గర నుంచి ఇళ్ల లోపల పిచికారీ చేయిస్తూ దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లో గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ భాగ్యవతి మాట్లాడుతూ గ్రామాల్లో గిరిజనులంతా వైద్య సిబ్బందికి సహకరించి, ఇళ్ల లోపల ఖచ్చితంగా పిచికారీ చేసుకోవాలని, మలేరియా జ్వరాల బారిన పడకుండా ఉండాలని, వైద్య శాఖ అధికారుల ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆమె గిరిజనులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పీలు ఆశా కార్యకర్తలు, వార్డు మెంబర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఐటిడిఏ స్పందనలో 73 అర్జీలు స్వీకరణ



పాడేరు, మే 5, ప్రభాతవార్త

పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనలో 73 అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్, వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. భూ వివాదాలు, తాగునీటి సమస్యలు, రహదారులు, విద్యుత్ సౌకర్యం వంటి సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు మాట్లాడుతూ స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ మాట్లాడుతూ గిరిజన సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక ఫోకస్ పెట్టాలని చెప్పారు. జిల్లా అధికారులు స్పందనకు హాజరు కానప్పుడు స్పందనపై అవగాహన ఉన్న దిగువ శ్రేణి అధికారులను స్పందనకు పంపించాలని సూచించారు.

### స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు

అరకు వ్యాలీ మండలం బొండాం పంచాయితీలోని పివిటిజి గ్రామాలైన రంగిని పాడు, రేగ, కరకవలస, కొరియాగుడ, జయంతి వలస, రంపుడు వలస, బలియగూడ గ్రామాలకు రోడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పించాలని సర్పంచ్ దురియా భాస్కర రావు వినతిపత్రం సమర్పించారు. చింతపల్లి మండలం లబ్బంది కొత్తవీధి గ్రామంలో ప్రేమాకరరావు భార్య భారం మీనాక్షికి తన భూమిని లీజుకి ఇచ్చానని తనకు తెలియ కుండా తప్పుడు పత్రాలతో భూమిని రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారని దానిని నిలుపదల చేయాలని కేదరి వెంకట స్వామి ఫిర్యాదు చేశారు. హుకుంపేట మండలం కొట్నాపల్లి గ్రామానికి చెందన సిందికోడి మోహన్ బాబు పి.ఎం. ఇ.జి.పి. పథకం కింద కోళ్లు, గొర్రెలు పెంచుకొనుటకు రుణం మంజూరు చేయాలని వినతిపత్రం అందజేసారు. కొయ్యూరు మండలం నల్లగొండ పంచాయితీ బొయఊట, కొత్తవీధి గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ఆశ

### కార్యకర్తను నియమించాలని గ్రామస్తులు

పి.నాగేశ్వరరావు, పి.భీమరాజు వినతిపత్రంలో కోరారు. జి.మాడుగుల మండలం పెదవలస గ్రామస్తులు జి.రాంబాబు, గెమ్మిలి వెంకటరావు ఎన్టీఆర్ గృహ పథకంలో ఇళ్లు నిర్మించి నాలుగేళ్లు గడిచినా బిల్లులు మంజూరు కాలేదని ఫిర్యాదు చేశారు. దుంబ్రిగుడ మండలం సొవ్వ గ్రామానికి చెందిన గొర్లియ వరజమ్మ తన కుమారుడు జి.షణ్ముఖ్ వరుణ్ సికిల్ సెల్ ఎనిమియాతో బాధపడుతున్నాడని సికిల్ సెల్ ఎనిమియా పింఛన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డి.ఆర్.ఓ, పి.అంబేద్కర్, వివి ఎస్ శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సి.జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ కె.వేణుగోపాల్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, డిపిఓ.కొండలరావు, డిఎల్‌పిఓపి ఎస్.కుమార్, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ రక్తదానం

### తీవ్ర వాద నియంత్రణతో పాటు ప్రజల ఆరోగ్య రక్షణ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మే 5, ప్రభాతవార్త

సిఆర్పిఎఫ్ సిబ్బంది తీవ్రవాద నియంత్రణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముందుకు రావటం అభినందనీయమని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ చైర్మన్ సుమిత్‌కుమార్ సిఆర్పిఎఫ్ సిబ్బందిని అభినందించారు. శుక్రవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సిఆర్పిఎఫ్ సిబ్బంది, అధికారులు రద్దీ నియంత్రణ, అల్లర్ల నియంత్రణ, తీవ్రవాద కార్యకలాపాలు నియంత్రణ, సమస్యాత్మక ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షణ, తదితర విధులతో తీరిక లేకుండా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముందుకు వచ్చి రక్తందానం చేయటం సంతోషకరమన్నారు. 198వ బెటాలియన్‌కు సంబంధించి సిఆర్పిఎఫ్ కమాండెంట్ రాజేష్ పాండే సూచనల మేరకు రూడకోట, నుర్మతి జి.మాడుగుల, పెదబయలు ఔట్ పోస్టుల నుండి 25 మంది, 234వ బెటాలియన్ కు సంబంధించి కమాండెంట్ సంజీవ్ ద్వివేది సూచనలు మేరకు పాడేరు ఔట్ పోస్ట్‌కు చెందినా ఆరుగురు సిఆర్పిఎఫ్ సిబ్బంది ఈ శిభిరంలో పాల్గొని రక్తదానం చేశారు. వీరితో పాటు పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ 26వ సారి రక్తందానం చేయటానికి ముందుకు రావటం విశేషం. ఈయన ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్త దాన శిభిరాలలో పాల్గొని రక్తం దానం చేయటం అలవాటుగా మార్చుకున్నారు.

### వీల్ చైర్ల పంపిణీ

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో భాగంగా విభిన్న ప్రతిభావంతులైన నలుగురు వికలాంగ లబ్ధిదారులకు వీల్ చైర్లను కలక్టర్, రెడ్ క్రాస్ చైర్మన్ బహూకరించారు. రెడ్ క్రాస్ సంస్థ అందించిన ఆరు వీల్ చైర్లలో ఇప్పటికే ఇద్దరు లబ్ధిదారులను గుర్తించి గత వారం పంపిణీ చేయటం జరిగింది. మిగిలిన నలుగురు లబ్ధిదారులను గుర్తించి శుక్రవారం పంపిణీ చేశారు. పేద బడుగు వర్గాల ప్రజలకు సేవలు అందించటానికి రెడ్ క్రాస్ ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా కలక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డిఆర్ఓ పి.అంబేద్కర్, పరిపాలనాధికారి చిన్ని కృష్ణ, సిఆర్పిఎఫ్ 198వ బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ భగత్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ బి.ఉదయ్ కుమార్, 234వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎ.మురగావేలు, పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్, జి.మాడుగుల ఎస్ఐ ఎ.శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ సభ్యులు సూర్య రావు, జయలక్ష్మి, లోహితాస్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు మర్రి కామయ్యకు ఘన నివాళులు



పాడేరు, మే 5, ప్రభాతవార్త

ప్రముఖ ఆదివాసీ స్వాతంత్ర్య సమర యోధుడు మర్రి కామయ్యకు ఘన నివాళులర్పించారు. మర్రి కామయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జె.సుభద్ర, జిసిసి 3 అధ్యక్షురాలు డా.శోభ స్వాతిరాణి మర్రి కామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి.గొందూరు సర్పంచ్ సీదరి రాంబాబు, కలెక్టర్ కార్యాలయం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధుల సక్రమ నిర్వహణతో మాతృ మరణాల నియంత్రణ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




పాడేరు మే 5, ప్రభాతవార్త

ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎం., అంగన్వాడీ సూపర్‌వైజర్లు, సిడిపిఓలు, మెడికల్ అధికారులు వారికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహిస్తే మాతా శిశు మరణాలు జరగవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మాతృ మరణాలపై కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ తల్లి జన్మనిస్తూ మరణించ కూడదని, శిశువు జన్మిస్తూ మరణించ కూడదని కలక్టర్ స్పష్టం చేశారు. ఇటీవల ముంచింగిపుట్టు, కొయ్యూరు, చింతపల్లి, జికేవీధి, దుంబ్రిగుడ, హుకుంపేట మండలాల ఫరిధిలో మరణించిన మాతృ మరణాలపై సంబంధిత మెడికల్ అధికారులు, సిడిపిఓలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తల నుండి వివరణ తీసుకున్నారు. ప్రతి నెలలో గర్భిణులను తప్పనిసరిగా సందర్శించి వారికి రక్త హీనత, బరువు తక్కువ బిడ్డలు, ఇతర వ్యాధుల గూర్చి అవగాహన కల్పించాలని, వారికి అవసరమైన పౌష్టికాహారం, ఐరన్, పోలిక్ ఆసిడ్ మాత్రలు వేయించాలని, ఎప్పటికప్పుడు వారికి బరువు, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి అప్రమత్తం చేయాలని, పచ్చ కామెర్లు, రక్త హీనత, హైరిస్క్ గర్భిణీల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అదే విధంగా గర్భిణులను ముందుగానే గుర్తించి నమోదు చేయటం, ఫాలో అప్ చేయటం ద్వారా మరణాల నియంత్రణకు అవకాశం ఉంటుందన్నారు. డెలివరీని ముందుగానే గుర్తించి ఆసుపత్రి ప్రసవాలకు సంసిద్ధం చేయాలన్నారు. హెపటైటిస్ బి, హెచ్ఐవి పరీక్షలు కూడా నిర్వహించాలన్నారు. రికార్డులు సరిగా నిర్వహించని దుంబ్రిగుడ పిహెచ్‌సి మెడికల్ అధికారి, ఎఎన్ఎం, ఆశ, సూపర్‌వైజర్ల నుండి సంజాయిషీ కోరాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. నలుగురు మించి పిల్లలను కనడం వల్ల రక్తహీనత, తదితర సమస్యలతో మరణించే అవకాశం ఉన్నందున అటువంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ బాషా, ఐసిడిఎస్ పథక సంచాలకులు ఎస్.సూర్యలక్ష్మి, జిల్లా ఆసుపత్రి పర్యేక్షకులు డా.కృష్ణారావు, పెదబయలు, ఆర్జే పాలెం, తాజంగి, సీలేరు, దుంబ్రిగుడ, హుకుంపేట పిహెచ్‌సిల మెడికల్ అధికారులు, సంబంధిత సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఆషా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పాఠ్యపుస్తకాలు వచ్చేస్తున్నాయి

కోటవురట్ల, మే 5, ప్రభాతవార్త

కోటవురట్ల మండలానికి రెండు రోజుల్లో పాఠ్యపుస్తకాలు వస్తున్నాయని, సిబ్బంది సిద్ధంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి పి.అప్పారావు అన్నారు. స్థానిక మండల రిసోర్స్ సెంటర్‌లో విద్యాశాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వచ్చిన పాఠ్యపుస్తకాలను సరిచూసుకొని జాగ్రత్త భద్రపరచాలన్నారు. పుస్తకాలు వచ్చిన వెంటనే సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు అప్పగించాలన్నారు.

## మండలంలో ఆస్తి పన్ను బకాయిలు రూ.52.26 లక్షలు

కోటవురట్ల, మే 5, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో ఆస్తి పన్ను బకాయిలు రూ.52.26 లక్షలు ఉన్నట్లు మండల పంచాయితీ విస్తరణ అధికారి ప్రేమ సాగర్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోటవురట్లలో ప్రభుత్వ భవనాలకు సంబంధించిన బకాయిలు ఎక్కువగా ఉండడంతో లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నట్లు తెలిపారు. మండలంలో అత్యధికంగా ఆస్తు పన్ను వసూలైన పంచాయితీ రామచంద్రపాలెం కాగా తక్కువ వసూలైన పంచాయితీ లింగాపురం అని తెలిపారు.

## ఎం.కోడూరులో కొత్త పెన్షన్లు పంపిణీ



మాడుగుల, మే 5, ప్రభాతవార్త

ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు కొత్తగా మంజూరు చేస్తున్న పెన్షన్లు మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో శుక్రవారం పంపిణీ చేశారు. మొత్తం ఆరుగురు కొత్త లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు చేతుల మీదుగా అందజేశారు. పెన్షన్ సద్వినియోగపరుచు కోవాలని లబ్ధిదారులకు సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సహకార సంఘం అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేష్, మాజీ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు పాల్గొన్నారు.

## అరకులోయలో గిరిబాల చిల్డ్రన్స్‌క్లబ్ జిల్లా వర్క్ షాప్ సమ్మర్ క్యాంపు



అరకులోయ, మే 5, ప్రభాతవార్త

అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో శుక్రవారం గిరిబాల చిల్డ్రన్స్ క్లబ్ వర్క్ షాప్ జరిగింది. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో బాలల ఆంధ్ర ప్రదేశ్ చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ కోరెడ్ల రామ ప్రభ పాల్గొని మాట్లాడారు. గిరిజన ప్రాంతంలో విద్య, వైద్య పరంగా వెనుకబడిన గిరిజన విద్యా ర్థులకు, విజ్ఞానం, వినోదం, వికాసం పెంపొందించడానికి గిరిజన ప్రాంతంలో గిరి బాలనేస్తం ఆధ్వ ర్యంలో 3సం.ల నుంచి గిరిబాల నేస్తం చిల్డ్రన్స్ సమ్మర్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రకృతి పట్ల, సమాజం పట్ల, ఆసక్తి పెంచడం, స్నేహితులతో ఆటలు, ఇంటి పనిలో సహాయం, అల వాట్లు వారిలో నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెతికి తీసే బొమ్మలను తయారు చేయడం, ఆట, పాట నృత్యం వారికి తెలియపరుస్తూ పదిమందితో కలిసిమెలిసి ఉండటం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుతూ గిరిబాల నేస్తం గిరిజన ప్రాంతం విజ్ఞానం వినోదం వికాసం పెంచడం గిరిజన ప్రాంతంలో చిల్డ్రన్స్ డే సందర్భం గా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిబాల నేస్తం జిల్లా కన్వీనర్ వివి జయ మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వర్క్ షాప్‌లో ఏజెన్సీ 11 మండలాలకు చెందిన 50 మంది పిల్లలు, పెద్దలు హాజరైనట్లు తెలిపారు. కాగా గిరి నేస్తం చిల్డ్రన్స్ క్లబ్‌కి ఆసరా చారిటబుల్ సొసైటీ, రోటరీ క్లబ్ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరి బాల నేస్తం జిల్లా నాయకులు పి కుమారి, ఎస్ నాగేంద్ర, ఎం.చిట్టిబాబు, మోనీత్ దేవదాసు, రాధిక, సంధ్య, మీనా తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం కేంద్రం ఇస్తుందని తెలియదా



మాడుగుల, మే 5, ప్రభాతవార్త

రేషన్ బియ్యం తమ ప్రభుత్వం ఇస్తుందని కొందరు వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మండల సంతోషి సుబ్బలక్ష్మీ మండిపడ్డారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రాబోవు డిసెంబర్ వరకు కేంద్ర ప్రభుత్వం ఆహార భద్రతలో భాగంగా ప్రతి పౌరుడికి ఐదు కేజీలు చొప్పున దేశవ్యాప్తంగా బియ్యం పంపిణీ జరుగుతుందనీ ఈ విషయం వైసిపి నాయకులకు తెలియకపోవడం విచారకరమన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ఫ్రీగా ఇచ్చిన బియ్యాన్ని ప్రజలకు ఇస్తూ కేంద్ర ప్రభుత్వ 28 రూపాయలు వాటాతో లబ్ధిదారునికి ఒక రూపాయికి ప్రభుత్వం ఇవ్వాల్సిన బియ్యాన్ని గత ఆరు నెలల నుంచి సక్రమంగా పంపిణీ చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్న వైసీపీ, ఈ రోజు మేమే ఇస్తున్నామని చేస్తున్న ప్రచారానికి సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు, బియ్యం పంపిణీలో కేంద్ర వాటా ఎంత? రాష్ట్ర వాటా ఎంత? గత సంవత్సరం బట్టి ఏం జరుగుతుందనే విషయాన్ని తెలుసుకోవాలని ఆమె కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగపరచుకోండి : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, మే 5, ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగ పరుచుకోవాలని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలం తట్టబంద సచివాలయం పరిధిలో నిర్వహించిన గడపగడపకి కార్యక్రమంలో ఆయ న పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలు అందుబాటులోకి రావాలంటే మరల జగనన్న ముఖ్యమంత్రి కావాలని అందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. అలాగే గ్రామాలలో మంచినీరు విద్యుత్తు రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి జరుగుతుందని అవసరమైన చోట్ల నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీవోకి వినతిపత్రం అందజేసిన రెడ్డి అసోసియేషన్ సభ్యులు



భీమునిపట్నం, మే 5, ప్రభాతవార్త

రాష్ట్ర రెడ్డిక సంఘం డైరక్టర్ శీరపు అప్పలరెడ్డి ఆధ్వర్యంలో రెండవ వార్డు ప్రెసిడెంట్ చిల్ల భాస్కర్ రెడ్డి సమిలీకృతతో రెడ్డి అసోసియేషన్ వారు రెడ్డి కులస్తులను రెడ్డిక కులంలో కలపాలని రెవెన్యూ డివిజనల్ అధికారి భాస్కర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ డైరెక్టర్ శీరపు అప్పలరెడ్డి మాట్లాడుతూ 1930 నుంచి 1950 వరకూ విశాఖ జిల్లా శ్రీకాకుళం జిల్లా కలిసి ఉండేది 1979 జూన్ 1న వైబ్రికేషన్‌లో విజయనగరం జిల్లా ఏర్పడింది. అప్పటి వరకూ భీమిలి నియోజకవర్గంలో సగం మున్సిపాలిటీ విజయనగరం జిల్లా బోగాపురంలో కలిసి ఉండేదని అప్పట్లో బోగాపురంకి సంబందించిన రెడ్డి కులస్తులను రెడ్డిక (బిసి) కులస్తులుగా పరిగణించి భీమిలి నియోజకవర్గంలో మిగతా వారిని రెడ్డిలుగా వదిలేసారని ఉత్తరాంధ్రలో రెడ్డిలు రెడ్డిక (బిసి) వెనుకబడిన తరగతులుగా పిలవబడతారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని కులాలతో పాటు రెడ్డిక కులంనకు ప్రత్యేక చేకూర్చారని రెడ్డిక చైర్మన్ డైరెక్టర్‌లు ఉన్నప్పటికీ మిగతావారికి ఎలాంటి సౌలబ్యత లేకుండా పోతుందని భవిష్యత్తులో భావితరాలకు విద్య ఉపాధిలో సౌలభ్యాలు చేకూరేలా రెడ్డి కులస్తులను కూడా రెడ్డిక (బిసి)లుగా చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అసోసియేషన్ కార్యచరణ సభ్యులు పాల్గొన్నారు.

## వేములవలసలో లోపించిన పారిశుద్ధ్యం



ఆనందపురం, మే 5, ప్రభాతవార్త

మండలంలో వేములవలస గ్రామపంచాయితీ పరిధిలో పారిశుద్ధ్యం కొన్ని రోజులుగా స్తంభించి పోయింది. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ కుప్పలు కుప్పలుగా పేరుకుపోయాయి. మార్కెట్లో అయితే చెప్పనక్కర్లేదు. కోట్లలో ఆదాయం పనిలో మాత్రం శూన్యం దీనికి కారణం గత కొన్ని రోజులుగా పారిశుద్ధ్య కార్మికులకి పంచాయితీ కార్యదర్శి సయోధ్య కుదరడం లేదని అందువల్ల కార్మికులు విధులను బహిష్కరించవలసి వచ్చిందని వాదనైతే బలంగా వినిపిస్తుంది. అందువల్ల పంచాయితీలో ఉన్న అన్ని వీధుల్లో కూడా కలుషితంగా మారిపోయింది. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఈ చెత్తాచెదారం వల్ల డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని అసలు కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో బాధ్యత వహించాల్సిన పంచాయితీ కార్యదర్శి ఈ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో, మేజర్ పంచాయితీలో ఇలాంటి సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజల పరిస్థితి ఏంటి అని పంచాయితీ ప్రజలు వాపోతున్నారు.

## అరకులో ఏపిటిఎఫ్ ఉద్యమ అధ్యయన తరగతులు



అరకులోయ, మే 5, ప్రభాతవార్త

అరకులోయ ఏపీ టూరిజం పున్నమి ఇష్టాగోష్టి సమావేశం మందిరంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉద్యమ అధ్యయన తరగతులు జరిగాయి. దీనిలో భాగంగా శుక్రవారం రెండవ రోజు ఉదయం 10గం.కు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎ.నరసింహారెడ్డి పాల్గొని విద్యా - ప్రజాస్వామ్యం, సాంఘిక న్యాయం అనే అవసరం మీద మాట్లాడారు. విద్య సమాజ అభివృద్ధికి పునాదిగా ఉంటుందని, ఏ సమాజంలో అయితే విద్య ప్రజాస్వామ్యకీరించబడుతుందో ఆ సమాజంలో సాంఘిక న్యాయం ఉంటుందన్నారు. ప్రపంచ దేశాలన్ని రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగ పీఠిక అత్యున్నతమైనదని, భారత రాజ్యాంగ పీఠిక వెలుగులో భారతదేశం విద్యను ప్రజాస్వామ్యంను అర్థం చేసుకోవచ్చని, భారతదేశంలో అమలవుతున్న సాంఘిక న్యాయం రాజ్యాంగ పీఠికకు భిన్నంగా ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ఏ దేశంలో నైనా ప్రజాస్వామిక వ్యవస్థ లేకుండా ప్రజాస్వామ్య విద్య లభ్యం కాదని, ప్రజాస్వామిక విద్య అమలు కాకుండా సమాజం ప్రజాస్వామికం కాదని, ప్రజాస్వామిక విద్య, ప్రజాస్వామిక సమాజం లేని చోట సాంఘిక న్యాయం సాధ్యం కాదని కాబట్టి ఉపాధ్యాయులు ప్రజాస్వామ్య రాజ్యం, సమాజం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. సమావేశానికి సమన్వయకర్తగా అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సన్యాసి నాయుడు వ్యవహరించారు. మధ్యాహ్నం జరిగిన రెండో సెషన్లో ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పుల భానుమూర్తి మాట్లాడుతూ దృక్పథం పని విధానం అనే అవసరం మీద మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కు 75 ఏళ్ల పోరాట చరిత్ర ఉందని, ఈ సమాజం పట్ల కొన్ని మౌలిక అభిప్రాయాలు ఉన్నాయని, దాని వెలుగులో ఫెడరేషన్ ఒక దృక్పథాన్ని ఏర్పరచుకుందని చెప్పారు. ఆ దృక్పథం వెలుగులో ఫెడరేషన్ పనిచేస్తున్నదని 75 ఏళ్ళలో ఫెడరేషన్ అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ, ఆ దృక్పథంతోనే ఎప్పటికీ ఒక మొనగాడు, సంస్థగా ఆంధ్రప్రదేశ్లో పనిచేస్తున్నదని తెలియజేశారు. ఈ సమావేశానికి సమన్వయకర్తగా ఏఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర ధనుర్జయ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమరాన త్రినాధ పాల్గొన్నారు. జి సత్యనారాయణ వందన సమర్పణతో ఉద్యమ అధ్యయన తరగతులు ముగిశాయి.

## తాటిపర్తి చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన డీఎస్పీ సుబ్బరాజు

మాడుగుల, మే 5, ప్రభాతవార్త

అనకాపల్లి డిఎస్పి సుబ్బరాజు శుక్రవారం సాయంత్రం మాడుగుల మండలం తాటిపర్తి పోలీస్ చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా సందర్శించి వివిధ వాహనాలను స్వయంగా తనిఖీ చేశారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డగా మారిన విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుండి ఈ చెక్ పోస్ట్ మీదుగా వాహనాలు రాకపోకలు జరుగుతుంటాయి. అనేకసార్లు వేల కేజీల గంజాయి ఈ ప్రాంతంలో పట్టుబడింది .అనేక వాహనాలు సీజ్ చేయబడ్డాయి. ఎంతోమంది అరెస్టు అయ్యారు. అయినప్పటికీ పరిస్థితి చక్కబడడం లేదు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపయలు అన్నట్టు అక్రమ రవణాదారుడు ఏదో రూపంలో మరోదారులైన ఎంచుకొని రవాణా సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో డిఎస్పి సుబ్బరాజు ఆకస్మిక పర్యటన జరిపి రాకపోకలు సాగిస్తున్న వాహనాలను తనిఖీ చేసి వాహనదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాటిపర్తి చెక్పోస్ట్ వద్ద సిబ్బందికి మరిన్ని సూచనలు చేస్తూ అక్రమ రవాణా పట్ల మరింత అప్రమత్తంగా ఉండి నిఘా పెంచాలని ఆదేశించినట్లు తెలిసింది. డీఎస్పీ వెంట మాడుగుల ఎస్సై దామోదర్ నాయుడు సిబ్బంది ఉన్నారు.



# కొడుకు ప్రమాణ స్వీకారానికి మాజీ ప్రధాని డేట్ ఫిక్స్

**బెంగళూరు, మే 5:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ విజయం సాధిస్తుందో చెప్పడం సాధ్యం కావడంలేదని కొందరు రాజకీయ నాయకులు అంటున్నారు. అయితే తన కుమారుడు హెచ్ డి. కుమారస్వామి కర్ణాటకకు మరోసారి ముఖ్యమంత్రి అవుతారని, ఆయన ఏ రోజు సిఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు అనే డేట్ కూడా చెప్పిన మాజీ ప్రధాని హెచ్ డి. దేవేగౌడ అందరికి షాక్ ఇచ్చారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి మూడు రోజులు మాత్రమే సమయం ఉండడంతో జెడిఎస్ పార్టీ తరపున మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ మాజీ సిఎం కుమారస్వామి పలు నియోజక వర్గాల్లో ప్రచారం చేస్తున్నారు. జెడిఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని హాసన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ ప్రధాని హెచ్ డి. దేవేగౌడ సంచలన వ్యాఖ్యలు చేశారు. మే 10వ తేదీన మన జెడిఎస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేస్తారని, 13వ తేదీ ఎన్నికల ఫలితాలు వస్తాయని, తర్వాత కర్ణాటకలో మన పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ప్రధాని దేవేగౌడ అన్నారు. మే 18వ తేదీన మీ కుమారన్న (హెచ్‌డి. కుమారస్వామి) కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ బాంబు పేల్చారు. మేము ఇప్పటికే బిజెపి హైకమాండ్‌తో అలాగే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌తో టచ్‌లో ఉన్నామని, త్వరలో కర్ణాటకలో అద్భుతం జరగబోతున్నదని మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ అన్నారు. కర్ణాటకలో బిజెపి, కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజారిటీ రాదని పలు సర్వేలు చెప్పడంతో ఆ రాష్ట్రంలో మేమే కింగ్ మేకర్లు అని జెడిఎస్ పార్టీ నాయకులు అనుకుంటున్నారు. కర్ణాటకకు తానే ముఖ్యమంత్రి అవుతానని రెండు రోజుల క్రితం మాజీ సిఎం కుమారస్వామి బహిరంగ సభలో ధీమా వ్యక్తం చేశారు. ఇంతకుముందు కూడా ఇలాగే లక్కీఛాన్స్‌తో కుమారస్వామి సిఎం అయ్యారు. అయితే ఒక అడుగు ముందుకు వేసిన మాజీ ప్రధాని హెచ్‌డి. దేవేగౌడ ఆయన కుమారుడు హెచ్‌డి. కుమారస్వామి ఏ రోజు సిఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు అనిడేట్ కూడా ఫిక్స్ చేయడం ఇప్పుడు కర్ణాటకలో హాట్ టాపిక్ అయింది.



# బాసిల్లీ డే పెరేడ్‌కు విశిష్ట అతిథిగా ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 5:** ప్రధాని నరేంద్రమోడీ ఫ్రాన్స్‌లోజరిగే బాసిల్లీ డే పెరేడ్‌కు విశిష్ట అతిథిగా హాజరు కాబోతున్నారు. భారత్‌ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం 25వ వార్షికోత్సవం సందర్భంగా మోడీ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానానికి స్పందించారు. జులై14వ తేదీ ప్యారిస్‌లో జరిగే బ్యాసిల్లీ పేరేడ్‌కు విశిష్ట అతిథిగా రావాలని ఫ్రాన్స్ కోరింది. ఫ్రెంచ్ సాయుధ బలగాలతోపాటే భారత్ సాయుధ బలగాల కంటింజెంట్ కూడా ఈ ప్రదర్శనలో పాల్గొం టుంది. భారత్‌ఫ్రాన్స్‌ల మధ్య వ్యూహాత్మక, సాంస్కృతిక, శాస్త్రీ య విద్యాపరమైన ఆర్థిక పరస్పర సహకారం కోసం మరోసారి అగ్రనేత లభేటీ ఉంటుందని తెలుస్తోంది. ప్రధానిమోడీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్‌లు జి7 సదస్సు సందర్భంగా హీరోషిమాలో సమావేశం కానున్నారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు మ్యాక్రాన్‌కూడా జి20 నేతల సదస్సుకు హాజరయ్యేందుకు భారత్‌కు రాను న్నారు. ఇండోపసిఫిక్‌ప్రాంతంలోను, యూరోప్ దేశాల్లో భారత్ ఫ్రాన్స్ రెండుదేశాలు సుస్థిర శాంతిభద్రతలకోసం సమిష్టికృషిచేస్తాయని ఈసందర్భంగా ఇరుదేశాల ప్రతినిధులు వెల్లడిం చారు. వాతావరణ మార్పులు, బయోడైవర్సిటీ నష్టాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వంటి వాటిపై చర్చలుజరుగుతాయని చెప్పారు. ఫ్రాన్స్‌లో బాసిల్లీడే వేడుకలు అత్యంత ప్రధానమైవని. అంతేకాకుండా ఫ్రెంచ్ జాతీయ దినోత్సవంగా భావిస్తారు.


**VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY**

'e' Procurement Tender Notice
VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No. | Tender Notice Nos. | ECV in Rs. | Last Date & Time |
| --- | --- | --- | --- |
| 1 | 91/2022-23/CE/EE-VI/VMRDA, Dt. 05-05-2023 (2nd Call) | Rs. 2,05,00,870/- | 20-05-2023 |

For details Logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA



**VIJAYAWADA MUNICIPAL CORPORATION**

'E' Procurement Notice No.06/VMC/CDB/2023-24, Dt: 05-05-2023

Roads, Housing, GGMP, Drains, Steps, Water Supply, RCC, Paintings, Repairs, Community wall, Culverts, Slabs, Air Condition System to New Office Building VMC (115 Works)-Est. Amount 2673.09 Lakhs.

**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**
Further details and any corrigendum can be seen **@www.tender.apeprocurement.gov.in**

Sd/- For COMMISSIONER


# గర్భస్థ శిశువుకు మెదడులో అరుదైన శస్త్రచికిత్స

## బోస్టన్ వైద్యుల అరుదైన అద్భుత ఘనత

**న్యూయార్క్, మే 5:** వైద్యశాస్త్రంలో మరో అద్భుత ఘట్టం వెలుగులోకి వచ్చింది. గర్భస్థ శిశువుకి అమెరికా వైద్యులు బ్రెయిన్ సర్జరీ విజయవంతంగా పూర్తిచేసారు. తల్లి గర్భంలో ఉండగానే శిశువుకు బ్రెయిన్ సర్జరీ నిర్వహించడంప్రపంచంలో ఇదే తొలిసారి అని ప్రముఖ అంతర్జాతీయ పత్రిక వెల్లడించింది. గర్భస్థ శిశువులో మెదడులో రక్తనాళాల అసాధారణ స్థాయిలో ఉన్నట్లు గుర్తించిన వైద్యులు శస్త్ర చికిత్సద్వారా సరిచేసారు. బోస్టన్‌లోని బ్రిగమ్ అండ్ ఉమెన్ ఆసుపత్రి బోస్టన్ చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌నిర్వహించారు. అరుదైన మెదడుపరిస్థితిని వీనస్ ఆఫ్ గాలెన్ డిజెబులిలీగా పరిగణిస్తున్నారు. మెదడునుంచి గుండెకు రక్తాన్ని సరఫరాచేసే రక్తనాళం సరిగా అభివృద్ధి చెందనపుడు ఈపరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా అధికమొత్తంలో సిరలు, గుండెపై రక్తం ఒత్తిడితెచ్చి అనారోగ్యసమస్యలకు దారితీయవచ్చని నివేదించింది. ఈ సమస్య కారణంగా పుట్టిన తర్వాత శిశువు భయంకరమైన మెదడుగాయాలు గుండె వైఫల్యం వంటి రెండు పెద్ద సమస్యలు ఎదుర్కొంటారని, బోస్టన్ చిల్డ్రన్ ఆసుపత్రి రేడియాలజిస్ట్ డారెన్ ఓర్బాచ్ తెలిపారు. శిశువులు పటిట్టిన తర్వాత రక్తనాళాల్లోప్రవాహాన్ని తగ్గించే చిన్న కాయిల్స్ చొప్పించడానికి కాథెటర్‌ను ఉపయోగిస్తారని ఇది చాలా ఎక్కువ సమయం తీసుకుంటుందని తెలిపారు. మొత్తంశిశువుల్లో 50 నుంచి 60శాతంమంది వెంటనే అనారోగ్యం పాలవుతారు. మరణాల రేటు కూడా సుమారు 40శాతానికిపైగా ఉంటుంది. బతికున్న శిశువుల్లో సగం మంది తీవ్రమైన నరాలు, మెదడు సంబంధిత సమస్యలు ఎదుర్కొంటారని వైద్యులు వెల్లడించారు. అల్ట్రాస్కానింగ్‌లోనే బిడ్డ మెదడులో అరుదైన రక్తనాళ అసాధారణత ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం శిశువు గుండె ఒత్తిడిని ఎదుర్కొని ప్రమాదకరంగా ఉందని, కాబట్టి గర్భం దాల్చిన 34 వారాల్లో శస్త్రచికిత్సనిర్వహించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు. గర్భాశయంలో ఉన్నపుడే అల్ట్రాసౌండ్ గైడెన్స్, అమ్నియోసెంటిసిస్‌కోసం ఉపయోగించే సూది, చిన్న కాయిల్స్‌ని ఉపయోగించి రక్తనాళాల్లో అసాధారణ ప్రవాహాన్ని నిలువరించి వైకల్యం సరిదిద్దారు.

# రాహుల్‌కు శిక్ష విధించిన జడ్జి సహా 68మంది పదోన్నతిపై సుప్రీంకోర్టులో సవాల్..

**న్యూఢిల్లీ, మే 5:** పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని ఇటీవల సూరత్ కోర్టు దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి హరీశ్ హస్‌ముఖ్ బాయివర్మ.. రాహుల్‌కు రెండేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఇటీవల హెచ్‌హెచ్ వర్మసహా మొత్తం 68మంది న్యాయమూర్తులకు జిల్లా జడ్జి హోదా కల్పించారు. వీరి పదోన్నతిని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సీనియర్ జడ్జి కేడర్‌కు చెందిన ఇద్దరు అధికారులు ఈ పదోన్నతులను సవాల్ చేశారు. మెరిట్ కమ్ సీనియారిటీ ఆధారంగా కాకుండా.. సీనియారిటీ కమ్ మెరిట్ ఆధారంగా నియా మకాలు చేపట్టారని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే గుజరాత్ హైకోర్టు జారీ చేసిన సెలెక్షన్ జాబితాను, వారిని నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌నూ రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. జ్యుడిషియల్ అధికారుల నియామకానికి సంబంధించి మెరిట్ కమ్ సీనియారిటీ ఆధారంగా కొత్త జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై మే 8న విచారణ చేపట్టనున్నది.

# సెర్బియాలో మరోసారి కాల్పుల కలకలం - 8 మంది మృతి

**బెల్‌గ్రేడ్, మే 5:** సెర్బియా రాజధాని బెల్‌గ్రేడ్‌లో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. మ్లాడెనోవాక్ సమీపంలో గురువారం ఓ దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. దేశ రాజధానిలో కాల్పులు జరగడం వారంలో ఇది రెండోసారి. రెండు రోజుల క్రితం ఓ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కాల్పులు మరువక ముందు ఈ ఘటన చోటు చేసుకోవడంతో బెల్‌గ్రాడ్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మ్లాడెనోవాక్‌సమీనంలో ఓ యువకుడు (21) కదులుతున్న కారులోంచి తుపాకీతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. దీంతో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# రష్యా ప్రతినిధితో ఉక్రెయిన్ ఎంపి గొడవ

**అంకారా, మే 5:** తమ స్థాయి, స్థానం మరిచి రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధులు అంతర్జాతీయ వేదికపై గొడవకు దిగారు. రష్యా ప్రతినిధి కవ్వింపు చర్యలతో ఆగ్రహానికి గురైన ఉక్రెయిన్ ఎంపీ ఆయనపై దాడికి దిగారు. ఈ ఘర్షణ టర్కీ రాజధానిలో చోటు చేసుకుంది. ప్రస్తుతం ఈ ఘటన దృశ్యాలు వైరల్‌గా మారాయి. గత 14 నెలలుగా ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో మొదటిసారి అంకారాలో బ్లాక్ సీ ఎకనామిక్ కమ్యూనిటీ' 61వ సమావేశం జరుగుతోంది. ఈ వేదికగా ఉక్రెయిన్ ఎంపీ ఒకరు తన దేశ జెండాను ప్రదర్శిస్తూ ఉన్నారు.

# ప్రపంచదేశాల్లో 68.76 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు

## 68.69 లక్షలకు చేరుకున్న మహమ్మారి

**జెనీవా, మే 5:** ప్రపంచదేశాల్లోకరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లో వెల్లువెత్తుతున్నవైరస్‌కేసులతోప్రజలు మరింత భయాందోళనలకు లోనవుతున్నారు. శుక్రవారం నాటికిప్రపంచదేశాల్లో మొత్తం 68.76 కోట్లమందికి కరోనా బాధితులుపెరిగారు. వారిలో 68.69 లక్షలమందిచనిపోయారు. మరో 39,225 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.03కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.89 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.53 లక్షలమందిచనిపోయారు. మరో 6359 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.47 కోట్లమందివరకూ నమోదుకాగా మరో 21.19 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లమందికిపైగ ఆబాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 12.21 కోట్లకుపైగా ఉంటే మరో 25.89 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో 21.67 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన** Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 30.06.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 30.09.2022 and MSGB, SME Suvarna & EMI due up to 31.03.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 16.05.2023 & 17.05.2023 న ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 16.05.2023 - ATCHUTAPURAM-VISAKHAPATNAM:** F19741, F24516, F24538, F24554, F24571, F24572, F24574, F24584, F24593, F24612, F24628, F24629, F24636, F24652, F24675, F24680, F24682, F24684, F24704, F24706, F24709, F24715, F24720, F24726, F24738, F24743, F24770, F24777, F24787, F24805, F24813, F24837, F24840, F24842, F24869, F24874, F24878, F24882, F24890, F24892, F24901, F24923, F24933, F24934, F24936, F24940, F24951, F24964, F24966, F24971, F24973, F24975, F24978, F24988, F24989, F24998, F25002, F25003, F25009, F25020, F25026, F25029, F25031, F25047, F25051, F25052, F25054, F25056, F25057, F25059, F25064, F25065, F25067, F25076, F25079, F25085, F25089, F25090, F25105, F25107, F25120, F25126, F25127, F25130, F25135, F25137, F25141, F25145, F25153, F25167, F25170, F25182, F25184, F25185, F25196, F25197, F25202, F25212, F25214, F25216, F25218, F25228, F25230, F25234, F25238, F25240, F25245, F25246, F25249, F25258, F25259, F25264, F25267, F25268, F25270, F25271, F25272, F25278, F25285, F25292, F25301, F25311, F25319, F25320, F25321, F25330, F25332, F25334, F25335, F25341, F25345, F25352, F25353, F25356, F25357, F25360, F25362, F25366, F25370, F25371, F25372, F25376, F25379, F25394, F25399, F25401, F25405, F25406, F25425, F25426, F25427, F25428, F25429, F25434, F25436, F25437, F25446, F25452, F25453, F25466, F25470, F25472, F25482, F25486, F25499, F25503, F25504, F25505, F25506, F25508, F25512, F25514, F25521, F25523, F25526, F25527, F25528, F25539, F25543, F25547, F25549, F25551, F25562, F25565, F25573, F25574, F25579, F25585, F25588, F25591, F25596, F25597, F25599, F25601, F25602, F25603, F25606, F25608, F25612, F25616, F25618, F25619, F25620, F25625, F25629, F25633, F25637, F25648, F25652, F25653, F25657, F25659, F25661, F25663, F25667, F25668, F26282. **DEVERAAPALLI - VISAKHAPATNAM:** F11818, F11826, F11849, F11858, F11872, F11902, F11905, F11913, F11918, F11920, F11926, F11929, F11939, F11950, F11951, F11954, F11957, F11962, F11964, F11966, F11974, F11991, F11998, F12001, F12005, F12007, F12013, F12018, F12035, F12041, F12043, F12046, F12053, F12054, F12065, F12069, F12072, F12073, F12082, F12084, F12086, F12087, F12095, F12101, F12110, F12117, F12120, F12122, F12125, F12126, F12128, F12132, F12133, F12134, F12136, F12137, F12140, F12153, F12156, F12159, F12169, F12175, F12179, F12199, F12206, F12212, F12215, F12217, F12219, F12221, F12226, F12228, F12229, F12232, F12233, F12239, F12240, F12241, F12243, F12244, F12245, F12246, F12249, F12250, F12252, F12254, F12258, F12265, F12266, F12267, F12268, F12282, F12283, F12284, F12288, F12291, F12293, F12294, F12295, F12298, F12300, F12301, F12302, F12303, F12304, F12305, F12307, F12308, F12313. **GAJUWAKA 1:** M113787, M116398, M129525, M129530, M129532, M129536, M129583, M129598, M129604, M129618, M129628, M129638, M129654, M129676, M129679, M129692, M129708, M129726, M129735, M129746, M129748, M129751, M129753, M129757, M129780, M129802, M129814, M129823, M129833, M129845, M129901, M129902, M129903, M129906, M129914, M129931, M129965, M129967, M129973, M130000, M130015, M130038, M130040, M130041, M130051, M130060, M130075, M130086, M130096, M130120, M130127, M130129, M130147, M130159, M130168, M130178, M130183, M130187, M130189, M130190, M130198, M130203, M130211, M130212, M130227, M130236, M130266, M130280, M130289, M130291, M130297, M130320, M130321, M130338, M130341, M130361, M130380, M130384, M130390, M130396, M130397, M130400, M130403, M130409, M130415, M130448, M130457, M130458, M130469, M130487, M130488, M130509, M130510, M130519, M130530, M130539, M130540, M130545, M130546, M130549, M130552, M130554, M130573, M130581, M130591, M130603, M130609, M130615, M130621, M130623, M130635, M130648, M130649, M130663, M130671, M130695, M130710, M130719, M130724, M130729, M130733, M130741, M130743, M130753, M130757, M130772, M130786, M130796, M130800, M130820, M130821, M130824, M130831, M130833, M130837, M130841, M130843, M130857, M130861, M130870, M130871, M130878, M130886, M130897, M130913, M130920, M130927, M130931, M130936, M130942, M130971, M130987, M130989, M130995, M130999, M131004, M131009, M131021, M131032, M131036, M131038, M131045, M131048, M131049, M131050, M131074, M131086, M131102, M131103, M131104, M131105, M131117, M131131, M131152, M131164, M131165, M131177, M131187, M131194, M131200, M131213, M131219, M131224, M131230, M131239, M131250, M131251, M131252, M131280, M131282, M131293, M131298, M131299, M131307, M131309, M131322, M131329, M131333, M131334, M131335, M131352, M131355, M131357, M131361, M131365, M131370, M131374, M131381, M131382, M131395, M131404, M131414, M131415, M131417, M131418, M131434, M131442, M131452, M131454, M131472, [illegible]

F21917, F21926, F21955, F21961, F21965, F21968, F21970, F21977, F21986, F21993, F21996, F21999, F22004, F22019, F22023, F22024, F22034, F22049, F22060, F22062, F22066, F22071, F22072, F22076, F22084, F22088, F22092, F22093, F22100, F22102, F22104, F22106, F22108, F22109, F22117, F22119, F22120, F22122, F22129, F22130, F22132, F22133, F22134, F22136, F22138, F22142, F22143, F22153, F22156, F22166, F22167, F22168, F22170, F22175, F22185, F22193, F22201, F22204, F22205, F22206, F22211. **VISAKHAPATNAM-JAGADAMBA JUNCTION:** F11083, F12975, F12996, F13003, F13008, F13012, F13016, F13033, F13038, F13067, F13068, F13079, F13084, F13086, F13093, F13094, F13095, F13098, F13102, F13108, F13115, F13118, F13121, F13129, F13141, F13149, F13151, F13152, F13153, F13157, F13160, F13162, F13164, F13166, F13175, F13176, F13177, F13178, F13181, F13190, F13213, F13220, F13221, F13234, F13239, F13262, F13271, F13272, F13287, F13296, F13300, F13301, F13306, F13308, F13316, F13317, F13318, F13319, F13320, F13325, F13335, F13336, F13348, F13351, F13352, F13353, F13354, F13359, F13368, F13373, F13384, F13389, F13398, F13400, F13403, F13410, F13413, F13418, F13422. **VISHAKHAPATNAM 1:** F19033, F20307, F20308, F20435, F34431, F34443, F34481, F34498, F34504, F34509, F34527, F34559, F34565, F34566, F34598, F34613, F34634, F34645, F34687, F34688, F34690, F34691, F34702, F34723, F34733, F34738, F34744, F34746, F34756, F34758, F34759, F34763, F34771, F34776, F34777, F34786, F34802, F34815, F34819, F34825, F34837, F34841, F34853, F34860, F34861, F34862, F34863, F34869, F34870, F34871, F34873, F34879, F34882, F34885, F34888, F34893, F34894, F34901, F34907, F34913, F34917, F34920, F34921, F34923, F34930, F34933, F34934, F34935, F34943, F34944, F34945, F34949, F34957, F34958, F34971, F34974, F34977, F34990. **VISHAKHAPATNAM 2:** F35391, F35536, F42321, F42330, F42379, F42394, F42415, F42456, F42488, F42511, F42515, F42516, F42520, F42523, F42526, F42528, F42532, F42537, F42542, F42543, F42547, F42551, F42558, F42559, F42565, F42576, F42620, F42647, F42648, F42651, F42655, F42662, F42667, F42684, F42686, F42687, F42688, F42698, F42700, F42717, F42718, F42729, F42746, F42758, F42761, F42764, F42772, F42777, F42781, F42787, F42789, F42792, F42800, F42811, F42812, F42813, F42823, F42824, F42825, F42836, F42838, F42839, F42840, F42842, F42845, F42849, F42856, F42863, F42869, F42870, F42875, F42876, F42877, F42880, F42884, F42892, F42896, F42901, F42915, F42918, F42919, F42920, F42921, F42922. **VISHAKHAPATNAM 3:** F30322, F30325, F30330, F30338, F30348, F30359, F30362, F30363, F30367, F30373, F30374, F30383, F30384, F30389, F30413, F30414, F30415, F30417, F30421, F30422, F30426, F30431, F30432, F30448, F30455, F30456, F30458, F30473, F30476, F30481, F30483, F30486, F30499, F30519, F30522, F30523, F30524, F30540, F30543, F30547, F30552, F30555, F30556, F30557, F30558, F30561, F30562, F30565, F30568, F30570, F30571, F30573, F30575, F30576, F30579, F30580, F30581, F30582, F30583, F30585, F30586, F30587, F30588, F30590, F30592, F30595, F30605, F30607, F30608, F30610, F30620, F30621, F30622, F30627, F30628, F30629, F30630, F30640, F30649, F30653, F30658.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 26.05.2023 & 27.05.2023 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., S R Enclave, 49-34-4, Ground Floor, Akkayyapalem, Flat No-9, Abid Nagar, Vishakhapatnam, Andhra Pradesh - 530016. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

6-05Pg9exHMNWJQE:Layout 1 5/6/23 1:12 AM Page 1



# టిడిపి రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తుంది: చంద్రబాబు నాయుడు



**రాజమహేంద్రవరం బ్యూరో, మే 5, (ప్రభాతవార్త):** దేశానికి వెన్నుముక రైతులు అని... రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు అకాల వర్షాలతో పాడైనప్పుడు వాటిని కొనుగోలు చేయడమే కాకుండా నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలి ్సన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అటువంటిది సీఎం జగన్ ప్రభుత్వం ఆయన మంత్రివర్గం ఏపీ గదులకే పరిమితమై కష్టాల్లో ఉన్న రైతులను పరామర్శించేందుకు వచ్చిన వారిపై ఆంక్షలు విధిస్తూ అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రామచంద్రపురం తదితర ప్రాంతాలలో అకాల వర్షాలతో ముంపుకు గురైన వరి పంటలను ఆయన పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. పలువురు రైతులు కన్నీటి పర్యంతమవుతూ వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంట చేతికందే సమయంలో వర్షాలకు ముంపుకు గురై వారి పంట మొలకలు వచ్చాయని,

వాటిని కొనే నాథుడే కరువయ్యాడని ఆవేదనతో పలికారు. దీంతో స్పందించిన చంద్రబాబు రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వంపై పోరాడుతామని ఆయన హామీ ఇచ్చారు. రైతు సంక్షేమమే టిడిపి పార్టీ ధ్యేయమని రైతుల శ్రేయస్సును కోరుకునేది ఒక తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దక్షిణ మధ్య రైల్వేలో 1,017 రూట్ కిలోమీటర్ల విద్యుదీకరణ : జిఎం అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, మే 05, ప్రభాతవార్త** ప్రయాణికుల, సరుకు రవాణా రైళ్లను సకాలంలో గమ్యస్థానాలకు చేర్చడంతోపాటు సమయపాలనను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 1,017 రూట్ కిలోమీటర్ల విద్యుదీకరణను పూర్తి చేసినట్లు జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. విద్యుత్ భద్రతా, విద్యుత్ శక్తి అంశాలకు



సంబంధించి ప్రస్తుతం రైల్వేలో జరుగుతున్న విద్యుత్ భద్రత వారోత్సవాల నేపథ్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని కేంద్ర రైల్వే విద్యుదీకరణ సంస్థ (కోర్), తమ జోన్ బృందాలు కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా జాతీయ స్థాయిలోనే అత్యధిక రూట్ కిలోమీటర్లను విద్యుదీకరించిన జోన్‌గా దక్షిణ మధ్య రైల్వే రికార్డు స్థాయిలో నిలవడం అభినందనీయమన్నారు.

రికార్డు స్థాయిలో విద్యుదీకరణను పూర్తి చేసిన దక్షిణ మధ్య రైల్వే :

దక్షిణ మధ్య రైల్వే 2022-23లో తన నెట్‌వర్క్‌ని విద్యుదీకరణ చేయడంలో అత్యుత్తమ పనితీరును నమోదు చేసింది. జోన్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో 1017 రూట్ క ఇలోమీటర్ల రైల్వే విద్యుదీకరణ పనులను పూర్తి చేసింది. ఇది జోన్ చరిత్రలో అత్యుత్తమమైన రికార్డు. 2022-23లో భారతీయ రైల్వేలో ఏ జోన్‌లో పోల్చిన విద్యుదీకరణలో అత్యధిక రూట్ కిలోమీటర్ల సాధించిన ఘనత కూడా ఇదే. భారతీయ రైల్వే తన నెట్ వర్క్‌ను విద్యుదీకరించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. మొత్తం 1017 రూట్ కిలోమీటర్ల విద్యుదీకరణలో, 286.4 రూట్ కిలోమీటర్లు తెలంగాణ పరిధిలోకి వస్తాయి. 133.7 రూట్ కిలోమీటర్లు ఆంధ్రప్రదేశ్‌లో, 546 రూట్ కిలోమీటర్లు మహారాష్ట్ర పరిధిలోకి వస్తాయి, 50.8రూట్ కిలోమీటర్లు కర్ణాటక పరిధి దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించినవి. 2022-23లో జోన్‌లో పూర్తి చేసిన విద్యుదీకరణకు సంబంధించిన రాష్ట్రాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే యొక్క తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన 286.4 రూట్ కిలోమీటర్లు భవనపాలెం-సత్తుపల్లి విభాగాలు ఉన్నాయి. మనోహరాబాద్-నిజామాబాద్, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్-అలంపూర్ రోడ్డు, కోసాయి-అంబారి, జాన్కంపేట్-బాసర. దక్షిణ మధ్య రైల్వే ఆంధ్రప్రదేశ్ ్రఆపంతానికి సంబంధించిన 133.7 రూట్ కిలోమీటర్లు ధర్మవరం-కదిరి వంటి విభాగాలు ఉన్నాయి. అరావళి-నిడదవోలు, న్యూ పిడుగురాళ్ల-శావల్యాపురం, అలంపూర్-కర్నూలు సిటీ, గుత్తి బైపాస్ కెబిన్, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని మహారాష్ట్ర ప్రాంతానికి సంబంధించిన 546 రూట్ కిలోమీటర్లు వాషిం పూర్ణ వంటి విభాగాలు ఉన్నాయి.

కమల్‌గనర్-పర్లి, అంబారీ-ముద్ఖేడ్, రోటేగావ్-దినేగావ్, పర్లి పర్భాని, ఖానాపూర్-కమల్‌నగర్ మధ్య దక్షిణమధ్య రైల్వే పరిధిలోని కర్ణాటక ప్రాంతానికి సంబంధించిన 50.8 రూట్ కిలోమీటర్లు. రైలు మార్గాల విద్యుదీకరణ ట్రాక్షన్ శక్తిలో మార్పును నివారించడం ద్వారా ప్రయాణికుల, సరుకు రవాణా రైళ్ల రెండింటిలో నిర్బంధాన్ని తగ్గించడం ద్వారా అంతరాయం లేని రైళ్ల నిర్వహణను అందించడంలో సహాయపడుతుంది. ఇది రైళ్ల సగటు వేగాన్ని మెరుగుపర్చడంలో సహ్యాయపడుతుంది.

సెక్షనల్ సామర్థ్యం పెంపుదల కారణంగా ఈ విభాగాలలో మరిన్ని రైళ్లను ప్రవేశ పెట్టవచ్చు. ఇది జీరో కార్బన్ ఉద్గారాలతో రైళ్లకు శక్తినిచ్చే పర్యావరణ అనుకూల మార్గాలను అందిస్తుంది. అదే సమయంలో ఇంధన ఖర్చులను కూడా ఆదాయ చేస్తుంది.

# కృష్ణ చవితిన లక్ష్మీ గణపతి హోమం

**ఇంద్రకీలాద్రి, మే 5, ప్రభాతవార్త :** బెజవాడలోని పవిత్ర శ్రీ కృష్ణమ్మ నదీతీరంలో వెలసిన దుర్గమ్మ ఆలయంలో యికపై ప్రతి మాసము పౌర్ణమి తరువాత వచ్చే సంకష్టహర చతుర్థిన నిర్వహించే ఏర్పాటుతో ఈ నెల 8వ



గిరి ప్రదక్షిణలో ఆలయ ఈవో, చైర్మన్, పాలక మండలి, వైదిక కమిటీ, అర్చకులు, ఆలయ సిబ్బంది

తేదీన ఉదయం 8 నుండి 10 గంటల వరకు చిన్న రాజగోపురం ఎదుట ఏకశిల లక్ష్మీ గణపతి విగ్రహము ఎదుట శ్రీ సంకట హర లక్ష్మీ గణపతి హోమం నిర్వహించుటకు ఆలయ వైదిక కమిటీ నిర్ణయించడమైనది. ఈ ఆర్జిత సేవలో దంపతులకు రూ.1,000/- ఉభయ రుసుముగా నిర్ణయించడమైనది. ఈ విశేష సేవలో పాల్గొని తమ సంకటములు పరిహరించుకొనుటకు ఈ సేవలో పాల్గొన్న భక్తులకు 1-శేషవస్త్రము, 1-రవిక, 1-పెద్దలడ్డు, ఉండ్రాళ్లు-5 స్వామి వారి ప్రసాదముగా అందచేయబడుతుందని ఆలయ ఈవో తెలిపారు. అలాగే శుక్రవారం పౌర్ణమి సందర్భంగా శ్రీ మాతపితలైన దుర్గామల్లేశ్వరులు వెలసిన ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ చైర్మన్, కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, బచ్చు మాధవీకృష్ణ, చింకా శ్రీనివాసరావు, చింతా సింహాచలం, ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక సిబ్బంది, అర్చకులు, లయ ఇంజనీరింగ్ అధికారులు మరియు ఆలయ సిబ్బంది కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి ఉదయం అధిక భక్తులతో ఊరేగింపుగా బయల్దేరి కుమ్మరిపాలెం, నాలుగుసస్తంబల సెంటర్, కబేళాసెంటర్, మిల్క్‌ఫ్యాక్టరీ, చిట్టినగర్, శ్రీనివాసమహల్, బ్రాహ్మణవీధిల మీదుగా శ్రీ అమ్మవారి ఆలయానికి గిరి ప్రదక్షణ చేయుటకు ఏర్పాట్లు చేసినట్లు ఇఒ దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. - విచారణ పూర్తయ్యే వరకు వాసా నగేష్ విధుల నుండి సస్పెన్షన్ : ద్వారకా తిరుమల, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి ఇంద్రకీలాద్రికి సాధారణ బదిలీపై వచ్చిన పర్యవేక్షకులు వాసా నగేష్ ఆదాయం మించి ఆస్తులు కలిగివున్న కారణంగా ఏసిబి అధికారులు ఆయనను అరెస్ట్ చేసి, దేవస్థానమునకు రేడియో మెసేజ్ ద్వారా తెలిపిన ప్రకారం వాసా నగేష్‌ను శుక్రవారం నుండి విధుల నుండి విచారణ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆర్మీ జవాన్ అనిల్ కుటుంబానికి సర్కారు అండదండలు



**తెలంగాణ మంత్రి కెటిఆర్ సంతాపం.. నేడు అంత్యక్రియలకు ఏర్పాట్లు**

**సిరిసిల్ల బ్యూరో, మే 5, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లో హెలికాప్టర్ ప్రమాదంలో ఆర్మీ జవాన్ పబ్బాల అనిల్ మృతి చెందడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. అనిల్ చనిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్రంగా విలపించడం అందరిని కలచివేస్తోంది. హెలికాప్టర్ ప్రమాదంలో జవాన్ అనిల్ మృతి చెందడం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సంతాపం వ్యక్తం చేశారు. జవాన్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనిల్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు అనిల్ మరణంపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కూడ అనిల్ చనిపోవడం పట్ల సంతాపం తెలిపారు. భారత సైన్యానికి చెందిన ధ్రువ్ హెలికాప్టర్ గురువారం ఉదయం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జమ్మూ కాశ్మీర్‌లోని కిశ్త్వాడ్ జిల్లా అటవీ ప్రాంతంలో దించేందుకు ప్రయత్నిస్తుండగా కుప్పకూలిపోయింది. మరువా నదీ తీరాన క్షతగాత్రులను హెలికాప్టర్ శకలాలను స్థానికులు గుర్తించారు. ఆర్మీ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. చుట్టుపక్కల గ్రామాల వారు కూడ వారికి సహకరించారు. ఈ ప్రమాదంలో సాంకేతిక నిపుణుడు పబ్బాల అనిల్ (29) మృతి చెందగా మరో ఇద్దరు గాయాలపాలయ్యారు. మృతి చెందిన అనిల్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలానికి చెందినవాడు. సిఎఫ్ఎస్ ఏవిఎన్ టెక్నిషియన్ అనిల్ మృతితో జిల్లాలోని మల్కాపూర్ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన పబ్బాల మల్లయ్య, లక్ష్మీ దంపతుల కుమారుడు అనిల్ డిగ్రీ పూర్తి చేసి గత పదకొండు సంవత్సరాలుగా ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నాడు. అనిల్‌కు బోయినపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన సౌజన్యతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఆ దంపతులకు ఇద్దరు కుమారులు ఆయాన్, అరవ్‌లున్నారు. కాగా నెల రోజుల క్రితం జవాన్ అనిల్ స్వగ్రామానికి వచ్చాడు. చిన్న కుమారుడి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని అలాగే అత్తగారి గ్రామం కోరెంలో జరిగిన ఒక ఉత్సవంలో పాల్గొన్నారు. పది రోజుల క్రితం తిరిగి విధులకు వెళ్లారు. ఇంతలోనే అనిల్ చనిపోయాడన్న వార్త తెలిసి అతడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అనిల్ మృదేహం శనివారం ఉదయం స్వగ్రామానికి తీసుకురానున్నారు. ఈ మేరకు ఆర్మీ అధికారులు వచ్చి గ్రామంలో అంత్యక్రియల ఏర్పాట్లను పరిశీలించారు. అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతిమయాత్ర రూట్ మ్యాప్ ఏర్పాట్లను పరిశీలించేందుకు ఆర్మీ అధికారి విక్రమ్ సింగ్ ఆద్వర్యంలోని బృందం మల్కాపూర్ గ్రామానికి వచ్చింది. అనిల్ కుటుంబ సభ్యులతో అంతిమ యాత్రపై చర్చించింది.

# మానసిక ఆరోగ్యంపై సైకాలజిస్టులు అవగాహన కల్పించాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 5, ప్రభాతవార్త:** మానసిక సమస్యల నివారణలో సైకాలజిస్టుల పాత్ర కీలకమైనదని మానసిక ఆరోగ్యం పట్ల ప్రజలకు మరింతగా అవగాహన కల్పించడం అవసరమని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ చెప్పారు. సమాజంలో మనస్తత్వ శాస్త్ర, కౌన్సిలింగ్ ప్రాధాన్యతను తెలియజేయడంలో సైకాలజిస్టులు సఫలీకృతం అయినందుకు ఆయన అసోసియేషన్ సభ్యులను అభినందించారు. శుక్రవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ తమ సంఘం ఆరు వసంతాలు పూర్తి చేసుకుని 7 ఏడాదిలోకి అడుగుపెడుతున్నందుకు సంఘ సభ్యులు గర్వపడాల్సిన విషయమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు సైకాలజి రంగ ప్రాధాన్యతను గుర్తించి వివిధ రంగాలలో సైకాలజిస్టులను నియమించడం సంఘం సాధించిన ఘనతని చెప్పారు. ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం అత్యంత ముఖ్యమని గమనించాలని, వ్యక్తి శారీరకంగా ఆనందంగా ఉండాలంటే మానసిక ఆరోగ్యం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నో వత్తిడీలకు గురవుతూ రకరకాల వ్యాధుల బారినపడుతున్నారని



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మోతుకూరి రాంచందర్

వారిలో మనోధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత సైకాలజిస్టులదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డార్టర్ షర్మిలా, శ్రీవూజ, క్రిష్ణసాహితి, డాక్టర్ శివరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణరథం పై శ్రీ పద్మావతి అమ్మవారి సాక్షాత్కారం

**తిరుచానూరు, మే 5 ప్రభాతవార్త** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొల్పి సహస్రనామార్చన నిర్వహించారు. ఆలయంలో ఉదయం వైదిక కార్యక్రమాల అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవమూర్తిని అర్చకులు సర్వాంగ సుందరంగా అలంకరించి స్వర్ణరథం పై ఆశీనురాలిని చేసారు. భక్తులు తన్మయత్వంతో నాలుగుమాడ వీధుల్లో రథాన్ని లాగారు. కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం వేడుకగా శ్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి ఆలయ మాడా వీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమాలలో టిడిపి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్స్ శేషగిరి, మధు, ఇన్స్పెక్టర్స్ సుభాస్కర్, ప్రసాద్, అశోక్, ఏవిఎస్‌వో శైలేంద్ర బాబు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# డా.దేవులపల్లి పద్మజకు గణపతిరాజు స్మారక పురస్కారం

**విశాఖపట్నం,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** సాహితీవేత్త డాక్టర్ దేవులపల్లి పద్మజకు ప్రతిష్టాత్మక కళా ప్రపూర్ణ గణపతిరాజు అచ్యుత రామరాజు స్మారక సమాఖ్య (విశాఖ) స్మారకప్రతిభా పురస్కారం లభించింది, అచ్యుత రామరాజు శతజయంతి ఉత్సవాలు ద్వారకా నగర్‌లో సెంట్రల్ లైబ్రరీలో ఆయన కుమార్తె లలిత వాశిష్ట, పెన్మెత్స జగన్నాధరాజు దంపతులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేషమైన సేవలను అందిస్తున్న ముగ్గురు ప్రముఖులకు అచ్చుత రామరాజు స్మారక ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేసారు. వారిలో విద్యా, విజ్ఞాన, భాషా, ఆధ్యాత్మిక రచనలతో అలరిస్తున్న డాక్టర్ దేవులపల్లి పద్మజ ఉన్నారు. ఈ సభకు ముఖ్య అతిధిగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్ఎస్ రాజు విచ్చేసారు. ఆచార్య దామెర సూర్యారావు సమీక్షులుగా. గౌరవ అతిధిగా దండు శ్రీనివాసవర్మ, మేడా మస్తాన్‌రెడ్డి పాల్గొన్నారు. పలువురు వర్దిష్ట సాహితీవేత్తలు, అభిమానులు ఈ కార్యక్రమాని హాజరయ్యారు.



కళా ప్రపూర్ణ గణపతిరాజు అచ్యుత రామరాజు స్మారక పురస్కారం అందుకుంటున్న డాక్టర్ పద్మజ



# అమరరాజాలో లెడ్‌కాన్ ఎడిషన్

**రేణిగుంట, మే 5 ప్రభాతవార్త:** వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇన్సులార్ సహకారంతో రేణిగుంట అమరరాజా బ్యాటరీస్ లిమిటెడ్ ప్రాంగణంలో లెడ్‌కాన్ 9వ ఎడిషన్ శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 5,6 తేదీల్లో ఇవి జరుగుతాయి. పలువురు ప్రముఖులు ఎడిషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరరాజా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హర్షవర్ధన్ గౌరనేని మాట్లాడుతూ మొదటి నుంచి అమరరాజా ఆరోగ్యం, భద్రత పర్యావరణానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. విస్తృత శ్రేణి పరిశ్రమల్లో విస్తరిస్తున్న ఉత్పత్తులతో ఒక ప్రపంచ సమ్మేళనంగా వృద్ధి చెందినట్టు తెలిపారు. తిరుపతిలోని అమరరాజా ప్రాంగణంలో లెడ్‌కాన్ 2023 జాతీయ సమావేశ్యాన్ని మొదటి సారి నిర్వహించడం గర్వకారణంగా అన్నారు. సీసం యొక్క ప్రాసెసింగ్‌లో అత్యుత్తమ పరిశుభ్రత పద్ధతులు, అత్యుత్తమ శ్రేణి కాలుష్య నియంత్రణ సాధనాలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చే చర్యలు అతి పెద్ద ప్రాధాన్యంగా ఉన్నాయని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి నరసింహులు నాయుడు చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్, డాక్టర్ చంద్రబాబు నలగట్ల కార్య నిర్వాహక కార్యదర్శి హెడ్ ఆక్యుపేషనల్ హెల్త్, డాక్టర్(ఎంపిజే) బిశ్వదీప్ పాల్, అధ్యక్షులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఆక్యుపేషనల్ హెల్త్ సీనియర్ డైరెక్టర్ హెచ్ఆర్ మెడికల్, ప్రోక్టర్ గాంబుల్, లెడ్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ తుప్పిల్ వెంకటేష్, నేషనల్ చైర్మన్, ఇండియన్ సొసైటీ ఫర్ లెడ్ అవేర్‌నెస్ రీసెర్చ్ డైరెక్టర్ సీఈవో ప్రొఫెసర్ డాక్టర్ అబ్బాస్ అలీ మహదీ, పాట్రాన్, ఇండియా సొసైటీ ఫర్ లెడ్ ఆవేర్‌నెస్ రీసెర్చ్ క్వాలిటీ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ గిరిధర్ జ్ఞాని, డైరెక్టర్ జనరల్ అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్(ఇండియా) హాజరయ్యారు.

# ఎఎన్‌యు దూరవిద్య పిజి కోర్సుల ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే5, ప్రభాతవార్త:** వర్సిటీ దూరవిద్యా కేంద్రం నిర్వహించిన పీజీ కోర్సుల పరీక్షల ఫలితాలను శుక్రవారం వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ విడుదల చేశారు. ఎంఏ ఇంగ్లీష్, తెలుగు, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సోషల్‌వర్క్, జర్నలిజం, హెచ్ఆర్ఎం, ఎంఎస్సీలో బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, ఐటి, కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, మాథమాటిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్ అండ్ న్యూట్రీషనల్ సైన్స్, ఎంకాం, ఎంబిఎ, బిఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ, ఎల్ఎల్ఎం కోర్సుల ఫలితాలు ఉన్నాయి. ఫలితాలకు సంబంధించి రీవాల్యూయేషన్‌కు ఈనెల 17లోగా ఫీజులు చెల్లించి 19వ తేదీలోగా కోఆర్డినేటర్ కార్యాలయానికి అందేలా పంపాలని డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.యోబు తెలిపారు. ఫలితాల విడుదల సందర్భంలో దూరవిద్య డైరెక్టర్ డా॥బట్టు నాగరాజు, కోఆర్డినేటర్ డా॥ కె.సోమశేఖర్, డిప్యూటీ రిజిస్ట్రార్ జైనులుద్దీన్, వలి తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో మళ్లీ బిజెపి విజయ ఢంకా

## పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** కర్నాటకలో మరోసారి బిజెపి విజయడంకా మోగడం ఖాయమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ స్పష్టం చేశారు. కర్నాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా, శుక్రవారం రాయచూరు రూరల్ నియోజకవర్గం యాపల్ దిన్నె మండలంలో బిజెపి అభ్యర్థి నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయ, మైసూర్ పార్లమెంటు సభ్యుడు ప్రతాపసింహాతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నాటకలో మరోసారి బిజెపి విజయం సాధిస్తుందన్నారు. దేశం, రాష్ట్రం, జిల్లా మండలాలు, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కేవలం బిజెపితో సాధ్యం అన్నారు.

# శాశ్వత అంగవైకల్యానికే ఉద్యోగాల్లో రిజర్వేషన్లు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** శాశ్వత అంగ వైకల్యం ఉంటేనే ఉద్యోగాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు వికలత్వ నిర్ధారణ విషయంలో కచ్చితమైన నిబంధనలు పాటిం చాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ రూపొందించిన మార్గదర్శకాలతో కూడిన ప్రతిపాదనలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు అనుగుణంగా జీవో నెంబరు 41ను జారీ చేసింది. ఇప్పటి వరకూ తాత్కాలిక వైకల్య ధృవపత్రం ఉంటే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలోనూ, అలాగే పదోన్నతుల్లో రిజర్వేషన్లను అమలు చేసేది. అయితే ఇప్పుడు తాత్కాలిక వైకల్యం కాకుండా శాశ్వత అంగవైకల్యం ఉన్నట్లయితేనే రిజర్వేషన్లను వర్తింప చేయనున్నట్లు తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు వికలాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వ ఉద్యోగ నియామక సంస్థలకు పంపించింది.

# 9న ఇంటర్మీడియట్ ఫలితాలు!

## ముగిసిన మూల్యాంకన అనంతర ప్రక్రియ

## రెండు విడతలుగా తనిఖీ చేశాకే విడుదల చేయనున్న ఇంటర్ బోర్డు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలో మార్చి 15 నుంచి 23 వరకు జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను ఈ నెల 9న విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఇప్పటికే మూల్యాంకనాన్ని పూర్తి చేసిన ఇంటర్ బోర్డు.. అనంతరం నిర్వహించాల్సిన కోడింగ్, డీకోడింగ్ పనులను సైతం పూర్తి చేసింది. వార్షిక ఫలితాలను విడుదల చేయడానికి ఇప్పటికే రెండు విడతలుగా డీకోడింగ్ చేసిన ఫలితాలను క్రాస్ చేసుకున్నట్టు సమాచారం. అయితే ఫలితాల వెల్లడికి సంబంధించి ప్రభుత్వ అనుమతి కోసం ఇంటర్ బోర్డు అధికారులు ఎదురుచూస్తున్నట్టు సమాచారం. విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమయం మేరకు ఫలితాలను వెల్లడించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మంత్రి అనుమతిస్తే ఈ నెల 9న ఫలితాలను విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు అధికారులు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే మంత్రి 9వ తేది కంటే ముందుగానే అంటే 8వ తేదిన సమయం ఉంటే అదే రోజైన ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి 23 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరిగాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. పరీక్షలకు 9,47,699 మంది పరీక్ష ఫీజును చెల్లించారు. ఫీజు చెల్లించిన వారిలో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇంటర్ సంస్కృతం జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనాన్ని మార్చి 24 నుంచే ప్రారంభించి.. సబ్జెక్టులు.. మిగిలిన లాంగ్వేజెస్‌కు సంబంధించి మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని నిర్వహిచారు.

# 765డి జాతీయ రహదారిపై ప్రమాదం

**కొడిపల్లి, మే 5, ప్రభాతవార్త:** 765 డి జాతీయ రహదారిపై బస్సు-ఆటో ఢీ కొన్న రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు మృతి చెందిగా, మరో నల్గురికి తీవ్ర గాయాలై ఒక్కరి పరిస్థితి విషమంగా మారిన విషాదకర సంఘటన మండల పరిధిలోని మహమ్మద్‌నగర్ గేట్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు చోటు చేసుకుందని తూప్రాన్ డిఎస్పీ యాదగిరి రెడ్డి తెలిపారు. తూప్రాన్ డిఎస్పీ యాతగిరి రెడ్డి కథనం ప్రకారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం సాయిబాబా నగర్‌కు చెందిన శేర్ నాగరాజు తన కుటుంబ సభ్యులతో ఏడుపాయల వనదుర్గ దేవి దర్శనం చేసుకోని తిరిగి టాటా ఏసీ 15టిల 8609ు ఇంటికి తిరిగి ప్రయాణం ఆవుతున్న క్రమంలో మహమ్మద్ నగర్ గ్రామ గేట్ సమీపానికి రాగానే లారీని ఆటో ఓవర్ టెక్ చేస్తున్న క్రమంలో మెదక్ వైపు వెళ్లుతున్న బస్సు ఎదురుగా వచ్చి ఆర్‌టిసి బుస్స టిఎస్ 08 యూహెచ్ 3336 నంబర్ గల వాహనం ఢీ కొన్నంది. ఈ ఘోరరోడ్డు ప్రమాదంలో ఒక్కరికి ఒక్కరు తోడునీడగా ఉంటామని పెద్ద సమక్షంలో ప్రమాణాలు చేసుకొని సు:ఖ జీవనం పొందాల్సిన భార్యభర్తలు సప్పిడి నాగ లింగ రాజు (36), అతని భార్య సప్పిడి రమ(33) ఇద్దరు ఘటన స్థలంలోనే మృతి చెందడం పలువురి హృదాయాలను కలిచి వేసింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న లక్ష్మి, అమృత, వైశాలి, అవంతిక నల్గురికి తీవ్ర గాయాలైనట్లు డిఎస్పీ తెలిపారు. మహమ్మద్‌నగర్ గేట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే తూప్రాన్ డిఎస్పీతోపాటు నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మదర్, కొడిపల్లి ఎస్సై శివ ప్రసాద్ రెడ్డిలు సంఘటన స్థలంకు చెరుకోని ప్రమాదానికి గల కారాణాలను వెలికి తీసుకున్నారు. కాగా బస్సు డ్రైవర్ చెల్మెటి శేఖులును ఆదుపులోకి తీసుకున్నారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరగడానికి ప్రదాన కారణం ఆటో డ్రైవర్ ముందుగా వెళ్లుతున్న లారీని ఓవర్ టెక్ చేయబోతుండగా ఎదురుగా వస్తున్న బస్సును గమనించలేక ఢీ కొట్టాడని ఆయన తెలిపారు. బస్సు డ్రైవర్ ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరగకుండా ఉండెందుకు గట్టి ప్రయత్నం చేసిన, మహమ్మద్ నగర్ గెట్ నుండి మెదక్ వెళ్లే రోడ్డు చాలా లోంపుగా (దిగుడు)గా ఉన్న డ్రైవర్ చాలా ప్రయత్నం చేసిన ఫలితం రాలేదని రోడ్డుపై పడ్డ బస్సు టైర్ల గీతలు బలంగాపడినట్లు డిఎస్పీ గమనించారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## అంబరాన్నంటిన సూర్యనమస్కారాలు



**జలుమూరు, మే 5 ప్రభాతవార్త**

శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం తిలారు రైల్వేస్టేషన్ సమీపంలో గల రావిపాడు గ్రామంలో గ్రామపురోహితులు జ్యోతిష్య ప్రవీణ శ్రీవిద్య ఉపాసకులు ఆగమ పండితులు బంకుపల్లి జగదీష్‌శర్మ, బంకుపల్లి అన్నాజీశర్మల ఆధ్వర్యంలో ఆరవెల్లి భాస్కరశర్మ, రామాయణం రవిశర్మ పర్యవేక్షణలో రామపంతుల ప్రసాద్‌శర్మ ఆచార్యత్వంలో సోమవారం ప్రారంభమైన శ్రీఅసిరిమాంబ పునఃప్రతిష్ట అలాగే శ్రీశతచండీయాగ ప్రతిష్ట, శ్రీమహామృత్యుంజయ సహిత కోటి కుంకుమార్చన మహోత్సవాలు ఘనంగా శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా బంకుపల్లి జగదీష్‌శర్మ, అన్నాజీశర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రావిపాడు గ్రామంలో శ్రీఅసిరిమాంబ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శ్రీమృత్యుంజయ సహిత కోటి కుంకుమార్చన శతచండీ యాగ మహోత్సవాలు శుక్రవారంతో ముగిసాయని తెలిపారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు కంకణపూజ, పంచగవ్యప్రాసన, మండప పూజలతో కార్యక్రమం ప్రారంభించి శతచండీ మహా పూర్ణాహుతితో కార్యక్రమం ముగించడం జరిగిందని తెలిపారు. ఈ శతచండీయాగ కార్యక్రమంనకు మనోయోగ సాధకులు ఉభయ భాషాప్రవీణులు భాస్కరభట్ల శ్రీరామశర్మ ప్రత్యేకఅతిథిగా హాజరయ్యారు. ఆయన భక్తులకు శ్రీఅసిరితల్లి అమ్మవారి గురించి ఇచ్చిన వివరణ అందరినీ ఆకట్టుకుంది. ఈ ముగింపు కార్యక్రమంనకు మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాసు, మాజీ ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి, జెడ్పీటిసి ప్రతినిధి మెండ రాంబాబు, ఎంపీపీ వాన గోపి, కోటబొమ్మాళి మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు, పలువురు హాజరై శ్రీఅసిరితల్లి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పలు ప్రతిష్టలకు హాజరయ్యారనిఇలాంటి మహత్తర కార్యక్రమం శతచండి యాగం కార్యక్రమంలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే ప్రతిష్ట ముగింపు రోజున ఉదయం 12 మంది రుత్వికులతో ఒకేసారి చేసిన సూర్యనమస్కారాలు అంబరాన్నంటాయి. మహిళలు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా నిర్వహించిన కోటి కుంకుమపూజలో పాల్గొనడం మా జన్మ ధన్యమైందని అభిప్రాయం వ్యక్తం చేశారు.గ్రామప్రజలు మాట్లాడుతూ మొట్టమొదటిసారి ఇలాంటి మహత్తర శతచండీయాగంలో పాల్గొనడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మహత్తర శతచండీ యాగం శ్రీ అసిరితల్లి అమ్మవారి పునఃప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50మంది రుత్వికులు, ఆలయ కమిటీ సభ్యులు, భవానీస్వాములు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడు ఉన్నతస్థాయిలో ఉండాలి

**బూర్జ, మే 5 ప్రభాతవార్త**



రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రతి నిరుపేదకూడా ఉన్నతస్థాయిలో ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కోరుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శుక్రవారం లాభం గ్రామంలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా ఎవరైనా అర్హులై ఉండి అందకపోతే తన దృష్టికి తీసుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జెడ్పీటిసి బెజ్జిపురం రామారావు, ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, మండల వైఎస్సార్ సిపి అధ్యక్షుడు, రాష్ట్ర అవుట్‌సోర్సింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, ఎఎంసి మాజీ చైర్మన్, మామిడివలస ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, ఎంపీటీసీ భూరి శ్రీరాములు, బొడ్డేపల్లి నాగరాజ్, గడే సూరపునాయుడు, అప్పలనాయుడు, నారాయణరావు,ఎంపిడిఓ రవీంద్రబాబు, తహశీల్దార్ రమణారావు, వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం 31వ వార్షికోత్సవాలు

**సారవకోట, మే 5 ప్రభాతవార్త**



గోవర్ధనపురం గ్రామం (బోయిలపాడు) గ్రామంలో ఉన్న శ్రీరామ లింగేశ్వరస్వామి ఆలయం 31వ వార్షికోత్సవ యాత్ర ఉత్సవాలు నేటి నుంచి 3 రోజులు శని, ఆది,సోమవారం వరకు కొనసాగుతుంది. ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులచే శాస్త్రోక్తంగా నిర్వహించబడును. నేడు శనివారం భారీ అన్నదానం ప్రసాదించనున్నారు. 3 రోజులు వినోద కార్యక్రమాలు కళాకారులచే నిర్వహించబడును. కార్యక్రమాలు గ్రామ పురజనులు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి.


## లొత్తూరు పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం

**పలాస, మే 5 ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లొత్తూరు పంచాయతీ సర్పంచ్ సవర పద్మా సీమెన్ ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా లొత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న లొత్తూరు, చింతవీధి, జెన్నాసాయి,హొల్దిగాం, డెర్లీ, పద్దపలియ, పాతలొత్తూరు,చిన్న పలియా,పెద్దగంతారో, చిన్న గంతారో,కొత్తపేట ఇంజరాపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సాంకేతిక కారణాలు వల్ల ఏదైనా సంక్షేమ పథకాలు రాని వారిని గుర్తించి తక్షణమే అధికారుల సమక్షంలో పరిష్కారం కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అప్పలరాజుతో పాటు మండల పార్టీ అధ్యక్షులు పైల వెంకటరావు, ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, వైస్ ఎంపీపీ తలగాన శ్రీరాములు, విప్ గొండి మోహనరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కొర్ల శివకృష్ణ, సచివాలయం కన్వీనర్ దువ్వాడ రవి, విప్ గొండి మోహనరావు, యువజన నాయకులు మామిడి నర్సింహమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యూత్ కన్వీనర్లు, బూత్‌కన్వీనర్లు, శక్తి కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే




**కొత్తూరు, మే 5 ప్రభాతవార్త**

నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తితో సహా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కలమట మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీర్చేందుకే మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లకు తెలిపారు. ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతిఒక్కరూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో అండగా ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పరిపాలన సాగుతుందని తెలుపుతూ రాష్ట్రం బాగుపడాలన్నా, భావితరాల పిల్లల భవిష్యత్తు బాగుపడాలన్నా రాష్ట్రానికి చంద్రబాబునాయుడు నాయకత్వం చారిత్రక మవుతుందని పునరుద్ఘాటించారు. అదే మాదిరిగా రాజకీయాల్లోకి యువత రావాలని పేద ప్రజలకు సమస్యలు తీర్చేందుకు ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అగతముడి బైరాగినాయుడు, కొత్తూరు మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


## ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాలకు ధరఖాస్తులాహ్వానం

**పాతపట్నం, మే 5 ప్రభాతవార్త**



పాతపట్నం ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి తెలిపారు. ప్రవేశపరీక్షలు జూన్ 11 ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయనిఅన్నారు. ఈ స్కూల్‌లో చదివే విద్యార్థులకు ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరంలేదని అన్నారు. ఐదవ తరగతిలో ప్రమోట్ అయ్యి ఓసి, బిసి విద్యార్థులైతే 1-9-2009 నుంచి 31-08-2023 సంవత్సరాల్లోపు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 1-9-2009 నుంచి 31-08-2023 సంవత్సరాల్లోపు వయస్సు కలిగి ఉండాలని అన్నారు. ఓసి, బిసి విద్యార్థులైతే 150 రూపాయలు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులైతే 75 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలని కోరారు.

## వ్యక్తి మృతికి కారణమైన దివాకర్‌ను కోర్టులో హాజరుపర్చిన ఎస్సై



**పాతపట్నం, మే 5 ప్రభాతవార్త**

పాతపట్నం ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతం స్నేహ షాపింగ్‌మాల్ ఎదురుగా ఏప్రిల్ 30వ తేదీన జరిగిన కారు, బైక్ ప్రమాదంలో పర్లాఖిమిడి పట్టణానికి చెందిన వేణు అనే బైక్‌మెకానిక్ మృతి చెందిన విషయం తెల్సిందే. ప్రమాదానికి కారకుడైన నిందితుడు దివాకర్ అనే వ్యక్తిని జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చినట్లు పాతపట్నం ఎస్సై ఎన్.కామేశ్వరరావు మీడియాకు తెలియపరిచారు.

## మాదకద్రవ్యాలు దుర్వి నియోగంపై అవగాహన

**పాతపట్నం, మే 5 ప్రభాతవార్త**

యువసన సర్వీసు శాఖ మరియు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో పాతపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలు దుర్వినియోగంపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మినాయుడు హాజరై విద్యార్థిని విద్యార్థులకు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఏ విధంగా ఉండాలి అనే దానిపై అవగాహన కల్పించారు. అలాగే పర్సనాలిటీ డెవలప్‌మెంట్ మీద కూడా విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ అయిన తర్వాత ఏయే కోర్సులు చేస్తే బాగుంటుం, ఏయే పరీక్షలు రాస్తే జాబ్స్ వస్తాయి వివరించారు. ఈ కార్యక్రమంలో బి.వి.ప్రసాదరావు, సీఈఓ సెట్‌శ్రీ, కాలేజీ ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్, సిబ్బంది టూరిజం ఆఫీసర్ నారాయణరావు, అలాగే యువజన సర్వీసుల శాఖ సూపరింటెండెంట్ ఎల్.ఎల్.నాయుడు హాజరై అవగాహన కల్పించడం జరిగింది.

## మాజీ సైనిక నూతన కార్యవర్గం ఎన్నిక

**పాతపట్నం, మే 5 ప్రభాతవార్త**

పాతపట్నం మాజీ సైనిక సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. కార్యవర్గ అధ్యక్షులుగా సుబేదార్ టంకాల రామారావు, కార్యదర్శిగా నాయక్, రుంకు రామకృష్ణ, కోశాధికారిగా హవాల్దార్ సైలాడ గంగాధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాతపట్నం మాజీ సైనిక ఉద్యోగ సంఘ చైర్మన్ ఆకుల అయోధ్యరావు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ గతం కంటే సామాజిక కార్యక్రమాలు నెరవేర్చి ఈ ప్రాంతంలో మాజీ సైనికుద్యోగ సంఘానికి మంచి పేరు తీసుకొస్తానని అన్నారు.

## రాష్ట్ర సోషల్ మీడియా మరియు పార్టీ కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్‌లను కలిసిన 'లోతుగెడ్డ'

**కొత్తూరు, మే 5 ప్రభాతవార్త**

పాతపట్నం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నేత మండల పరిషత్ వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు శుక్రవారం వైఎస్సార్‌సీపీ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డిని విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే వైఎస్సార్‌సీపీ పార్టీ కేంద్ర కార్యాలయం ఇన్‌చార్జ్ లేళ్ల అప్పిరెడ్డిని కూడా విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను పార్టీ ద్వితీయ శ్రేణి నేతల పరిస్థితులను ఇరువురికి వివరించినట్లు కొత్తూరు మండల వైఎస్సార్ పార్టీ తులసీ వరప్రసాద్ వర్గం నేతలు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. అదేమాదిరిగా ఇరువురిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

## బంగారం పుస్తెలతాడు చోరీ

**జలుమూరు, మే 5 ప్రభాతవార్త**

మండలంలోని టెక్కలిపాడు పంచాయతీ గొల్లపేట గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు పల్లా లచ్చయ్య కుమారుడు ఆనంద్ జలుమూరులో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుడు పల్లా సింహాచలం ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో భార్య స్వాతి మెడలో పావు తక్కువ మూడు తులాల పుస్తెలతాడు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలో చొరబడి చోరీ చేశారని ఫిర్యాదులో తెలిపారు. ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పారినాయుడు తెలిపారు.

## అభివృద్ధికి చిరునామా ఆంధ్రప్రదేశ్

**కోటబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త**

దేశంలోనే ఏ రాష్ట్రంలోను లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెంది అభివృద్ధికి చిరునామాగా మారిందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్తూ సమస్యలు తెలుసుకుని తక్షణమే పరిష్కరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరించారు.

**ఆధ్యాత్మిక చింతనతోనే పల్లెలు ప్రశాంతత:**

ఆధ్యాత్మిక చింతనతోనే పల్లెలు ప్రశాంతంగా ఉంటాయని ఎమ్మెల్సీ దువ్వాడ అన్నారు. గత కొన్ని రోజులుగా వూడికలపాడు గ్రామంలోని శ్రీరామ మందిరంలో జరుగుతున్న ప్రణవనాథ భగవద్గీత సప్తాహమ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సనపల కరుణకుమార్‌ను, ప్రవచనకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాల్లో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, సర్పంచ్ నేతింటి చిన్నమ్ముడు, అప్పలస్వామి, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, దండాసి సింహాచలం, తోట శ్రీరాం,మండల గ్రీవెన్స్‌సెల్ ప్రతినిధి బమ్మిడి శ్రీనివాస్, యూత్ ప్రతినిధి తర్ర రామినాయుడు, సుంకరి జనార్ధనరావు, అక్కురాడ సురేష్, కాళ్ల మహాదేవ్, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఆగిన ట్రాక్టర్‌ను ఢీకొని ఆర్‌ఎంపి వైద్యుడు మృతి

**కోటబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త**

మండలం జాతీయ రహదారిపైన హరిశ్చంద్రపురం రైల్వే ఫ్లైఓవర్ వంతెన సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వింజాంపాడు గ్రామానికి చెందిన ఆర్‌ఎంపి వైద్యుడు కొమనాపల్లి సింహాచలం (36) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మృతుడు వృత్తిరీత్యా యధావిధిగా ఎత్తురాళ్లపాడు గ్రామంలో ఓ రోగి వద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి దుక్కిలపాడు గ్రామానికి వెళ్లేందుకు వస్తూ హరిశ్చంద్రపురం ఫ్లైఓవర్ సమీపంలో మరమ్మతులకు గురై ఆగి ఉన్న ఇటుకల ట్రాక్టర్‌ను ద్విచక్ర వాహనం అదుపుతప్పి వెనుక నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. తీవ్రంగా గాయపడిన వైద్యుడును స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య సరిత, కుమారుడు భార్గవ్, కుమార్తె పావనిలు ఉన్నారు. అయితే మృతుడు పరిసర గ్రామాల్లో వైద్య సేవలు అందించేవాడని మృతి చెందాడన్న వార్త వినగానే స్వగ్రామంతో పాటు పరిసర గ్రామాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడు 25 సంవత్సరాల క్రితం సరుబుజ్జిలి నుంచి వింజాంపాడు గ్రామానికివచ్చారని గ్రామస్తులు తెలిపారు. ఎస్సై ఎస్‌కె మహమ్మద్ ఆలీ కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి




**సంతబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ సీతానగరం గ్రామంలో శుక్రవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై బత్సల రామారావు (38) అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరం గ్రామానికి చెందిన బత్సల రామారావు శుక్రవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఇంటిలో ఫ్యాన్‌కి ప్లగ్ పెడుతుండగా కరెంట్ షాక్ కొట్టింది. దీంతో అస్వస్థతకు గురయ్యాడు. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిన టెక్కలి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు చేసి మార్గమధ్యంలో చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య ఉమామహేశ్వరి, దీపిక (12), విద్య(7) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కు లేకపోతే మేము ఎలా బతికేదని భార్య పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడు గతంలో ఇతర దేశాలలో పని చేసి వచ్చాడు. నౌపడ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందరితో ఎంతో సరదాగా కలిసి మెలిసి ఉండే రామారావు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## మర్రిపాడులో ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు

**సంతబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త**



గ్రామంలోని ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా మర్రిపాడులో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ నందిని శుక్రవారం వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మర్రిపాడులో 60మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలను, బాలింతలను, పిల్లలను, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన బీపీ, షుగర్, థైరాయిడ్‌తో పాటు జ్వరాలు బారిన పడిన వారిని పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కొంత మంది దీర్ఘకాలిక వ్యాధులు బారిన పడి మంచానికి పరిమితమై ఉన్న వ్యాధిగ్రస్తుల ఇంటికి వెళ్లి వైద్యాధికారిణి నందిని పరీక్షించి సూచనలు ఇచ్చి మందులు అందజేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో డయాలసిస్ చేయించుకున్న పేషెంట్‌కు ఫాలోఅప్ చేశారు. మంచానికి పరిమితమైన రోగులకు సైతం గడప వద్దకే వెళ్లి వైద్యం అందించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సిహెచ్ జగదీశ్వరి, హెచ్.వి.సూర్యకళ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరావు, ఎఎన్ఎం విజయ, 104 డీఈఓ సోమేష్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన టీడీపీ కార్యకర్తకి శివాజీ పరామర్శ



**మందస, ఏప్రిల్ 5 ప్రభాతవార్త**

మందస మండలం చిన్న బరంపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువకుడు నరేష్ నిన్న బైక్ ప్రమాదంలో గాయపడి స్థానిక డాక్టర్ కూన పవన్ వద్ద చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని మాజీ మంత్రి గౌతు శివాజీ ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుని సలహాతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శివాజీతో పాటు రాష్ట్ర కార్యదర్శి బాబూరావు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి విఠల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



**ఆమదాలవలస, మే 5 ప్రభాతవార్త**

ఆమదాలవల, ఎచ్చెర్ల మండలాల పరిధిలోని తమ్మినాయుడు,గోపీనగరం ప్రాంతాల మధ్య హైవే బ్రిడ్జిపై కంటైనర్ లారీ అతివేగంగా దూసుకు రావడంతో 80 గొర్రెలు మృతి చెందడంతో పాటు, ఇద్దరు కాపరులకు కూడా తీవ్రగాయాలయ్యాయి. ఈ వంతెన జాతీయ రహదారి కావడంతో పక్కన మరో రెండు వంతెనలు ఉన్నాయి. హైవే రహదారి కావడంతో భారీ వాహనాలు అతివేగంతో ప్రయాణిస్తుంటాయి. శుక్రవారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు కాపరుల పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనాలు, పాదచారులు ఈ వంతెనపై ప్రయాణం సాగించాలంటే భారీ వాహనాల రాకపోకలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గతంలో తమ్మినాయుడుపేట గ్రామానికి చెందిన ఒక రైతు తన కల్లం నుంచి గడ్డివామును తీసుకు వెళ్తూ హైవే రహదారి దాటుతుండగా కారు ఢీకొనడంతో ఆయనను జెమ్స్ ఆసుపత్రితో చేర్చేలోగా మృతి చెందారు. ఈ హైవే బ్రిడ్జిలు మూడు ఉండడం వలన వాహనాలు అతివేగంతో వెళ్తున్నాయి. దీని కారణంగానే శుక్రవారం 80 గొర్రెలు మృత్యువాత పడ్డాయన్నారు.

## సచివాలయ వ్యవస్థ ద్వారా అదృశ్యమైన అవినీతి

**- ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

**ఆమదాలవలస, మే 5 ప్రభాతవార్త**



వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో శ్రీనివాసాచార్యులుపేట గ్రామంలో సుమారు 40 లక్షల నిధులతో గ్రామ సచివాలయం సుమారు 21.80 లక్షల నిధులతో రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి దూరమైందన్నారు. సంక్షేమ పాలనలో పార్టీలకతీతంగా అర్హులైన కుటుంబాలకు సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుంచి రైతుకు భరోసా కల్పిస్తూ సేవలందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగేళ్లలో 65 లక్షల మందికి పింఛన్లును అందిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ ప్రతినెల అర్హులైన వారి ఇంటి గడప వద్ద పెన్షన్లను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటిసి బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, స్థానిక నాయకులు గురుగుబెల్లి ప్రభాకరరావు, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి దేవాలయం ప్రతిష్ఠ



**ఆమదాలవలస, మే 5 ప్రభాతవార్త**

మండలం కొరపాం పంచాయతీ సూరపునాయుడుపేట గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన ఆంజనేయస్వామి దేవాలయం శుక్రవారం ప్రారంభించారు. వేద పండితులు మురపాక ప్రసాద్ పంతులు, హరిగోవిందరావు, గోపాలకృష్ణమాచార్యులు, సాయికుమార్ శర్మ, ఉదయ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టా కార్యక్రమాన్ని చేపాన రమణమూర్తి వెంకటలక్ష్మి దంపతులతో పాటు గ్రామస్తులు నిర్వహించారు. గురువారం నుంచి శనివారం వరకు పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం విఘ్నేశ్వరపూజతో ప్రారంభమై యాగశాల ప్రవేశం, మండపారాధన యంత్రములను అధివాసమలు, పూజా కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం ఉదయం 10.48 నిమిషాలకు శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఐదువేల మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం ఆలయం వద్ద హరికథా భాగవతార్ మొగిలిచర్ల నాగమణిచే సుందరకాండ హరికథా గానం చేపట్టారు. శనివారం ఖుషి ఈవెంట్స్ వారిచే డ్యాన్స్ కార ్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపాన సత్యరాజు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## లోకోస్ యాప్‌లో సంఘాల సమగ్ర సమాచారం

**-డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్**




**ఆమదాలవలస, మే 5 ప్రభాతవార్త**

మహిళా సంఘాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఇక మీదట జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న లోకోస్ యాప్‌ద్వారా పొదుపు సంఘాల సభ్యుల యొక్క పొదుపు,అప్పులు, బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ అనుసంధానం, ఫోన్ నెంబర్, ఈకెవైసీ ఇన్సురెన్స్ తదితర సమగ్ర సమాచారాన్ని పొందుపర్చాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం ఆమదాలవలస వైఎస్సార్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సిబ్బంది అందరూ ఈ శిక్షణలో నేర్చుకున్న అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయిలో సమాచారాన్ని మీకు ఇచ్చిన టార్గెట్స్‌ను త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి, అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రరావు, రమణ, సుభద్ర, ఉమా, అన్ని గ్రామ సంఘాల విఓఎలు పాల్గొన్నారు.

## 4నెలల బాలున్ని ఆదుకున్న అభయం సేవాసంఘం

**-బాలుని వైద్యానికి రూ.30వేలు ఆర్థిక సాయం**




**టెక్కలి, మే 5 ప్రభాతవార్త**

టెక్కలి మండలం నౌపడ రైల్వేస్టేషన్ సమీపంలో నివాసం ఉంటున్న దువ్వాడ తులసిరాం, నీలిమ దంపతులకు నాలుగు నెలల కుమారుడు దువ్వాడ పునీత్‌రాజ్‌కుమార్ ఉన్నాడు. తండ్రి హాస్టల్‌లో అవుట్‌సోర్సింగ్ కుక్‌గా టెక్కలిలో పని చేస్తున్నాడు. చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇంతలో ఈ కుటుంబంకు గుండెలు పగిలేలా పెద్ద సమస్యే వచ్చింది. తన నాలుగు నెలల కుమారునికి గుండె, ఊపిరితిత్తులలో సమస్య వచ్చింది. ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. ఈ చికిత్సకు ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో కుమారున్ని కాపాడుకోవాలని దిక్కుతోచని స్థితిలో పలువురి దాతల సహాయం కోసం సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న టెక్కలి అభయం సేవా సంఘం వారు వెంటనే స్పందించి పలువురి సభ్యుల ద్వారా నగదు సేకరించి బాలుని తల్లిదండ్రులకు రూ.30వేలును డాక్టర్ అన్నెపు వినోద్ చేతుల మీదుగా అందజేసినట్లు అభయం యువజన సేవాసంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అభయం సేవాసంఘం పిలుపు మేరకు స్పందించి సాయమందించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా పాతపట్నం బ్లడ్‌గ్రూప్ సభ్యులు స్పందించిన తీరు అద్భుతమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభయం యువజన సేవాసంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు, సెక్రటరీ లాడి కామేశ్వరరావు, డాక్టర్ అన్నెపు వినోద్ మరియు సంఘ సభ్యులు ఎన్.సింహాచలం, అద్దాల వీరభద్రాచారి పాల్గొన్నారు.

## మంచినీటి బావుల్లో క్లోరినేషన్

**సంతబొమ్మాళి, మే 5 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మేజర్ పంచాయతీలోని పలు మంచినీటి బావుల్లో శుక్రవారం క్లోరినేషన్ చేశారు. సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని త్రాగునీటి బావుల్లో వైద్యసిబ్బంది బ్లీచింగ్ కలిపి క్లోరినేషన్ చేశారు. ప్రస్తుతం వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త చర్యగా బావుల్లో క్లోరినేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి అప్పారావు, ఎఎన్ఎం విజయలక్ష్మి (మేరి), ఆశవర్కర్లు, అప్పోజమ్మ స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.

**పేరు మార్పు**

నేను కర్రి శాంతారావు, తండ్రి లేటు లచ్చుము, వయస్సు 41 సం॥లు, హిందూ, నివాసం : భైరివానిపేట గ్రామం, శ్రీకాకుళం మండలం & జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. మా అబ్బాయి పేరును జాతకరీత్యా కర్రి జెశ్వంత్ KARRI JESWANTH (Old) నుండి కర్రి జితేంద్ర నాయుడు గా KARRI JITHENDRA NAIDU (New), తండ్రి కర్రి శాంతారావు గా మార్పు చేయబడింది. తను పుట్టినతేది 09-11-2013. అఫిడవిట్ తేది 04-05-2023 మరియు అన్ని ప్రయోజనాలకోసం. కావున ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

06-05Pg10exHMNWJQE:Layout 1 5/6/23 11:55 PM Page 1





# బాబర్ ఆజమ్ అరుదైన వరల్డ్ రికార్డ్!

**కరాచి:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ ప్రపంచ రికార్డు సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా ఐదువేల పరుగులు పూర్తిచేసిన బ్యాటర్‌గా రికార్డుసాధించాడు. బాబర్ 97 ఇన్నింగ్స్‌లో ఈఫీట్‌సాధించాడు. గతంలో వేగవంతమైన ఐదువేల పరుగులు రికార్డు దక్షిణాఫ్రికా దిగ్గజబ్యాటర్ హాషీమ్ ఆమ్లాపేరిట ఉంది. ఆమ్లాకు ఈ మైలురాయిని దాటేందుకు 101 ఇన్నింగ్స్ అవసరం అయ్యాయి. న్యూజిలాండ్‌తో శుక్రవారం జరిగిన నాలుగో వన్డేలో 19 పరుగుల వద్ద బాబర్ ఐదువేల పరుగుల మైలురాయిని దాటేసాడు. గత ఏడాది బాబర్ హాషీమ్ ఆమ్లా పేరిట ఉన్న వేగవంతమైన నాలుగువేలపరుగుల రికార్డును స్వల్పతేడాతో వదిలేసాడు. ఆమ్లా 81 ఇన్నింగ్స్‌లో ఈఫీట్ సాధిస్తే బాబర్ 82 ఇన్నింగ్స్‌లో ఆఫీట్‌సాధించాడు. రెండేళ్లుగా ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న బాబర్ ఐదువేల పరుగులు పూర్తిచేసిన 14వ పాకిస్థానీ క్రికెటర్‌గా రికార్డుల్లోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న నాలుగో వన్డేలో తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాక్ 28 ఓవర్లుముగిసేసరికి మూడు వికెట్లనష్టానికి 149 పరుగులుచేసింది. భీకర ఫామ్‌లో ఉన్న ఫకర్‌జమాన్ 14 సత్వరమే ఔట్ కాగా షాన్‌మసూద్ 44, మహ్మద్ రిజ్వాన్ 24 పరుగులుచేసి పర్వాలేదనిపించారు. బాబర్ ఆమ్ 55, అఘాసల్మాన్ ఏడుపరుగులతో క్రీజులో ఉన్నారు. కాగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను పాక్ ఇదివరకే 3:0 సిరీస్‌తో కైవసంచేసుకుంది. ఈ మ్యాచ్‌కాకుండా సిరీస్‌లో మరో మ్యాచ్ మిగిలి ఉంది. అంతకుముందు ఈపర్యటనలో ఐదు జట్లమధ్యజరిగినైదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌డ్రాగాముగిసింది.



# ఆసీస్ ప్లేయర్లు ఐపిఎల్‌ను వదిలేలా లేరు!

## ఐపిఎల్ ప్లేయర్లపై మైకేల్ క్లార్క్ అసహనం

**సిడ్నీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్, యాషెస్ సిరీస్‌కోసం ఆస్ట్రేలియా ఆటగాళ్లు సిద్ధం అవుతుంటే, మరోపక్క ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ సీజన్‌లో ఆసీస్ ఆటగాళ్లు ఆడుతుండటంపై ఆసీస్ మాజీ ప్లేయర్ మైకేల్ క్లార్క్ మండిపడ్డాడు. ఆసీస్ ప్లేయర్లు జోష్ హేజిల్‌వుడ్‌పై తీవ్రస్థాయిలో క్లార్క్ మండిపడ్డాడు. హేజిల్‌వుడ్ ఐపిఎల్ 16వ సీజన్‌లో ఎందుకు ఆడుతున్నాడో అర్థం కావడంలేదని ఓ పక్క ఆసీస్ ప్లేయర్లంతా యాషెస్ టెస్టుసిరీస్, డబ్ల్యుటిసి ఫైనల్‌కు సిద్ధం అవుతుంటే జోష్ హేజిల్‌వుడ్‌మాత్రం భారత్‌లోనే ఉన్నాడని విమర్శించారు. నెట్స్‌లో అందరికంటే ఎక్కువగా బౌలింగ్‌చేస్తూ కనిపించాడని, ఆతనికి ఏవిధంగా ఉపయోగమని వీరు ఐపిఎల్ ఆడకుండా ఉండలేక పోతున్నారని, భారత్‌కు మేం ఆడలేం అని చెప్పే ధైర్యంలేకనే ఐపిఎల్ ఆడుతున్నారని క్లార్క్ వెల్లడించాడు. ఆసీస్ ప్లేయర్ గ్రీస్‌తో మాట్లాడానని, కానీ ఆతడు మాత్రం ఐపిఎల్ ఆడతానని చెప్పాడు. ఆసీస్ క్రికెట్‌బోర్డు ఐపిఎల్‌కంటే డబ్బులు ఎక్కువ ఇస్తే తప్ప ఐపిఎల్‌ను వదిలేలా లేరని క్లార్క్ అసహనం వ్యక్తంచేసాడు. ఆసీస్ టెస్టు జట్టులోని హేజిల్‌వుడ్ ఆర్సీబీకి ఆడుతున్నాడు. గ్రీన్ ముంబయి ఇండియన్స్, డేవిడ్ వార్నర్ డిల్లీకేపిటల్‌న కెప్టెన్‌గాను ఉన్నారు. వీరు ఆసీస్ టెస్టుజట్టులో కీలక ఆటగాళ్లు. ఇటీవలే గాయంనుంచి కోలుకున్న హేజిల్‌వుడ్ ఆర్సీబీ తరపున లక్నోతో బరిలోకి దిగాడు. మూడు ఓవర్లు వేసి 15 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు తీసాడు.



# అంతర్జాతీయ క్రికెట్‌కు హెలెన్ స్కీవర్ గుడ్‌బై

**లండన్:** ఇంగ్లండ్ స్టార్ మహిళాక్రికెటర్ కేథరీన్ హెలెన్ స్కీవర్ బ్రంట్ 19 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలుపలికింది. అంతర్జాతీయ క్రికెట్ లోని అన్నిఫార్మాట్లనుంచి వైదొలుగుతున్నట్లు ఆమె ప్రకటించింది. ఇంగ్లండ్ జాతీయ జట్టు తరపున బ్రంట్ చివరిసారిగా ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికాలో జరిగిన టి20 వరల్డ్‌కప్‌లో పాల్గొన్నది. 2004లో అంతర్జాతీయ క్రికెట్‌కు వచ్చిన 37 ఏళ్లబ్రంట్ ఇంగ్లండ్ గెలిచిన రెండు ప్రపంచకప్‌ల్లో ఒక టి20 ప్రపంచకప్‌లోభాగంగా ఉంది. రైట్ ఆర్మ్ ఫాస్ట్ బైలర్, లోయర్ ఆర్డర్‌లో ఉపయోగకరమైన బ్యాటర్ అయిన బ్రంట్ 14 టెస్టుల్లో 51 వికెట్లు 184 పరుగులుతీసారు. 141 వన్డేల్లో 170 వికెట్లు 1090 పరుగులుచేసాడు. 112 టి20ల్లో 114 వికెట్లు 590 పరుగులుచేసింది.

బ్రంట్ టెస్ట్‌ల్లోమూడుసార్లు, వన్డేల్లో ఐదు సార్లు ఐదు వికెట్లను తీసిన రికార్డునమోదుచేసింది. ఈమె ఖాతాలో రెండు వన్డే హాఫ్‌సెంచరీలు, ఒక టెస్ట్ అర్ధశతకం కూడా ఉన్నాయి. కెరీర్ చివరివరకూ ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన బ్రంట్ ఇంగ్లండ్ మహిళా క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా నాలుగుసార్లు ఎంపిక యింది. బ్రంట్ 2009 టీ20 ప్రపంచకప్‌ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఉత్తమప్రదర్శన చేసింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ గెలిచింది. బ్రంట్ 2022మేలో సహచర మహిళాక్రికెటర్ నాట్ స్కీవర్‌ను వివాహం చేసుకుంది.




# ఎంఎస్‌ధోనీ బయోపిక్ మళ్లీ విడుదల

ముంబయి: దివంగత బాలివుడ్‌నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ అభిమానులకు గుడ్‌న్యూస్‌వచ్చింది. ఆయన నటించిన ఎంఎస్‌ధోనీ ది అన్‌టోల్డ్ స్టోరీ ఇపుడు మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో మళ్లీ విడుదల ట్రెండ్ నడుస్తోంది. ఇప్పటికే అలా ఎన్నో సినిమాలు బాక్సాఫీస్‌వద్ద దుమ్ము రేపాయి. టీమిండియా క్రికెటర్ మహీంద్రసింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా 2016లో విడుదలయి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలతిచింది. ఈ చిత్రంలో సుశాంత్‌సింగ్‌దోనీ పాత్రలో నటించగా దిశా పటాని, కియారాఅద్వానీలు హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు ముందు, ఆ తర్వాతకూడా పలుక్రీడాకారుల బయోపిక్‌తో సినిమాలు వచ్చినా ఎంఎస్‌ధోనీ చిత్రానికున్నంత ఎఫెక్ట్ రాలేదు. వసూళ్లు సాధించలేదు. ఇపుడుఐపిఎల్ సీజన్‌కూడా నడుస్తుండటంతో అటు క్రికెట్, ఇటు సినీ అభిమానులకోసం ఈసినిమాను ఈనెల 12వ తేదీ మరోసారి ప్రేక్షకులకోసం విడుదల చేస్తున్నారు. మహీ ఫిర్ ఆరహాహై అన్న ట్యాగ్‌లైన్‌తో ఇపుడు ప్రచారం కూడాప్రారంభించారు.

# సూర్యభాయ్‌కి డబ్ల్యుటిసికి ఛాన్స్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో మంచి ఫామ్ అందుకున్న స్టార్‌ప్లేయర్ సూర్యకుమార్‌యాదవ్‌ను ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ టీమ్‌కు పంపించేయోచనలో బిసిసిఐ ఉంది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డేసిరీస్‌లో వరుసగామూడు మ్యాచ్‌ల్లో గోల్డెన్ డకౌట్‌గా పెవిలియన్‌చేరిన ఆతడు ఐపిఎల్ 2023ను కూడా విఫల హీరోగానే ప్రారంభించాడు. ఇపుడు మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. చివరిగా ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడు అర్ధశతకాలుసాధించాడు. ఈ క్రమంలోనే ఆతడిని డబ్ల్యుటిసి ఫైనల్ ఆడేందుకు పంపించాలని బిసిసిఐ భావిస్తోంది. అద్భుత ఫామ్ చూపించిన సూర్య భాయ్ రంజీట్రోఫీలో కూడా పర్వాలేదనిపించాడు.

దీనితో ఆతనికి టెస్టుల్లోకూడా ఛాన్స్ ఇవ్వాలని బిసిసిఐ భావించింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలిటెస్టులో అయ్యర్‌కు గాయం కావడంతో సూర్యకు ఛాన్స్‌వచ్చింది. గతంలోని వైఫల్యాలు పట్టించుకోకుండా సూర్యకుమార్‌కు డబ్ల్యుటిసి ఫైనల్ ఆడించేందుకు పంపించాలనే భావనలో బిసిసిఐ ఉంది.



# డగౌట్‌లో కోచ్‌లు గ్రౌండ్‌లోకి దేనికి?

## గంభీర్, కోహ్లీ వివాదంపై మైఖేల్ వాన్

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ఓపెనర్ లక్నో సూపర్‌జెయింట్స్ మెంటార్ గౌతమ్ గంభీర్‌పై ఇంగ్లండ్‌మాజీ క్రికెటర్‌మైఖేల్ వాన్‌అగ్రహం వ్యక్తంచేసాడు. కోచ్‌లు డగౌడ్‌లోనే ఉండాలని మైదానంలోకి రావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించాడు. కోహ్లీతో గొడవపై స్పందించిన మైఖేల్ వాన్ గంభీర్ తీరును తప్పుపట్టాడు. ఆట గాళ్ల మధ్యవివాదంతలెత్తితే కోచ్‌లో మద్యలో దూరిపోవాల్సిన అవసరం లేదంటూ గంభీర్ తీరును తప్పుపట్టాడు. కోచ్‌లు సంయమనం పాటించాలని సూచించాడు. మైదానంలో ఆట గాళ్లు గొడవలు పడటం సహజమని ఆటలో భావోద్వేగాలు కూడా మిళితమై ఉంటాయని, అలా అని ప్రతిరోజూ ఇలాంటి వివాదాలు జరగ వని అన్నాడు. ఏదేమైనా ఇలాంటివి జరిగినపుడు కోచ్‌లు సంయమనం పాటించాలని, క్రికెటర్లు కాకుండా ఇతర సహాయ సిబ్బంది ఆటలో ఎందుకు జోక్యంచేసుకుంటారో నాకు అర్థం కావడంలేదని అన్నాడు.

మైదా నంలోజరిగింది మైదానం వరకే పరిమితం చేయాలని, గొడవ పెద్దది చేయకూడదన్నాడు. ఇద్దరు ఆటగాళ్లమధ్య వాగ్వాదం జరిగితే వాళ్లే కాసేపటికి సర్దుకుంటారని, డగౌట్‌లో కూర్చోవాల్సిన కోచ్‌లు వెళ్లిమధ్యలో దూరిపోకూడదని సూచించాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో నుంచి గమనిస్తూ పరిస్థితిని గమనించి అందుకు తగ్గచర్యలు తీసుకోవాలని అన్నారు.

# తగ్గిన డీమ్యాట్ ఖాతాలు!

**ముంబై, మే 5:** డీమ్యాట్ ఖాతా ఓపెనింగ్‌లు డిసెంబర్ 2020 తర్వాత ఈ ఏప్రిల్‌లో కనిష్టస్థాయికి చేరాయి. ఏప్రిల్‌లో కేవలం 1.60 మిలియన్ ఖాతాలు మాత్రమే ఓపెన్ అయ్యాయి. 18నెలలుగా అస్థిరమైన మార్కెట్లు, ఆకర్షణీయమైన ధరలతో కూడిన భారీ ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు లేకపోవడం, ముఖ్యంగా స్మాల్, మిడ్ క్యాప్ సెగ్మెంట్లలో తగ్గుదల వంటి కారణాల వల్ల డీమ్యాట్ ఖాతా ఓపెనింగ్‌లు తగ్గుముఖం పట్టాయని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం దేశంలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య 116.04 మిలియన్లను దాటింది. ఇది ఒక నెల క్రితం కంటే కేవలం 1.6 శాతం ఎక్కువ. ఒక సంవత్సరం క్రితం కంటే 26శాతం పెరిగింది. సెప్టెంబరు 2021 నుంచి మార్చి 2023 మధ్య సెన్సెక్స్ 0.23 శాతం, నిఫ్టీ 1.5శాతం పడిపోయాయి. అయితే ఈ కాలంలో బిఎస్‌ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఒక్కొక్కటి 4శాతానికి పైగా పడిపోయాయి. మార్కెట్‌లో ఇటీవలి అధిక అస్థిరత ఫలితంగా కొత్త తరం క్రియాశీల వ్యాపారులకు నష్టాలు వచ్చాయి. దీంతో చాలా మంది మార్కెట్ నుంచి నిష్క్రమించారు. మ్యూచువల్ ఫండ్స్‌లో సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల (సిప్‌లు) స్థిరమైన వృద్ధి నెలకు రూ.14వేల కోట్లను అధిగమించడం, మార్కెట్‌కు సానుకూల పరిణామంగా చెబుతున్నారు. డీమ్యాట్ ఖాతాలపై ఆసక్తి కోల్పోవడానికి ఐటి రంగంలో కొనసాగుతున్న సంక్షోభం కూడా కారణమని కొందరు విశ్లేషకులు పేర్కొన్నారు. కొత్త ఖాతా తెరవడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఐటి, తీవ్రమైన అనిశ్చితిలో ఉందని చెబుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోం సౌకర్యాల లభ్యత తగ్గడం, ఎక్స్ఛేంజ్ మార్జిన్‌లను కఠినతరం చేయడం కూడా మార్కెట్ కార్యకలాపాల క్షీణతకు కారకాలు కావచ్చని మెహతా ఈక్విటీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ రీసెర్చ్, ప్రశాంత్ తాప్సే అన్నారు. 2021 అక్టోబర్‌లో అత్యధికంగా 3.5 మిలియన్ల డీమ్యాట్ అకౌంట్లు ఓపెన్ చేశారు. ఆ తర్వాతి మూడు నెలలు కూడా డీమ్యాట్ ఖాతాలు భారీగా ఓపెన్ అయ్యాయి.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు దేశీయ సూచీల సెంటిమెంటును దెబ్బతీశాయి. అమెరికా ప్యాక్‌వెస్ట్ బ్యాంక్‌కార్ప్ కూడా పతనం అంచుకు చేరుకుందన్న వార్తలు ఇన్వెస్టర్లపై ప్రభావం చూపాయి. మరోవైపు ఐరోపా కేంద్ర బ్యాంకు వడ్డీరేట్లను పెంచింది. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయంగా ఆర్థిక, బ్యాంకింగ్ రంగ షేర్లలో అమ్మకాలు జోరందుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 694.96 పాయింట్లు క్షీణించి 61,054.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 186.80 పాయింట్లు క్షీణించి 18,069 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, నెస్లే ఇండియా, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, ఎల్అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గుజరాత్‌లోని ప్లాంట్ నుంచి వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభమైనట్లు గ్రీన్‌ప్లై ఇండస్ట్రీస్ ప్రకటించింది. కంపెనీ షేరు శుక్రవారం 9.32 శాతం పెరిగి రూ.156 వద్ద నిలిచింది.




# ఆపిల్‌కు భారత్ మంచి మార్కెట్

**వాషింగ్టన్, మే 5:** భారత మార్కెట్‌పై ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పటితో పోలిస్తే, భారత్‌లో మధ్య తరగతి కుటుంబాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని పేర్కొన్నారు. వీరిలో కొంత మందైనా ఐఫోన్ కొనే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో భారత విపణి కీలక దశకు చేరుకుందని తెలిపారు. పరోక్షంగా ఐఫోన్ సహా ఆపిల్ ఉత్పత్తులకు ఆదరణ పెరిగే అవకాశం ఉందని ఉద్ఘాటించారు. మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ పనితీరుపై కాన్ఫరెన్స్ కాల్‌లో షేర్‌హోల్డర్లతో కుక్ మాట్లాడారు. ఆపిల్‌కు భారత్ "అద్భుతమైన మార్కెట్ " అని, కంపెనీ ప్రధానంగా ఇక్కడి విపణిపై దృష్టిసారించిందని అన్నారు. మార్చితో ముగిసిన మూడు నెలల వ్యవధిలో భారత్‌లో ఆపిల్ రికార్డుస్థాయి వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు. వార్షికంగా చూస్తే రెండంకెల వృద్ధితో బలమైన ఫలితాలు నమోదయ్యాయని వెల్లడించారు. ఆపిల్ బ్రాండ్‌పై ఇక్కడి ప్రజలకు ఉన్న ఆసక్తిని తాను ఇటీవలి పర్య టనలో స్పష్టంగా గమనించినట్లు తెలిపారు. భారత విపణిపై ఎంతో ఆశావహంగా ఉన్న కుక్, సమావేశంలో దాదాపు 20సార్లు భారత్ గురించి నొక్కి చెప్పినట్లు తెలిసింది. కేవలం విక్రయాలపరంగానే కాకుండా ఆయిల్ తయారీ విషయంలోనూ భారత్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. చైనా నుంచి ఇతర దేశాలకు విస్తరించే క్రమంలో ఇండియాపై ప్రధానంగా దృష్టిసారించింది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి ఆపిల్ దాదాపు 5.5 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులను ఎగుమతి చేసింది.



# యుఎస్ అధ్యక్షుడితో సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల భేటీ

## వాణిజ్యం

**వాషింగ్టన్, మే 5:** అల్ఫాబెట్, గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల సహా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కంపెనీల సిఇఒలతో అమెరికా అధ్యక్షుడు గురువారం భేటీ అయ్యాడు. ఏఐ ఉత్పత్తులను వినియోగానికి తీసుకొచ్చే ముందు అవి సురక్షితమేనని నిర్ధారించుకోవాలని వారికి బైడెన్ సూచించారు. జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈ యేడాది ప్రచారానికి నోచుకుంటున్న విషయం విదితమే. చాట్‌జిపిటి ఎన్నో సంచనాలకు కేంద్ర బిందువుగా మారింది. దీనికి వచ్చిన ఆదరణతో సెర్జింజిన్ దిగ్గజం గూగుల్ బార్డ్ పేరుతో అప్లికేషన్‌ను తెచ్చింది. ఇది కూడా చాట్‌జిపిటి మాదిరే పనిచేస్తుంది. ఈ తరహా టూల్స్‌ను లక్షలాది మంది పరీక్షిస్తున్నారు. స్క్రీన్‌ప్లే, రెజ్యూమ్, ఇలా కావాల్సిన ప్రతి అంశంపై స్పష్టమైన సమాచారం ఇవ్వడం చాట్‌జిపిటి ప్రత్యేకత. దీంతో టెక్నాలజీతో గోప్యతకు భంగం కలుగుతుందన్న ఆందోళన మొదలైంది. చాట్‌జిపిటిని అమెరికా అధ్యక్షుడు కూడా పరీక్షించి చూశారు. ఆర్టిఇఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యక్తులు, సమాజం, జాతీయ భద్రతకు ముప్పుగా మారకుండా రిస్క్‌లను అధిగమించాలని బైడెన్ సూచించినట్లు అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసింది. కంపెనీలు తమ ఏఐ సిస్టమ్స్ విషయంలో విధానకర్తలతో పారదర్శకంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సమావేశం ఎత్తి చూపించింది. "అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ టెక్నాలజీకంపెనీల అధిపతులతో మాటాడుతూ, టెక్నాలజీ జీవితాలను మెరుగుపరుస్తుంది. కానీ భద్రత, గోప్యత, పౌర హక్కుల విషయంలో ఆందోళనలకు కారణమవుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉత్పత్తులు భద్రమేనటూ చట్టపరమైన బాధ్యత తీసుకోవాలి. అవసరమైతే ఈ విషయంలో నూతన చట్టాలను తీసుకురావడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని ప్రకటించారు.



# భారత్‌లో డిజిటలైజేషన్ జెట్ స్పీడ్..

**న్యూఢిల్లీ, మే 5:** పెద్దనెట్ల రద్దు, కరోనా వంటి సంక్షోభాల వల్ల పలు దేశాల పరిస్థితి హీన స్థితికి దిగజారిపోయింది. కానీ వీటి కారణంగా భారత్‌లో మాత్రం డిజిటల్ చెల్లింపుల్లో భారీ మార్పులు జరిగాయని చెప్పుకోవచ్చు. రిలయన్స్ జియో మార్కెట్లోకి అడుగుపెట్టడంతో మొదలైన డిజిటల్ విప్లవం, రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతూ విస్తరిస్తోంది. వ్యాపారలావాదేవీల్లో డిజిటల్ విధానంలో చెల్లింపుల వాటా 2026 నాటికి 1.5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని ఓ నివేదిక వెల్లడించింది. రానున్న మూడేళ్లలో 50శాతం నగదు రహిత ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుదని అంచనా వేస్తున్నట్లు బైన్ అండ్ కంపెనీ పేర్కొంది. అప్పటికి భారతదేశ గృహ వినియోగం మూడు లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది. ఎగువ-మధ్యతరగతి, అధిక ఆదాయ విభాగాల ప్రజలు డిజిటల్ చెల్లింపులు ఎక్కువగా చేస్తున్నట్లు బైన్ అండ్ కంపెనీ నివేదించింది. వ్యక్తి-వ్యాపారి విభాగంలోని యుపిఐ చెల్లింపులు కూడా దాదాపు ఒక లక్షకోట్ల డాలర్లు దాటినట్లు పేర్కొంది. ప్రస్తుతం సాంకేతికత, ఆర్థిక రంగం ఊపందుకోవడంతో భారత దేశం నగదు రహిత ఆర్థిక వ్యవస్థగా మారనుంది. దాదాపు 350-400 మిలియన్ల డిజిటల్ వినియోగదారులతో వచ్చే మూడేళ్లలో సుమారు 50శాతం నగదు రహిత విధాన్ని ఇండియా అవలంభించనున్నట్లు తెలిసింది.

# 250 మందికి మీషో ఉద్వాసన

**న్యూఢిల్లీ, మే 5:** సాఫ్ట్ బ్యాంకు మద్దతు ఉన్న ఇ-కామర్స్ యూనికార్న్ మీషో మరోసారి ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. కంపెనీ మొత్తం సిబ్బందిలో 15శాతానికి సమానమైన 251 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ఉద్యోగులకుఅంతర్గత ఇ-మెయిల్ ద్వారా సమాచారం అందచేసింది. యేడాది వ్యవధిలో ఉద్యోగులను తొలగించడం ఇది రెండోసారి. గతంలోనూ 250 మందిని తీసివేసింది. స్థూల ఆర్థిక పరిస్థితులు సవాల్‌గా మారిన నేపథ్యంలోనే ఉద్యోగుల తొలగింపు తప్పనిసరైనట్లు మీషో సిఇఒ విదిత్ ఆత్రే లేఖలో పేర్కొన్నారు. ఉద్వాసనకు గురైన ఉద్యోగులు వారి మేనేజర్లతో వ్యక్తిగతంగా మాట్లాడే వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల నియామకాల్లో జాగ్రత్తగా వ్యవహరించాల్సిందని అన్నారు. అలాగే సిబ్బందిని సమర్థంగా వినియోగించుకోవడంలోనూ కొన్ని తప్పులు జరిగాయని వ్యాఖ్యానించారు. వీటిని నివారించడంలో ఇంకా మెరుగ్గా పని చేయాల్సిందని పేర్కొన్నారు. ఉద్యోగం కోల్పోయిన వారికి కంపెనీ తరపున సహకారం అందిస్తామని ఆత్రే తెలిపారు. ఏకకాలంలో 2.5 నుంచి 9 నెలల వేతనాన్ని పరిహారంగా అంద చేస్తామని వెల్లడించారు. ఉద్యోగుల పదవి, పని చేసిన కాలం, వేతనం ఆధారంగా పరిహార ప్యాకేజీ ఉంటుందని పేర్కొన్నారు. బీమా ప్రయోజనాలను కొనసాగిస్తామని తెలిపారు.




# నష్టాల్లో హెచ్‌డిఎఫ్‌సి షేర్లు

**ముంబై, మే 5:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ షేర్లు శుక్రవారం 6శాతం క్షీణించాయి. విలీన హెచ్‌డిఎఫ్‌సి ఎంటిటి అవుట్‌ఫ్లోలలో 150-200 మిలియన్ డాలర్లను చూడవచ్చని ఇండెక్స్ అగ్రిగేటర్ ఎంఎస్‌సిఐ క్లయింట్‌లకు అప్‌డేట్‌లో తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు బిఎస్‌ఇలో 5.56 శాతం క్షీణించి రూ.1,631 కనిష్టస్థాయికి చేరుకున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి షేర్లు 4.97శాతం పడిపోయి రూ.2,720కి చేరాయి. రెండు కంపెనీల మార్కెట్ విలువ ట్రేడింగ్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే రూ.63,870కోట్లు పడిపోయింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 74శాతం విదేశీ యాజమాన్య పరిమితికి లోబడి ఉంటుంది. ప్రస్తుత విదేశీ పెట్టుబడులు పరిమితి కంటే 15శాతం తక్కువగా ఉంది. అందుబాటులో ఉన్న తాజా షేర్‌హోల్డింగ్ బహిర్గతం ఆధారంగా, కొనుగోలుతర్వాత సంస్థ విదేశీపెట్టుబడులు పరిమితికంటే 15శాతం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.